# హాస్యవల్లరి

2010 - 2012



శ్రీ

కౌముది

మీ ముంగిట్లో సాహితీ వెన్నెల

www.koumudi.net

ప్రచురణ సంఖ్య: 103

# కౌముదిలో 2010 నుంచి 2012

# వరకూ

# ప్రచురితమైన జోక్స్ సంకలనం




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

## విడాకులకోసం..!

"ఏమిటి? ఇంత అందమైన అమ్మాయితో నీకు విడకులు కావాలా?" జడ్జి ఆశ్చర్యంగా ప్రశ్నించాడు విడాకులు కోరిన భర్తని.

"అవును సార్.."

"తెల్లటి దేహచ్ఛాయ, ఆకర్షణీయమైన మొహం, చక్కటి చిరునవ్వు, బ్యూటిఫుల్ స్ట్రక్చర్..మరో సారి ఆలోచించుకో.." సలహా ఇచ్చాడు జడ్జి.

వెంటనే భర్త తను తొడుక్కున్న బూట్లని విప్పి జడ్జికి చూపించి చెప్పాడు..

"వీటిని జాగ్రత్తగా చూడండి సార్. ఇవి చేసిన చర్మం మెత్తగా మృదువుగా ఉంది. నా పాదాలకి సరిపడే సైజు , పాలిష్ చక్కగా పట్టి ఎప్పుడూ నిగనిగలాడుతుంటాయి. కానీ ఇవి ఎక్కడ కరుస్తాయో ఒక్క నాకు మాత్రమే తెలుసు.."

మారు మాట్లాడకుండా జడ్జి వెంటనే విడాకులు మంజూరు చేసేశాడు.

***

## మరుపు మతులు..

యర్రంశెట్టి శాయి

**సుబ్బారావు** కొత్తగా గొడుగు తీసుకొస్తుంటే సీతాపతి దార్లో ఎదురయ్యాడు.

"గొడుగెక్కడిదోయ్..కొన్నావా?" అనడిగాడు సీతాపతి.

"ఉహుఁ..మా తమ్ముడు బహుమతిగా ఇచ్చాడు!"

"అదేమిటి? నీ కెవరూ తమ్ముళ్ళు లేరన్నావుగా?"

"అన్నాననుకో, కానీ - ఆ గొడుగుమీద అలా రాసుంది మరి!"

***

**సావిత్రమ్మ,** శారదమ్మ మాట్లాడుకుంటున్నారు.

"మా ఆయనకు రాన్రాను మతి మరుపు మరీ ఎక్కువయిపోతోందనుకోండి! పాలు తీసుకురమ్మంటే పెరుగు తెస్తున్నారు. కాయగూరలు తెమ్మంటే మొన్న పకోడీలు తెచ్చారు. నిన్న గొడుగు కొనుక్కురమ్మంటే ప్లాస్టిక్ బకెట్ కొనుక్కొచ్చారు. అందాకా ఎందుకూ? ఇంతకుముందే ఉల్లిపాయలు కొనుక్కురమ్మని పంపించాను. ఏం తెస్తారో మీరే చూద్దురుగాని" అంది సావిత్రమ్మ.

సరిగ్గా అప్పుడే లోపలికి అడుగుపెట్టిన సావిత్రమ్మ భర్త సంబరంగా "ఇదిగో సావిత్రీ..ఇవాళెంత అద్భుతం జరిగిందో తెలుసా? మన వీధి చివరివరకూ వెళ్ళేసరికి ఇదిగో ఈ పర్స్ దొరికింది. ఇందులో పదివేల రూపాయలున్నాయి.." అన్నాడు.

"చూశారా..శారదమ్మగారూ! నేన్చెప్పలే ఉల్లిపాయలు తెమ్మంటే పదివేల రూపాయలున్న పర్సు పట్టుకొచ్చారు." సగర్వంగా శారదమ్మతో అంది సావిత్రమ్మ.

***

**"మతి మరుపు కుటుంబం"** అని పెరుగాంచిన ఓ స్నేహితుడింటికి వెళ్ళొచ్చాడు ఆంజనేయులు.

"ఎలా వుంది వాళ్ళిల్లు?" రాగానే అడిగింది భార్య.

"అంతా బాగానే ఉందికానీ కొంచెం కన్ఫ్యూజన్ అంతే! నేనక్కడ ఉండగానే టెలిఫోన్ మ్రోగడం మొదలుపెట్టింది. ఇల్లందరూ కలిసి దానికోసం వెతికారు! అదెక్కడ పెట్టారో ఎవరికీ గుర్తులేదు. నేనొచ్చేవరకూ దొరకనే లేదంటే నమ్ము.."

***

**శంకరయ్య:** ఈ మతిమరుపుతో మహాబాధగా ఉందోయ్. నువ్వేమందు వాడుతున్నావో దీనికి?

జ్ఞానప్రకాశం: నాకెందుకూ? నేనేవిషయమూ మర్చిపోను..అన్నీ గుర్తుంటాయ్.

శంకరయ్య: అన్నీనా?

జ్ఞానప్రకాశం: అన్నీ అంటే మరి అన్నీ కాదులే! ఓ మూడు విషయాలు తప్ప మిగతావన్నీ గుర్తుంటాయ్.

శంకరయ్య: ఏమిటా మూడు విషయాలు?

జ్ఞానప్రకాశం: మొదటి దేమిటంటే మొఖాలు గుర్తుండవు! రెండోది పేర్లు గుర్తుండవ్..ఇక మూడోది..మూడోది... ఏమిటబ్బా మర్చేపోయాను..అదేమిటో ఎప్పుడూ గుర్తుకొచ్చి చావదు..

***

**"డాక్టర్ గారూ..** నా మతిమరుపు మరీ టూమచ్ అయిపోయిందండీ. ఇప్పుడు విన్న మాట కాసేపటికి గుర్తుండడం లేదు. ఇప్పుడు చెప్పిన మాట కాసేపటికి పూర్తిగా మర్చిపోతున్నాను. ఏం చెయ్యమంటారు?"

"అయితే ముందు నా బిల్లు కట్టెయ్యండి. వైద్యం సంగతి తరువాత చెప్తాను."

***

**"డాక్టర్ గారూ** మీరు నాకు ఎలాగయినా సహాయం చెయ్యాలి.." అన్నాడో ముసలాయన డాక్టర్ దగ్గరకొచ్చి.

"ఏమిటి సంగతి?" అడిగాడు డాక్టర్.

"చూడండి నాకిప్పుడు 90 ఏళ్ళు. అయినా కూడా ఆడపిల్లల వెంటపడుతున్నాను.."

"అందులో తప్పేముందండీ"

ముసలాయన కళ్ళవెంబడి నీళ్ళు పెట్టుకున్నాడు.

"తప్పు సంగతి కాదండీ నేననేది. వాళ్ళ వెంట ఎందుకు పడుతున్నానో గుర్తుండి చావడం లేదు."

***

**ఓ మతిమరుపు ప్రొఫెసర్‌గారు** బస్ స్టాప్‌లో నిలబడి ఉండడం చూసి అతని దగ్గర చదివిన విద్యార్థి ఒకతను కారాపి "రండి సార్! ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను.." అన్నాడు.

తీరా ఆయనింటి దగ్గర కారాపాక ఆ ప్రొఫెసర్‌గారు ఇంటికి తాళం ఉండడం చూసి

"మై గాడ్! మా ఆవిడ బస్ స్టాప్ లోనే ఉండిపోయింది!" అన్నాడు కంగారుగా!

***

## చా..చా ఏరుకొచ్చిన నవ్వులు

**జంబులింగం,** అతడి భార్య కారులో వెళ్తున్నారు. దారిలో బ్రేకులు ఫెయిలయ్యాయి. దాంతో జంబులింగం కారు స్పీడ్ బాగా పెంచేశాడు.

"ఎందుకండీ..అంత వేగం?" అడిగింది భార్య.

"యాక్సిడెంట్ అయ్యేలోపు మనం ఎలాగయినా ఇంటికెళ్ళిపోవాలి" రోడ్డు వైపే చూస్తూ చెప్పాడు జంబులింగం.

***

"మీ నాన్న ఏం చేస్తుంటారు?

"ఫర్నిచర్ అమ్ముతుంటారు.."

"వ్యాపారం బాగానే జరుగుతోందా?

"ఓ..చాలా బాగుంది. మా ఇంట్లో ఇంకా ఒక్క సోఫానే మిగిలింది."

***

**బిచ్చగాడు** భిక్షేందర్ ఇంటింటికీ తిరిగి తన ఐ.డి కార్డులు పంచుతున్నాడు. ఇదేంటో అర్థం కాక ఒకావిడ "ఏంటి నాయనా ఇవి?" అని అడిగింది.

"ఇవి నాకార్డులమ్మా ఇందులో నా ఫోన్ నంబరూ నాకు నచ్చే కూరల లిస్టూ ఉంది. ఈ మధ్య కొంతమంది ..నేను వేళకాని వేళల్లో వస్తున్నాని ఆడిపోసుకుంటున్నారు. ఇక మీదట అలాంటి నిందలు పడదలుచుకోలేదు. ఈ కార్డులో నా నంబర్ ఉంది. దీనికి మిస్డ్ కాల్ ఇస్తే చాలు, నేను మీ ఇంటిముందు ప్రత్యక్షమైపోతా.." వివరంగా చెప్పాడు భిక్షేందర్.

***

**నిరుద్యోగి:** సార్, నాకో ఉద్యోగం ఇప్పించండి సార్..

మేనేజర్: మా ఆఫీసులో సరిపడా ఉద్యోగాలున్నాయయ్యా.. కొత్తగా పనులేమీ లేవు.

నిరుద్యోగి: నాకు ఉద్యోగం ఇస్తే చాలు సార్. పనిలేకపోయినా ఫరవాలేదు..

***

**"అమ్మా** గోపి నా బంతిని పగలగొట్టాడు.."

"ఎలా?"

"ఆటలో నేనోడి పోయాను. కోపం వచ్చి వాడినెత్తిమీద ఒక్కటిచ్చా. అంతే బంతి పగిలిపోయింది.."

***

**మొదటి తాగుబోతు:** అవునా..షచ్చిపోయాక మనం షార్గానికెళ్తామా ..నరకానికా?

రెండో వాడు: నువ్వెక్కడికైనా పోరా..నేను మాత్రం తాగేషాక ఎక్కడికీ కదలను..!

***




## నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

# కట్నం వేలం..!

తనింట్లో అద్దెకి వచ్చిన ఓ కుర్రాడితో చెప్పిందో పెళ్ళికాని పిల్లల తల్లి.

"చూడు బాబూ! నాకు మొగుడులేడు. పెళ్ళికి ఎదిగిన కూతుళ్ళున్నారు. నువ్వా బ్రహ్మచారివి. పెళ్ళికొడుకుల కోసం తిరగలేను. కాబట్టి నువ్వు మా అమ్మాయిల్లో ఎవర్నయినా చేసుకుంటే తగిన కట్నమిస్తాను."

"కట్నం ఎంతిస్తారు?"

" అది నువ్వు ఏ అమ్మాయిని చేసుకుంటావనే దానిమీద ఆధారపడి ఉంటుంది. మా ఆఖరమ్మాయి వయసు ఇరవై. దాన్ని చేసుకుంటే ఐదు లక్షలు ఇస్తాను. దాని పైదాని వయసు వయసు పాతిక. పదిలక్షలు ఇస్తాను. దాని పైదాని వయసు ముప్పై. పన్నెండు లక్షలు కట్నం. దానికి పైన ఇంకోత్తుంది. దని వయసు 35. పదిహేను లక్షలు దాన్ని చేసుకునే వాడికిస్తాను.."

" అలాగా? నలభై అయిదు వయస్సుగల అమ్మాయిలెవరైనా మీకున్నారా?" ఆశగా ప్రశ్నించాడతను.

***

# క్రీడాభంగం

యర్రంశెట్టి శాయి

**ఫుట్‌బాల్** ఆట చూస్తున్న ఓ రుక్మిణమ్మగారు పక్కనున్న తన్ని అడిగింది.

"వాళ్ళు అలా ఆ బంతిని ఎందుకు తంతున్నారు?"

"అటూ ఇటూ గోల్ కీపర్ వెనుక వలలు ఉన్నాయ్ కదా! ఆ వలల్లోకి కొట్టాలి బంతిని.."

"మరి అలా ఒకరికొకరు అడ్డుపడకుండా ఉంటే తేలికగా కొట్టేయచ్చు కదా!"

***

**తను ప్రాణం** కన్నా ఎక్కువగా అభిమానించే ఫుట్ బాల్ టీమ్ మ్యాచ్ పోయే సరికి అతగాడికి రిఫరీమీద కోపం ముంచుకొచ్చింది. వెంటనే రిఫరీ దగ్గరకెళ్ళి-

"మీ కుక్క ఏదీ?" అనడిగాడతను.

రిఫరీ ఆశ్చర్యపోయాడు.

"నా కుక్కేమిటీ? నాకు కుక్కలు లేవసలు.."

"ఇదే మొదటి సారి నేను చూడడం." అన్నాడతను.

"ఏమిటి?"

"గుడ్డాడికి కుక్క లేకపోవటం.." అని వెళ్ళిపోయాడతను.

***

**ఊళ్ళోని ప్రముఖులంతా** కలిసి క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నారు.

ఓ డాక్టర్ బౌలింగ్ చేస్తుండగా ఓ వ్యక్తి మ్యాచ్ చూడ్డానికొచ్చాడు.

"డాక్టర్ గారు ఎలా ఆడుతున్నారు?" పక్కనున్న వ్యక్తినడిగాడతను.

"అదరగొట్టేస్తున్నారు! ఇప్పటికిప్పుడే ఆయనకు అయిదు వికెట్లు, నలుగురు పేషెంట్లు దొరికారు.."

***

**"అన్ని జూదాల్లోకీ** రేసులు చాలా క్లీన్ స్పోర్ట్ కదూ?"

"కాకపోవడమేమిటి? వారానికోసారి దానివల్లే నా జేబు క్లీన్ అయిపోతుంటుంది.."

***

**ఓ అపీల్‌దేవ్** డాక్టర్ దగ్గరకొచ్చాడు.
"రోజూ రాత్రి క్రికెట్ కలలోకి రాక తప్పడం లేదండీ! ఎప్పుడు నేను టెస్ట్ మ్యాచ్ ఆడుతుండడమో, రంజీ ట్రోఫీ ఆడడమో, లేక వన్-డే ఇంటర్నేషనల్ ఆడుతుండమో ఏదో ఒకటి - కానీ కేవలం క్రికెట్ ఒక్కటే కలలో కొస్తుంది. క్రికెట్, క్రికెట్, క్రికెట్..రోజూ రాత్రిళ్ళు వరుసగా క్రికెట్ ! ఇదే నాకు వర్రీగ ఉంది."
"బహుశా రాత్రింబగళ్ళు నువ్వు క్రికెట్ గురించి ఆలోచిస్తుండటం వల్లే అలా జరుగుతోంది. ఓ పనిచేయండి..ఇవాళ్టి నుంచి నిద్రపోయే ముందు మీ ప్రియురాలిని తల్చుకోండి. దాంతో మీ ప్రియురాలే కలలోకి రావచ్చు" అన్నాడు డాక్టర్.
అపీల్ దేవ్ చిరాకుగా లేచి నిలబడ్డాడు. " అలాగయితే నేను బాటింగ్ చేసే ఛాన్స్ పోదూ?"

***

## చొ..చొ ఏరుకొచ్చిన నవ్వులు

**"రచయిత** వివేక్ లక్ష్మణ్ ని పోలీసులు అరెస్ట్ చేశారట.."
ఏం ఎందుకని?"
"అసలు పేరుతో ఒక పెళ్ళి, కలం పేరుతో ఇంకో పెళ్ళి చేసుకున్నాడట.."

***

**"మా అల్లుడికి** మరీ అనుమానం, కోపం రా"
"ఏం జరిగింది?"
"పలకరింపుగా నవ్వా అంతే! నన్ను చూసి నవ్వుతావా? అని అలిగి వెళ్ళిపోయాడు.."
"అసలు అల్లుడ్ని చూసిన తర్వాత నీ మొహంలో నవ్వెలా వచ్చింది?"

***

**"ఏంటి గురూ..**ఎన్నడూ లేనిది ఇవ్వాళ మారు వేషంతో దొంగతనానికి బయలుదేరావేంటి?"
"ఇవాళ కన్నం వెయ్యబోయేది మా ఇంటికే.."
"???"

***

**"సిగిరెట్ తాగే** వాళ్ళకంటే పక్కనుండి అది పీల్చేవాళ్ళకు కేన్సర్ వచ్చి చచ్చే అవకాశం ఎక్కువట"చైన్ స్మోకరైన భర్తతో అంది సూర్యాకాంతమ్మ.
"అందుకేగా నేను తాగేది.." భార్యమీదకు పొగ వదులుతూ చెప్పాడు! ***

"**కట్నం పాతికవేలే కదా!** అదనంగా పదిరూపాయలిచ్చారేమిటి?" పెళ్ళికొచ్చిన బంధువు ఆశ్చర్యపోతూ అడిగాడు.
"ఓ అదా.. మా అల్లుడు ఆటో డ్రైవర్ లే..మీటర్ మీద పదన్న మాట..!"

***

**టీచర్:** ఒరేయ్ బుడుగూ..డబ్బున్న వాళ్ళకూ లేని వాళ్ళకూ తేడా ఏంటి?
**బుడుగు:** డబ్బున్న వాళ్ళ ఇళ్ళకు 'కుక్క ఉంది జాగ్రత్త" అనే బోర్డు ఉంటుంది. లేని వాళ్ళ చుట్టూ కుక్కలుంటాయి కానీ బోర్డు ఉండదు.

***

**టీచర్:** నియంతృత్వానికీ, ప్రజాస్వామ్యానికి తేడా ఏంటి?
**బుడుగు:** బలవంతుడైన వ్యక్తి మన నెత్తిని చెయ్యిపెట్టడం నియంతృత్వం. మన చేతిని మనమే నెత్తిమీద పెట్టుకోవడం ప్రజాస్వామ్యం.

***

"**ఏరా..**కెమిస్ట్రీ పరీక్ష సరిగ్గా రాయలేదంటున్నావ్..అన్ని కాపీలు రాసి షర్టులో పెట్టుకున్నావ్ కదా?" అడిగాడు రాము.
"పొరబాటున కెమిస్ట్రీ షర్టుకు బదులు ఫిజిక్స్ షర్టు వేసుకున్నానా.." బాధగా చెప్పాడు బుడుగు.

***

"**ఈ మగాళ్ళ** మనస్తత్వం కనుక్కోవడం చాలా కష్టం పిన్నిగారూ.." అంది శకుంతల.
" ఏం జరిగిందమ్మా..?"
"నాజుట్టు చాలా అందంగా ఉంటుందనీ, వెంట్రుకలు నల్లగా పొడవుగా బాగుంటాయని మెచ్చుకుంటారు మా వారు.."
"మంచిదే కదా.."
"అది కాదండీ.. అవే వెంట్రుకలు ఇవ్వాళ ఉప్మాలో ఓ రెండు వస్తే నన్ను ఎన్ని తిట్లు తిట్టారో..!?" కోపంతో మూతి ముడుచుకుంది శకుంతల..!

***




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

## యక్షప్రశ్నలు..!

**ముప్పైదాటిన ఆడవాళ్ళు, ముప్పై దాటిన మగాళ్ళకన్నా ముసలిగా ఎందుకు కనిపిస్తారు?**
ముప్పై ఏళ్ళ ఆడవాళ్ళ వయసు నిజానికి నలభై ఏళ్ళు కనుక..!

**గోపీ తను విడాకులిచ్చిన తన భార్యనే తిరిగి ఎందుకు చేసుకోవాలనుకున్నాడు?**
కట్నంగా ఈ సారి ఆమె తండ్రి పదిలక్షలు ఇస్తున్నాడు కాబట్టి

**తొలి లవ్ ట్రయాంగిల్ ఏది?**
సూర్యుడు, దాని చుట్టూ తిరిగే భూమి, భూమి చుట్టూ తిరిగే చంద్రుడు

**ఇండియాలోని ఆడవాళ్ళకి , అమెరికాలోని ఆడవాళ్ళకి తేడా ఏమిటి?**
30,000 వేల మైళ్ళు..!

**ఎక్కువ పెట్రోల్ ఖర్చవదని హామీ ఇచ్చిఅమ్మిన కారు సేల్స్‌మేన్ నిజమే చెప్పాడా?**
నిజమే చెప్పాడు. సగం దూరం దాన్ని తోసుకెళుతుండాలి.

**జ్వరంతో ఉన్న భార్య వంటగదిలో ఉన్న భర్తకి ఏమని చెప్పింది?**
మీకెందుకు కనబడదు? షెల్ఫ్ మీద ఏలకులు అని రాసి ఉన్న కాంప్లాన్ డబ్బాలో కాఫీ పొడి ఉంది.**

## పాత హాలీవుడ్ గా'సిప్స్'

యర్రంశెట్టి శాయి

ప్రముఖ సినీ దర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ ఏమంటారంటే - సినిమాలో హఠాత్తుగా బాంబు పేలితే అది ఆశ్చర్యం. కానీ ప్రేక్షకులకి ఆ బాంబు అయిదు నిమిషాల్లో పేలుతుందని తెల్సి , అందులోని హీరోకి ఆ విషయం తెలియకపోవడం సస్పెన్స్!

***

**చార్లీచాప్లిన్** కొడుకుని ఓసారి అతను సినిమాల్లో ఎలా ప్రవేశించగలిగాడు అని అడిగారెవరో..

"చాలా అదృష్టమనే అనుకోవాలి. మా నాన్నగారు సినిమాల్లో ఉన్న సంగతి తెలుసుకదా! అనుకోకుండా ఓ రోజు ఒక స్టూడియోలో ఆయన నన్ను కలుసుకున్నారు. అంతే! నేనంటే యిష్టం ఏర్పడిపోయింది.."

***

**హాలీవుడ్‌లో** మార్లిన్ బ్రాండో యింటికి ఫోన్‌చేస్తే వాయిస్ మెస్సేజ్ ఇలా ఉంటుంది.." నేను లేనని చెప్పడం మరీ సిల్లీగా ఉంటుంది గాని నిజానికి నేను లేను.."

***

**నటి** గ్రీర్ గార్సన్‌ని ఆమె వయసెంతో చెప్పమని ఓ పత్రికా విలేఖరి వేధించడం ప్రారంభించే సరికి ఆమెకు చిరాకు పుట్టుకొచ్చింది.

"నాకూ చెప్పాలనే ఉందయ్యా, కానీ ఎలా కుదురుతుంది చెప్పు. వయసు ఎప్పటికప్పుడు మారిపోతుంది. అలా ఓ చోట నిలబడి ఉండదు కదా.."

***

**పరిస్థితులు** అంతగా బాగోలేని రోజుల్లో హాలీవుడ్ నిర్మాత శామ్యూల్ గోల్డ్‌విన్ తరచుగా ఎవరో ఒకరిదగ్గర అప్పులుచేసి, మరికరికి తనివ్వాల్సిన అప్పులు తీరుస్తుండేవాడు. ఓ రోజు తను అప్పు అడగదలచుకున్న ఇద్దరు పెద్ద మనుష్యులను సెట్లోకి తీసుకొచ్చి సినిమా వ్యాపారం ఎంత నమ్మకమయినదొ, ఎంత మంచి లాభాలు తెచ్చిపెడుతుందో వివరిస్తున్నాడు. హఠాత్తుగా సెట్లో పనిచేస్తున్న ఒక వ్యక్తి కోపంగా గోల్డ్ విన్ దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

"ఏం కావాలి తమ్ముడు?" ఆప్యాయంగా అడిగాడు గోల్డ్‌విన్.

"ఏం కావాలా? ఏమీ తెలీనట్లు ఎంత చక్కగా అడుగుతున్నావు? నన్నూ నా మనుషులనూ ఆ ఇళ్ళు సెట్ వెయ్యడానికి పిలిపించిన సంగతి మర్చిపోయావా? ఆ ఇళ్ళు కట్టినందుకు రెండువారాల క్రితమే దబ్బు ఇస్తానని ఇంతవరకూ కనబడకుండా తప్పించుకు తిరుగుతున్నావ్! మర్యాదగా మా డబ్బు మాకివ్వు!" మండి పడుతూ అన్నాడా వ్యక్తి.

గోల్డ్‌విన్ ఓ క్షణం ఆలోచించాడు. తరువాత ఆ వ్యక్తి భుజం మీద ఆప్యాయంగా చేయివేసి "యాక్షన్ అంతా బాగానే ఉంది. ఎక్కడా పొల్లు పోకుండా చేశావ్! కానీ షూటింగ్ సమయంలో మాత్రం కళ్ళల్లో నుంచి ఇంకా నిప్పులు కక్కాలి. అప్పుడు బ్రహ్మాండంగా వుంటుంది. ఇంకాసేపు ప్రాక్టీస్ చేసెయ్.." అనేసి ఆ వ్యక్తి ఆశ్చర్యం నుంచి తేరుకునే లోగానే గోల్డ్‌విన్ తనవెంట ఉన్న పెద్దమనుషులను అక్కడి నుంచి త్వరత్వరగా సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్ళిపోయాడు.

***

ఒక స్త్రీల పత్రిక ఎడిటర్, హాలీవుడ్ నటుడు ఉమర్ షరీఫ్‌ని ఇంటర్వ్యూ చేస్తున్నాడు.

"మీరంటే ఆడాళ్ళకెంతో ఇష్టం కదా. అసలు ఆడాళ్ళతో ఎలా మాట్లాడాలి?"

"మీరెంత అందంగా వున్నారు! అంటూ ప్రారంభించాలి.." అన్నాడు ఉమర్ షరీఫ్.

"ఒకవేళ వాళ్ళు అంద వికారంగా వున్నారనుకోండి..అప్పుడు?"

"అప్పుడు అందవికారంగా వున్న యితర స్త్రీల గురించి మాట్లాడాలి?"

***

## చొ..చొ ఏరుకొచ్చిన నవ్వులు

సింహాచలం కొత్తకారు కొన్నాడు. విశాఖపట్నం నుంచీ హైదరాబాదు మిత్రుడి వద్దకి వెళ్ళాడు. ఎప్పుడు తిరిగొస్తాడో కనుక్కుందామని భార్య ఫోన్ చేసింది.

"వచ్చిన పని ఐపోయిందోయ్.. ఈ రాత్రికే బయలుదేరుతున్నా.."

రెండు రోజుల తర్వాత వచ్చిన సింహాచలం భార్యతో అన్నాడు..

"ముందుకి వెళ్ళడానికి 4 గేర్లు ఉన్నాయి కానీ, వెనక్కి వచ్చేందుకు ఒక్క గేరే ఉంది. అందుకే వచ్చేసరికి ఆలశ్యమైంది.."!

***

"జంబులింగం గారూ.. మీ భార్య తప్పిపోయిందటగదా..పేపర్లో ప్రకటన వేయించకపోయారా?"

"అదే ఆలోచిస్తున్నా. ఒక వారమైనా ఆగితే మంచిదేమో కదా. లేకపోతే 'పెళ్ళాం తప్పిపోయి 4 రోజులైనా కాలేదు. ఇంతలోనే మళ్ళీ పెళ్ళాం కావాలని ప్రకటన ఇచ్చాడు' అనుకుంటారేమో జనం.."

***

**తండ్రి:** మీ తరం వాళ్ళకు సిగ్గూ భయం ఏమీ లేవు. మా రోజుల్లో అమ్మాయిలు కాలేజీలో మేము ఎదురైతే సిగ్గుతో పక్కకు తప్పుకునేవారు.

కొడుకు: వాళ్ళు అంతలా సిగ్గుపడే పని మీరేం చేశారు డాడీ..? ***

"ఏంటీ ఫండ్స్ లేవనే కారణంగా నా చెక్‌ని వెనక్కి పంపేశారు? నా అకౌంట్‌లో 20 లక్షలు ఉన్నాయి కదా?"
"ఫండ్స్ లేనిది మీ అకౌంట్‌లో కాదు సార్.. మా బ్యాంక్‌లో.." నీళ్ళు నములుతూ చెప్పాడు బ్యాంకు మేనేజర్.!

***

ఒక కంపెనీ మేనేజర్కి రోజూ తనదగ్గర పనిచేసే వాళ్ళకి ఉచిత సలహాలిస్తూ విసిగించడం అలవాటు:
"ఏదైనా పని అనుకుంటే వెంటనే చేసెయ్యాలి. వాయిదా వెయ్యకూడదు.." అని తన దగ్గర పనిచేసే బోయ్‌కి చెప్పాడొక రోజు.
అదే రోజు లంచ్ సమయంలో కాష్ బాక్స్‌లో డబ్బంతా తీసుకుని "నేననుకున్న పని ఇప్పుడే చేసేస్తున్నా" అని చిట్టీ వ్రాసిపెట్టి వెళ్ళిపోయాడు..!

***

"అమ్మా దువ్వెన ఎక్కడ పెట్టావు? కనిపించడం లేదు..."
పక్కింటావిడతో కబుర్లు చెబుతున్న సూర్యాకాంతం
"చూడమ్మా..ఫ్రిజ్ పక్కన ఉన్న వాషింగ్ మెషీన్ మీదగాని, గ్రైండర్ పక్కన ఉన్న డైనింగ్ టేబుల్ మీదకానీ, కలర్ టి.వి. దగ్గర కానీ, సి.డి.ప్లేయర్ దగ్గరగానీ, బీరువాపక్కన ఉన్న డ్రెస్సింగ్ టేబుల్ మీదగాని ఉందేమో..చూడమ్మా.." అక్కడినుంచే అరిచి చెప్పింది.

***




## నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

## సేల్సమేన్..!

**ఒకామె** షాపులోకి వచ్చి అన్ని వెరైటీలు చూసిన తర్వాత ఏదో అడిగింది.

"ఇక్కడ లేవండి..ఇప్పట్లో వచ్చే అవకాశం లేదండీ.." చెప్పాడు సేల్స్‌మేన్.

దూరాన్నుంచీ ఆ మాటలు విన్న షాపు యజమానికి కోపం వచ్చింది.

వెంటనే జోక్యం చేసుకుని, ఆమెతో అన్నాడు.

"నిన్ననే అయిపోయాయండీ. ఆర్డరిచ్చాం. రెండు రోజుల్లో రావచ్చు.."

ఆమె వెళ్ళిపోయాక సేల్స్‌మేన్‌తో చెప్పాడు యజమాని

"ఏది అడిగినా లేదని చెప్పకూడదు. ఆర్డరు ఇచ్చామని చెప్పాలి. ఇంతకీ ఏం అడిగిందామె?"

"ఈ వూళ్ళో వర్షాలు రావడం లేదా అని అడిగింది సార్.."

చల్లగా చెప్పాడు సేల్స్‌మేన్..!!

**

**వైద్యో నారాయణ హరీ..!** **యర్రంశెట్టి శాయి**

**కాంతమ్మ** తన కూతురు శారదను కళ్ళడాక్టరు దగ్గరకు తీసుకొచ్చింది.

"చూడండి..వచ్చేనెలలో మా శారద పెళ్ళి. దానికి కళ్ళేమో సరిగ్గా కనిపించడం లేదంటోంది. ఏం చేద్దామంటారు?" అడిగింది ఆతృతగా.

డాక్టరు పరీక్షించి ఆమెకు కళ్ళద్దాలు రాసిచ్చాడు.

కొద్ది రోజుల తర్వాత అప్పుడే హనీమూన్ కెళ్ళి తిరిగొచ్చిన కూతురు శారదను వెంటేసుకుని కళ్ళడాక్టరు దగ్గరకు పరుగెత్తింది కాంతమ్మ హడావుడిగా!
"అమ్మాయికి మీరిచ్చిన కళ్ళజోడు సరిగ్గా కనిపించడం లేదండీ.."అందామె ఒగరుస్తూ.
"అప్పుడే ఎలా తెలుస్తుంది.? మరికొన్ని రోజులు వాడి చూడనీండి.." అన్నాడు డాక్టరు.
"ఇంకా కొన్ని రోజులా! ఊఁ హు.. వీల్లేదు! ఇప్పటికే నా ప్రాణం మీదకొచ్చింది. అమ్మాయ్ హనీమూన్ కెళ్ళేప్పుడు అల్లుడితోనే వెళ్ళింది. కాని వచ్చేప్పుడు ఇంకొకతనితో తిరిగి వచ్చింది.."

***

**ఓ పెద్దమనిషి** పిచ్చాసుపత్రిలోని డాక్టరు దగ్గరకొచ్చాడు.
"ఏమిటి విషయం?" అడిగాడు డాక్టరు.
"ఓ సారి మానసిక వైద్యుడి దగ్గర చూపించుకురమ్మని మా ఆవిడ పోరేస్తుంటే ఆ బాధపడలేక వచ్చాను." అన్నాడు పెద్దమనిషి.
"ఆవిడెందుకలా పోరేస్తోంది?" ఆశ్చర్యంగా అడిగాడు డాక్టరు.
"నాకు బూట్లంటే చాలా ఇష్టం! అదే దానిక్కోపం.." అన్నాడా పెద్దమనిషి.
"దానిదేముంది? బూట్లు చాలామందికి ఇష్టమే. అందాకా ఎందుకూ!? నాక్కూడా బూట్లంటే చాలా ఇష్టం. నాలుగు జతలు కొన్నాను మొన్నే" అన్నాడు డాక్టర్.
"అరే! మీక్కూడా ఇష్టమేనా..ఆశ్చర్యంగా ఉందే! అయితే వాటిని మీరెలా తింటారు? ఉడకబెట్టా? వేయించుకునా?" అడిగాడా పెద్దమనిషి.!!

***

**ఓ భర్త పరుగుతో** మానసిక వైద్యుడి దగ్గరకొచ్చాడు.
"లాభం లేదండీ! మా ఆవిడను మీరోసారి పరీక్షించి మందివ్వాలి!" అన్నాడు ఒగరుస్తూ.
"ఎందుకు?"
"ఇన్నేళ్ళొచ్చినా ఆవిడింకా చిన్నపిల్లలాగా ప్రవర్తిస్తూంటుంది.."
"ఏం చేస్తోంది?"
"నేను కాగితం పడవలు చేసుకుని ఆడుకుంటుంటే , వాటిని నీళ్ళల్లో ముంచేస్తోంది.."

***

**డాక్టర్ గారింట్లో** ఉదయం ఫోన్ మ్రోగింది..
"డాక్టర్ గారూ..మీరు త్వరగా రావాలి. మా ఆయన ఉదయం లేచి విటమిన్ మాత్రలు వేసుకున్నారు. వెంటనే అల్సర్ కి ఓ టాబ్లెట్, ఇస్నో ఫీలియాకి మూడు టాబ్లెట్లు వేసుకున్నారు. ఆ తరువాత డైజెషన్ కి మాత్రవేసుకుని, దగ్గుకి మిక్సర్ తాగారు. అప్పుడు తలనొప్పికి ఓ మాత్ర వేసుకుని, బలానికి బి-కాంప్లెక్స్ ఫోర్ట్ వేసుకున్నారు. దాంతోబాటు కాల్షియం మాత్ర వేసుకుని అప్పుడు సిగిరెట్ వెలిగించే సరికి పెద్ద ప్రేలుడు సంభవించింది.."

***

**సత్యం** చాలా దిగులుగా ఉండటం చూసి సంగతేమిటని అడిగాడు పేకాట మిత్రుడు.

"మా డాక్టర్ చాలా కఠినమైన నిబంధన పెట్టాశాడోయ్.." మరింత దిగులుపడుతూ అన్నాడు సత్యం.

"ఏమిటదీ..?"

ఉదయం కాఫీ ఫలహారాలు చేసేముందు కనీసం రెండు మూడు గంటల నిద్రయినా ఉండాలంటున్నారు.."

***

## చౌ..చౌ ఏరుకొచ్చిన నవ్వులు

**డబ్బింగ్** సినిమాలు చేసి, డబ్బులు పోగొట్టుకున్న నిర్మాత సుబ్బారాయుడికి ఒక డైరెక్టు సినిమా తీయాలనిపించింది.

"విశ్వనాథ సత్యనారాయణ గారని ఓ గొప్ప రచయిత ఉన్నారు. ఆయన దగ్గరున్న 'వేయి పడగలు తియ్యి. సూపర్ హిట్ అవుతుంది " అని ఎవరో ఉచిత సలహా పడేస్తే విశ్వానాథ గారి దగ్గరకు వెళ్ళాడు.

"వేయి పడగలా? 20 వేలవుతుంది." చెప్పారు విశ్వనాథ.

"అబ్బో అంత సొమ్మా..పోనీ ఒక పనిచేయండి సార్..ఓ వంద పడగలు ఇప్పించండి. రెండు వేలిచ్చుకుంటాను.."

***

**"మా ఆవిడతో** చాలా తలనొప్పిగా ఉందిరా. నన్ను ప్రత్యక్ష దైవమంటోంది..." వేణుతో వాపోయాడు రాజశేఖరం

"దేవుడిలా పూజిస్తే తలనొప్పి అంటావేంటిరా. అలాంటి భార్య దొరకడం నిజంగా నీ అదృష్టం.." చెప్పాడు వేణు.

"ఏం అదృష్టం, దేవుణ్ణి కోరినట్టు నన్ను రోజూ చీరలూ, నగలూ వరాలుగా ఇమ్మంటోంది.."

***

**"ఏరా సురేష్** ..ఇన్ని రోజులు ఎక్కడకు వెళ్ళిపోయావు? పెళ్ళి చేసుకున్నావా? పిల్లలు ఎంత మంది?"

"పెళ్ళి చేసుకోలేదు. చిన్నప్పుడు నేనో అమ్మాయిని ప్రేమించాను. పెద్దవాళ్ళు మా పెళ్ళికి ఒప్పుకోలేదు. ఇద్దరం ఇంట్లోంచి పారిపోయి పెళ్ళి చేసుకోవాలని అనుకున్నాం.."

"ఆ తర్వాత ఏమయ్యింది?"

"ఏముంది..! నేను ఇంట్లోంచి పారిపోయాను. ఆమె పెళ్ళిచేసుకుని హాయిగా ఉంది..!!"

***

**ఇద్దరు** తాగుబోతులు మాట్లాడుకుంటున్నారు

"ఇప్పుడు మా ఆవిడ ఉంటే బావుండేది.." అన్నాడు మొదటివాడు.

"నీలాంటోడి దగ్గర ఎన్నాళ్ళుంటుంది? ఎప్పుడో పోయుంటుంది..మహానుభావురాలు.." నిట్టూర్చాడు రెండోవాడు.

"సచ్చిపోలేదెహె..మొన్నే బ్రాంది బాటిల్ కోసం అమ్మేశాను.." గర్వంగా చెప్పాడు మొదటి వాడు.

"ఇప్పటికైనా బుద్ధొచ్చిందా? భార్యలేని లోటు తెలిసొచ్చిందా?"

"ఏహె.. ఇప్పుడుంటే ఇంకో బాటిల్ వచ్చేది కదా.." మనసులో మాట చెప్పాడు మొదటివాడు.

***

**చింతా దీక్షితులు,** ప్రముఖ చలం స్నేహితులు. దీక్షితులు గారికి జ్యోతిషంపై చాలా నమ్మకం ఉండేది. కానీ చలం మాత్రం నమ్మేవారు కాదు. అయినా మిత్రుడి మాటను కాదనలేక ఓ సారి తన జాతకాన్ని ఒక జ్యోతిష్యుడికి చూపించారు. ఆ తరువాత దీక్షితులకు ఓ లేఖ రాశారు చలం.

" తన గుమాస్తా వచ్చాక జాతకం కాపీ ఇస్తానంటున్నాడు జ్యోతిష్కుడు. ఆ గుమాస్తా ఎప్పుడొస్తాడో మాత్రం చెప్పలేట్ట.."!!

***

**కోర్టులో** కేసు నడుస్తోంది. దానికి సబంధించిన సాక్షులంతా ఓ కాలనీలోని మహిళలు.

వాళ్ళంతా మేం నిజం చెబుతమంటే మేం చెబుతామని కోర్టులో గోల చేయసాగారు.

విసిగిపోయిన జడ్జి

'సరే ఒక పనిచేయండి. మీలో ఎవరు వయసులో పెద్దయితే వాళ్ళు ముందు వచ్చి ప్రమాణం చేయండి.." అన్నారు.

అంతే..హాలంతా నిశ్శబ్దం.!

సాక్ష్యం చెప్పడానికి ఎవరూ ముందుకి రాలేదు..!!

***




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

## వరమిచ్చిన శివుడు..!

**వీరాంజనేయులు** పిల్లలు రోజూ టి.వి.లో వచ్చే ప్రకటనలు చూసి చూసి తమ తండ్రిని వాషింగ్ మెషీన్, కలర్ టి.వి., వేక్యూమ్ క్లీనర్, ఫ్రిజ్ లాంటివి కొనిపెట్టమని వేధించుకు తినసాగారు. ప్రభుత్వోద్యోగి అయిన అతనకి వచ్చే జీతం ఆ కోరికలు తీర్చడానికి చాలదు కాబట్టి, దైవ భక్తికల అతను ఓ ఏకాదశినాడు తమ ఇంటి టెర్రస్ మీద పట్టుబట్ట కట్టుకుని కూర్చుని శివుడికోసం తపస్సు చేయడం ఆరంభించాడు. అలా కొన్ని వందల ఏకాదశులు అయ్యాక, ఓ ఏకాదశినాడు వీరాంజనేయులు భక్తికి మెచ్చి శివుడు ప్రత్యక్షమయ్యాడు. "వత్సా! ఏమి నీకోరిక" అడిగాడు పరమశివుడు.

"నేను ధనం కోరి నీ తపస్సు చేశాను . ఇంత ఆలశ్యంగా ప్రత్యక్షం అయ్యావేం స్వామీ?" అడిగాడు వీరాంజనేయులు.

"కోటి సంవత్సరాలు నాకు ఓ క్షణంతో సమానం భక్తా!"

"అలాగా స్వామీ? అయితే కోటిరూపాయలు నీకు ఎంతకి సమానం?" అడిగాడు వీరాంజనేయులు ఆఆలోచించి.

"ఓ నయాపైసా తో సమానం.."

సమాధానం ఇచ్చాడు శివుడు.

"అలా ఐతే నాకో పది పైసలు కోరి తపస్సు చేశాను. ఆ వరం ప్రసాదించు స్వామీ.." వేడుకున్నాడు వీరాంజనేయులు.

"అలాగే! పది క్షణాల తర్వాత నీకు అవి లభిస్తాయి.."అని వరం ఇచ్చి శివుడు మాయం అయ్యాడు..!!

**

## వైద్యో నారాయణ హరీ..! ..

యర్రంశెట్టి శాయి

డాక్టర్ తన ఎదురుగా నిలబడ్డ సన్నని సోంబాబుకి అన్ని పరీక్షలూ జరిపి చెప్పాడు
"చూడు సోంబాబూ! నువ్వు ఎక్కువకాలం బ్రతకాలనుకుంటే..బ్రాందీ తాగాలనిపించినప్పుడల్లా, దాని బదులు ఓ అరటి పండు తిను.."
"బాబోయ్...అన్ని డజన్ల అరటిపండ్లు తింటే అరిగి చావొద్దాండీ..!?" ఆందోళనగా అన్నాడు సోంబాబు..

***

**ఓ ఛాదస్తపు డాక్టర్** తన దగ్గరికొచ్చిన ప్రతివారినీ విసిగించేస్తున్నాడు. బలహీనంగా ఉన్నదంటూ వచ్చిన పాపారావుతో కూడా సంభాషణ ప్రారంభించాడు.."చూడండి పాపారావుగారూ! మీరు పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా? మీరు తినే పళ్ళు తొక్కలతో సహా తినేయాలి. అసలు పళ్ళతొక్కల్లోనే విటమిన్లు ఎక్కువుంటాయనే విషయం మీకు తెలీదు. ఇంతకూ మీరు ఎక్కువగా ఏమి తింటారో చెప్పండసలు.."
"కొబ్బరి బొండాలు..!" అమాయకంగా చెప్పాడు పాపారావు.

***

**భార్యా విధేయుడైన** రంగరావు ఒక మనస్తత్వ వైద్యుడి దగ్గరకొచ్చాడు.
"ప్రతి రోజూ ఒకటే కలండీ! నేను, పధ్నాలుగు ప్రపంచంలోకెల్లా అందమయిన సుందరీమణులతో చంద్రమండలం మీద దిగానుట.." దిగులుగా చెప్పాడతను.
"ఓరినీ! అంత అద్భుతమైన కల వస్తూంటే ఆ విచారం దేనికోయ్..?"
"భలేవారే? వాళ్ళందరికీ అన్నం వండిపెట్టడం తేలికనుకున్నారేమిటి?" మరింత దిగులుగా అన్నాడతను.

***

**"ఇవాళ మా పళ్ళ డాక్టరు** దగ్గర కెళ్ళినపుడు ఎంత ఆనందం కలిగిందో చెప్పలేను.." ఆనందంగా అన్నాడు సోంబాబు.
"అదెలా?" అడిగాడు రంగబాబు.
"నేను వెళ్ళేసరికి మరో పళ్ళడాక్టర్  మా డాక్టర్ పన్నొకటి ఊడతీస్తూ కనిపించాడు."

***

**చిన్నప్పటినుంచీ కాపీలు** కొడుతూ పరీక్షలు పాసయిన ఓ డాక్టర్ దగ్గరకు ఓ రైతుగారు వచ్చారు. ఎంతో కష్టం మీద అతనికి 'న్యూమోనియా' వుందని తేల్చాడు డాక్టర్. అతను బ్రతకడం కష్టమని కూడా అతనికి చెప్పేశాడు. రైతుగారు వెళ్ళిపోయిన పదిరోజుల తర్వాత ఓ హోటల్లో డాక్టరుకి కనిపించాడు.

"అరే! నువ్వింకా చనిపోలేదన్నమాట!" ఆఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్.

"మీ మొఖం..నేను చస్తానా!? ఎలాగూ ఛస్తానని మీరు చెప్పారు గదాని నా కిష్టమైన ఆఆవకాయ పచ్చడితో నాలుగు గిన్నెలన్నం తినేశాను. అంతే! అదివరక్కంటే మాంఛి ఆఆరోగ్యంగా ఉందిప్పుడు..." సగర్వంగా అన్నాడు రైతుగారు.

డాక్టరు వెంటనే తన డైరీలో ఆఆ విషయం రాసుకున్నాడు.

మరికొద్ది రోజులకి న్యుమోనియాతో బాధపడే ఓ వర్తకుడొచ్చాడు.

"ఆవకాయ పచ్చడేసుకుని నాలుగ్గిన్నెల అన్నం తిన"మని సలహా ఇచ్చాడు డాక్టర్.

ఆ సలహా ఆఆచరించిన కొద్ది క్షణాలకే తక్కున చచ్చిపోయాడు ఆ వర్తకుడు

ఆ విషయం తెలిసిన వెంటనే డైరీ తీసి "న్యుమోనియా వచ్చినప్పుడు రైతులైతే నాలుగ్గిన్నెల ఆవకాయ అన్నం తినాలి. వ్యాపారస్తులు తినకూడదు.." అని రాసుకున్నాడు.

***

**సోంబాబు** తన దాంపత్య సుఖం మెరుగవడం కోసం డాక్టరుని సంప్రదించాడు. "దానికి మరే మందూ అఖ్ఖరలేదు. రోజుకి పదికిలోమీటర్ల దూరం పరుగెత్తండి చాలు!" అంటూ సలహా ఇచ్చాడు డాక్టరు.

నెలరోజుల తర్వాత డాక్టర్ సెల్ కి ఫోన్ వచ్చింది.

"ఎవరూ..?"

"నేనండీ సోంబాబుని.."

"ఓహో..మీరా ఇప్పుడెలా ఉన్నారు..? దాంపత్య సుఖం మెరుగయిందా?" అడిగాడు డాక్టర్.

"ఏమో సార్! ఎలా తెలుస్తుంది? నేనిప్పుడు మా ఇంటికి మూడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్నాను..." అన్నాడు సోంబాబు వగరుస్తూ.

***

**బాగా లావయిపోతున్న** రమణయ్య గారిని పరీక్షించి మూడు రంగుల మాత్రలు యిచ్చాడు డాక్టరు..

"మరి ఈ పసుపు పచ్చవి?" ఆత్రుతగా అడిగాడు రమణయ్య.

"కొన్నాళ్ళపాటు అవే నీ భోజనం! ఇంకేమీ తినకూడదు.." అన్నాడాయన తాపీగా.

***

**భర్తారావ్** ఆఫీసునుంచీ రాగానే భార్యామణి ఆనందంగా ఎదురొచ్చింది.

"ప్రొద్దున వెళ్ళినప్పుడు డాక్టరేమన్నారో చూశారా? నేను ఎక్కడయినా సముద్రతీరంలో కొద్ది రోజులు గడపాలిట! అప్పుడు గానీ పూర్తి ఆరోగ్యం చేకూరదట! మరి ఎక్కడికి వెళదామంటారు?" గోముగా అడిగింది.

"ఇంకో డాక్టర్ దగ్గరికి..!"

***

## చా..చా ఏరుకొచ్చిన నవ్వులు

" మా జూలో పులులు, మేకలు కలిసి ఒకే బోన్ లో ఉంటాయి తెలుసా?" క్యురేటర్ చెప్పాడు.

"అదెలా సాధ్యం.." అప్పారావు ఆశ్చర్యపోతూ అడిగాడు.

"ఏముంది..వారానికొకసారి కొత్త మేకల్ని లోపల వదలడమే.."

***

"ఏమే సరళా..పక్కింటాయన నీకు చీర కొనిచ్చాడు అన్న విషయం మీ ఆయనతో చెబుతానన్నావు..చెప్పావా? ఏమన్నారు?" ఆతృతగా అడిగింది సరోజ.

"ఆఁ..చెప్పానే! ఆఆ విషయం చెప్పగానే బాగా సీరియస్ అయి పక్కింటాయనను బాగా తిట్టారే.."

"ఏమని?"

"ఏంటయ్యా..ఆ రంగు చీరలు మా ఆవిడకు ఇప్పటికే నాలుగు ఉన్నాయి. మళ్ళీ అదే రంగు చీర కొనడానికి బుద్ధిలేదూ.. అని బాగా తిట్టి వచ్చార్లే.."

***

"నా కంపెనీలో కేవలం పెళ్ళయిన వాళ్ళకే ఉద్యోగాలిస్తాను.."

"ఎందుకని?"

"వాళ్ళయితే ఎన్ని తిట్టినా అలవాటుగా సర్దుకుపోతారు.."

***

ఫుట్‌బాల్ పోటీల విజేతలకి బహుమతులు అందించడానికి వచ్చిన ప్రతిపక్ష పార్టీనాయకుడి ఉపన్యాసం ఇలా సాగింది..

"ఈ పోటీల్ని ప్రారంభించింది మేమే. కొత్త ప్రభుత్వం దీని అభివృద్ధిని అస్సలు పట్టించుకోవడం లేదు. ఎప్పుడూ ఫైనల్లో రెండు జట్లే ఉంటున్నాయి. మేము మళ్ళీ అధికారంలోకి వస్తే ఫైనల్కి వచ్చే జట్ల సంఖ్యను పెంచుతామని హామీ ఇస్తున్నా.."

***

**ప్రియమైన కుమారుడికి,**

అరే బాబూ..చలికాలం వస్తోంది కదా..హాస్టల్లో ఇబ్బంది పడతావని స్వెటర్ పంపిస్తున్నా. ఐతే గుండీలు కూడా ఉంటే బరువు ఎక్కువౌతుందని, వాటిని పీకేసి పక్క జేబులో పెట్టి పార్సిల్ పంపిస్తున్నా. అందగానే తీసి వాటిని కుట్టుకో. అలాగే నేను రాసిన ఈ ఉత్తరం పోస్ట్‌మేన్‌కి కనిపించనివ్వకు. మన గుట్టు బయటపడుతుంది..

ఇట్లు.

తండ్రి వెర్రి వెంకన్నబాబు

***

"మగవాళ్ళు రోజుకి 2, 200 మాటలు మాట్లాడితే ఆడవాళ్ళు 4,400 మాటలు మాట్లాడుతారట.." భార్యతో చెప్పాడు సుబ్బారావు.
"అవును మరి మగవాళ్ళకి ఏ విషయమూ ఒకసారి చెబితే అర్థం కాదు. అందుకే మేము మీకంటే రెండు రెట్లు ఎక్కువసార్లు మాట్లాడాలి.."
"ఏమన్నావూ.." మళ్ళీ చెప్పమన్నట్లు అడిగాడు సుబ్బారావు..!

***




## నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకట కృష్ణమూర్తి**

# మత్తు దిగిపోయాక..!

ఆపరేషన్ అయిన భర్తని చూడటానికి వెళ్ళింది ఓ భార్య.

మత్తు మందులోంచి అప్పుడే బయటికి వచ్చిన అతను తన భార్యవంక చూస్తూ చెప్పాడు

"నువ్వెంత అందగత్తెవి" మత్తులోకి వెళ్ళిపోయి, కాస్సేపాగి మళ్ళీ కళ్ళుతెరిచి చూసి తన భార్యతో చెప్పాడా భర్త.

"నీవు సౌందర్య రాశివి"

అంతలోనే అతని కళ్ళు మత్తువల్ల మూతలు పడ్డాయి.

తన భర్త పొగడ్తలకి సంతోషపడ్డ భార్య భర్త మంచం పక్కనే కూర్చుంది. అతనికి పూర్తిగా మత్తు దిగిపోయాక చెప్పాడు

"కాసిన్ని మంచినీళ్ళివ్వు.."

మళ్ళీ తన భర్త తనని పొగడక పోవడంతో నిరాశ పడి భర్తకు మంచినీళ్ళిచ్చాక అడిగింది

"నా అందం వూసెత్తరే?"

"మత్తు మందు పూర్తిగా దిగిపోయింది" జవాబు చెప్పాడా భర్త...!!

**

## వైద్యో నారాయణ హరీ..! .. యర్రంశెట్టి శాయి

రైల్లో జ్వరం వచ్చేసింది రంగారావుకి.

నాంపల్లి స్టేషన్‌లో దిగగానే ఓ పెద్దమనిషిని ఆ ప్రాంతంలో మంచి డాక్టరు ఎవరని అడిగాడు.

"డాక్టరా? పరలోకరావు నిజంగా మాంఛి డాక్టరు! ఓ సారి నా ప్రాణం పోతున్న సమయంలో కాపాడాడు.."

"ఎలా?" ఆసక్తితో అడిగాడు రంగారావు.

"ఎలాగేముందీ? ఇలాగే నాకు జ్వరం వస్తే పరలోకరావు దగ్గరకెళ్ళి చూపించుకున్నాను. ఆయన ఇచ్చిన మందులు రెండురోజులు వాడాక పరిస్థితి దారుణమయి నన్ను క్రింద పడుకోబెట్టారు. అప్పుడు ఆయన కోసం మళ్ళీ కబురు చేశారు గానీ అదృష్టవశాత్తూ లేరు. నేను బతికి బట్టకట్టాను.."

***

**కృష్ణుడు** తన భార్య సత్యభామను తీసుకుని ఫేమిలీ ప్లానింగ్ క్లినిక్‌కి వెళ్ళాడు.

"మాకు నిన్నే పెళ్ళయింది డాక్టర్ గారూ! మరి ఖచ్చితమయిన కుటుంబ నియంత్రణ పద్ధతేదో చెబితే అవలంభిస్తాము" అన్నాడు కృష్ణుడు డాక్టరుతో.

డాక్టరు గారు టేబిల్ మీదవున్న మెడికల్ పుస్తకాలు, పత్రికలు గంటసేపు చదివాడు.

"ఆల్ రైట్! రోజుకొక యాపిల్ పండు తినండి" అన్నాడు వాళ్ళతో.

వాళ్ళిద్దరూ ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ పొంగిపోయారు.

"ఏమిటి? ఇంత తేలికన్నమాట! అయితే యాపిల్ తినాల్సింది ముందా, తరువాతా?" అడిగారు కృష్ణుడు దంపతులు.

"ముందూ తరువాతా కాదు..దాని బదులుగా..!" తాపీగా చెప్పాడు డాక్టర్.

***

**వెటర్నరీ** డాక్టర్ ఇంట్లో ఫోన్ మోగింది.

"హలో! డాక్టర్ మా కుక్క పిల్లను తేనెటీగ కుట్టి బాధపడుతోంది. పాపం..ఏం చెయ్యమంటారు?" అడిగిందావిడ.

"కుట్టినచోట వెచ్చని సోడా నీళ్ళతో కడగండి" చెప్పాడు డాక్టర్.

అరగంట తర్వాత డాక్టర్ నిద్రపోతుంటే మళ్ళీ ఫోన్ మోగింది.

"డాక్టర్ గారూ..పాపం కుక్కపిల్ల ఇంకా బాధపడుతోందండీ..పోనీ దానికి నిద్రమాత్ర వెయ్యమంటారా?"

"ఓ..భేషుగ్గా వెయ్యండి.అన్నట్లు మీరుకూడా రెండు వేసుకోండి.."

అన్నాడు డాక్టర్ ప్రశాంతంగా..

***

ఓ పెద్ద మనిషిని ఓవర్ స్పీడ్ తో కారు నడుపుతున్నందుకు గాను కోర్టులో నిలబెట్టారు పోలీసులు.

"బాబోయ్! పోలీసులు చెప్పేదంతా అబద్ధమండీ! నేను గంటకు పదిహేను కిలోమీటర్ల కంటె ఎక్కువ స్పీడుతో నడపలేదండి.." అంటూ మేజిస్ట్రేటు గారితో మొత్తుకున్నాడా పెద్దమనిషి.

"పదిహేను కిలోమీటర్ల కంటె ఎక్కువ లేదని ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నావు?" అడిగాడి మేజిస్ట్రేటు.

"భలేవారండి.. నేను పన్ను పీకుంచుకోడానికి డాక్టర్ దగ్గర కెళుతున్నా కదా మరి..!"

***

**డాక్టర్ :** చూడు మిస్టర్,ఇవాళ్టినుంచి నువ్వు త్రాగుడు, సిగరెట్లు ఖరీదయిన తిండి మానెయ్యాలి. రోజుకొక పూటే భోజనం చేయాలి. సినిమాలు అస్సలు చూడకూడదు. పేకాట, రేసులు ఆడకూడదు.

**రోగి:** ఇవన్నీ చేస్తే నా జబ్బు తగ్గిపోతుందా డాక్టర్ గారూ?

**డాక్టర్:** ఇవన్నీ నీ జబ్బు తగ్గేందుకు కాదు చెప్పటం.. నువ్వు నాకు బిల్లు కట్టకలిగేందుకు తగిన స్థోమత ఏర్పడుతుంది. అది ఏర్పడగానే నీకు ట్రీట్‌మెంట్ మొదలు పెడతాను..

***

## చౌ..చౌ ఏరుకొచ్చిన నవ్వులు

"**ఆఫీసు** పనిమీద వారం క్రితం ఊరెళ్ళా. నిన్న వస్తున్నట్లు ఎస్ ఎమ్ ఎస్ పంపా. తీరా నేను వచ్చేసరికి మా ఆవిడ తన బాయ్ ఫ్రెండ్‌తో బెడ్ రూమ్‌లో ఉంది. ఎందుకిలా జరిగింది?" బాధతో చెబుతున్నాడు జంబులింగం స్నేహితుడు.

"అంత ఫీలవకురా ..పాపం.. తను నీ మెసేజ్ చూసుకుని ఉండదు.." ఓదార్చాడు జంబులింగం!

***

"**చాలాకాలం** తర్వాత నా భార్య నేను చెప్పిన మాట విన్నదోయ్.." ఆనందంగా అన్నాడు మిత్రునితో వెంగళప్ప.

"ఏం విన్నదేంటి?"

"రాత్రి ఇంటికి నిప్పంటుకుని తగలబడుతోంది. ఇంట్లోనే ఉంటే కాలిపోతావ్, బయటకు వచ్చెయ్యమన్నా. వెంటనే వచ్చేసింది.." చెప్పాడు జంబులింగం.

***

"**చాలా** పెద్ద యాక్సిడెంట్ అయిందటగదా..ఇంతకీ దెబ్బలేమన్నా తగిలాయా?" జంబులింగాన్ని అడిగాడు ఫ్రెండ్

"లేదు ఏమీ తగల్లా.."

"మరైతే బ్యాండేజీలేమిటి?"

"చూడ్డానికి వచ్చిన ప్రతి ఒక్కళ్ళూ దెబ్బలేం తగల్లేదా? అని అడుగుతుంటే తట్టుకోలేక రెండు కట్లు కట్టించుకున్నా" చెప్పాడు జంబులింగం..!

***

"**సర్..** మా లాయర్ కు ఒంట్లో బాగా లేక కోర్టుకి రాలేకపోయాడు. దయచేసి నా కేసుని వాయిదా వేయగలరా?" జడ్జిని అడిగాడు నిందితుడు.

"ఇందులో వాయిదా వేయడానికే ముంది? నువ్వు జేబుకొడుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయావు కదా!?"

"అదంతా నాకూ తెలుసు సార్. నేను రెడ్ హేండెడ్‌గా దొరికిపోయానని తెలిసినా లాయర్ గారు కేసుని ఎలా వాదిస్తారో చూడాలని ఉంది. అందుకే వాయిదా వేయమనేది.." అన్నాడు నిందితుడు.

***

"**డాక్టర్** మీరిచ్చిన సలహా వల్ల ఇబ్బందిగా ఉంది" అన్నాడు జంబులింగం.

"ఏమైంది?"

"సిగరెట్లు మానేసి చూయింగ్ గమ్ వాడమన్నారు కదా! ఎంత వెలిగించినా చూయింగ్ గమ్ అస్సలు అంటుకోవడం లేదు.." విసుగ్గా చెప్పాడు జంబులింగం.

***

"**నాన్నా** స్కూల్లో ఆటల పోటీలు జరుగుతున్నాయి. ఈ సారి కప్పులన్నీ నాకే" గర్వంగా చెప్పాడు వాళ్ళబ్బాయి సోమలింగం

"అన్నీ కప్పులే ఎలాగ..సగం సాసర్లు కూడా గెలుచుకురా.." సలహా ఇచ్చాడు వెంగళప్ప.

***

"**ఏప్రిల్ ఫూల్**" బస్ కండక్టర్‌తో హేళనగా అన్నాడు జంబులింగం.

"ఎందుకు?" అడిగాడు కండక్టర్

"నా దగ్గర పాస్ ఉన్నా..నేను మళ్ళీ టిక్కెట్ తీసుకున్నా..అందుకని!" అసలు విషయం చెప్పాడు జంబులింగం.

***

"**ఏంటీ తలంతా** బొప్పి కట్టి వాచిపోయింది?" జంబులింగాన్ని ఫ్రెండ్ అడిగాడు.

"ఆ..ఏం లేదు. గోడమీద వాలిన దోమల్ని రాళ్ళతో కొడదామని ట్రై చేస్తుంటే..బుర్ర ఉపయోగించమని సలహా ఇచ్చింది..మా ఆవిడ.."

***




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### సేవ్ అవర్ ఎమ్.ఎల్.ఎ

ఓ రోజు ఓ ఎమ్.ఎల్.ఎ టేంక్ బండ్ మీద వాకింగ్ చేస్తుండగా దురదృష్టవశాత్తూ నీళ్ళలో పడ్డాడు. ముగ్గురు కుర్రాళ్ళు అది చూసి నీళ్ళలోకి దూకి ఆయన్ని రక్షించారు. దాంతో కృతజ్ఞతలు చెప్పాడాయన.

"మీరు మీవూరి ఎమ్.ఎల్.ఎ ని రక్షించారు. మీకేం కావాలో నిర్మొహమాటంగా అడగండి. అది కొనిస్తాను..."

"నాకు ఓషన్ పార్క్ కి టిక్కెట్టు కొనివ్వండి" అడిగాడొక కుర్రాడు.

"అలాగే! స్వయంగా మీ ఇంటికి తెచ్చిస్తాను" చెప్పాడాయన.

రెండోవాడు తనకి మాయాబజార్ సిడి కావాలని కోరాడు. అందుకాయన ఒప్పుకున్నాక మూడోవాడు చెప్పాడు.

"నాకో వీల్ చెయిర్, వాక్ మేన్ లు కొనివ్వండి.."

"అలాగే..కానీ నీకు కాళ్ళుండగా వీల్ చెయిర్ దేనికి?" ప్రశ్నించాడు ఎమ్.ఎల్.ఎ

"ఇంటికెళ్ళాక నేను ఈ వూరి ఎమ్.ఎల్.ఎ ప్రాణాలని కాపాడానని తెలియగానే మా నాన్న నా కాళ్ళు విరగగొడతాడు.." అని చెప్పాడా కుర్రాడు.

**

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

రామారావు దేవుడి గుడికెళ్ళి హుండీలో రూపాయి కాగితం వేయబోయి పదిరూపాయల నోటు పడేశాడు. వెంటనే పూజారి దగ్గరకెళ్ళి జరిగిన సంగతి చెప్పి "ఆ పదిరూపాయలు తిరిగి తీసుకోడానికి వీలౌతుందా?" అనడిగాడు.

"ఎలా వీలవుతుంది! దేవుడి దగ్గరకెళ్ళిన ఏ వస్తువూ తిరిగిరాదు."

అన్నాడు పూజారి.

"పోనీ కనీసం నాపేర ఆ పదిరూపాయలు పుణ్యమయినా జమ అవుతుందా?" అడిగాడు రామారావు.

"నిజానికి నువ్వు వెయ్యాలనుకున్నది ఒక్క రూపాయేగా!? పదిరూపాయలు పొరబాటున పడింది. అంచేత ఒక్క రూపాయి పుణ్యమే దక్కుతుంది!" అన్నాడు పూజారి.

***

"నీ చిన్ననాటి కలలేమయినా నిజమయ్యాయా?"

"ఒకే ఒక్క కల నిజమయింది"

"ఏమిటది?"

"మా అమ్మా, స్కూల్లో మా టీచరూ నా జుట్టుపట్టుకుని కొట్టినప్పుడల్లా, జుట్టు లేనట్టు కలగనేవాడ్ని"

***

బ్యాంకులు తెగ అప్పులిచ్చేస్తున్నాయన్న విషయం లక్ష్మీనారాయణకి తెలిసింది. వెంటనే నాగలి అవతలపడేసి బ్యాంకుకి పరుగెత్తాడు.

"మాకు నీ ఆస్తేదయినా తాకట్టుపెట్టాలి, అందాక అప్పులివ్వడము కుదరదు. నీకు పొలం ఉందా?" అడిగాడు బ్యాంకు మేనేజరు.

"రెండెకరాలుందండీ!"

"ఆ మాత్రం ఉంటే చాలు. నీకు అప్పు ఇస్తాను" అంటూ అప్పు మంజూరు చేశాడు.

ఇది జరిగి నెలయినా తిరక్కుండానే లక్ష్మీనారాయణకి లాటరీలో లక్షరూపాయలు బహుమతి వచ్చింది. ఆ విషయం తెలియగానే బ్యాంక్ మేనేజర్ షర్టు కూడా వేసుకోకుండా లక్ష్మీనారాయణ ఇంటికి పెరుగెత్తాడు.

"మీకు లాటరీలో లక్షరూపాయలు వచ్చిందట గదా! నాకుచాలా సంతోషంగా ఉంది. దయచేసి ఆ డబ్బు మా బ్యాంకులో దాచుకోండి. మీకే కాకుండా మాకూ సహాయం చేసిన వాళ్ళవుతారు.." అనడిగాడు.

లక్ష్మీనారాయణ బ్యాంక్ మేనేజర్ వంక కొద్దిసేపు ఎగాదిగా చూసి "మీకెంత పొలముందో చెప్పండి

ముందు..!" అన్నాడు అనుమానంగా!

***

**భవానీశంకరం** ఫ్లయింగ్ క్లబ్‌లో చేరి విమానం నడపటం నేర్చుకున్నాడు. ఒకరోజు అతను నడుపుతున్న విమానం ఏరోడ్రోమ్ దగ్గరే కూలిపోయింది. ఈ వార్త తెలిసి తన తల్లిదండ్రులు ఆందోళన పడతారేమోనని ఇంటికి ఫోన్ చేశాడు. వాళ్ళ నాన్న ఫోన్ అందుకున్నాడు.

"నాన్న గారూ! నేను శంకరాన్ని మాట్లాడుతున్నాను. నేను నడుపుతున్న విమానం ఇంతకు ముందే కూలిపోయింది. బహుశా మీరీపాటికి టి.వి.లో చూసే ఉంటారు.." అని ఆగాడు శంకరం.

కొద్ది సెకన్ల నిశ్శబ్దం తర్వాత "ఇప్పుడు వాళ్ళకు నేనెంత డబ్బు కట్టాల్సి ఉంటుంది?" అనడిగింది తండ్రి గొంతు భారంగా.

***

**ఒక లావుపాటి వస్తాదు** అందరిముందూ ఒక ఎండిన నిమ్మకాయ తీసుకుని బలమంతా ఉపయోగించి దాంట్లోంచి అరగ్లాసు రసం పిండి ప్రదర్శనలిస్తుండేవాడు. అలా పిండిన నిమ్మకాయలోంచి మరొక చుక్క ఎవరయినా పిండగలిగితే వారికి వెయ్యి రూపాయలు బహుమతిగా ఇస్తానని ప్రకటనలు చేశాడు. చాలామంది ప్రయత్నించారు కానీ చేతకాక ఊరుకుండిపోయారు.

ఓ సన్నని పెద్దమనిషి ముందుకొచ్చి తను నిమ్మకాయలో నుంచి రసం పిండుతానని చెప్పాడు.

అందరూ గట్టిగా నవ్వారు. వస్తాదు అవహేళన చేశాడు. అయినాగాని ఆ పెద్దమనిషి చలించక నిమ్మకాయ అందుకుని పిండాడు. జలజల పది చుక్కల రసం వచ్చింది. అంతా ఆశ్చర్యపోయారు. వస్తాదు తెల్లమొహం వేసి వెంటనే వెయ్యిరూపాయలు తీసి అతనికిచ్చేడు. ఇచ్చి -

"ఒక్క విషయం చెప్పండి.మీకిది ఎలా సాధ్యమయింది? మీరు ఎక్కడ పనిచేస్తున్నారు?" అనడిగాడు వినయంగా.

"ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో.." అని చెప్పి తాపీగా వెళ్ళిపోయాడా పెద్దమనిషి

***

క్రొత్తగా వచ్చిన ఆఫీసరు గారు ఓసారి ఆఫీసంతా రౌండ్స్ కొట్టారు. తనను చూసినా లేవకుండా ఏదో రాసుకుంటున్న గుమాస్తా దగ్గరకెళ్ళి

"నువ్వెంత కాలం నుంచి పనిచేస్తున్నావ్?" అనడిగాడు.

"ఇంతకుముందున్న ఆఫీసర్ గారు, ఉద్యోగంలోంచి తీసేస్తానని వార్నింగ్ ఇచ్చిన దగ్గరనుంచి.." అన్నాడా గుమాస్తా రాయటం ఆపకుండా..!

***

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"నన్ను నమ్ము రాధా**..నాకు ఉద్యోగం రాగానే నిన్ను పెళ్ళి చేసుకుంటా.."
"నన్ను చేసుకోవడం ఇష్టం లేదని సూటిగా చెప్పొచ్చు కదా..!"

***

**"నేను** కొసరి కొసరి వడ్డిస్తుంటే మారుమాటాడకుండా తినేవారు.." అంటూ చనిపోయిన భర్తను తల్చుకుని మరీ ఏడుస్తోంది నీలవేణి..
"ఇంత చిన్న వయసులో ఎలా పోయాడా అనుకున్నాను..ఇదన్నమాట సంగతి..!"
అంది పక్కింటి వెంకాయమ్మ.

***

**ఓరోజు** పొద్దున్నే జంబులింగం డాక్టర్ వద్దకెళ్ళాడు. ఎర్రగా కాలిన తన రెండు చెవులను చూపించి 'మంటకు తట్టుకోలేక పోతున్నా' వెంటనే ఏదైనా మందివ్వమన్నాడు.
"ఏం జరిగింది?" డాక్టర్ అడిగాడు.
"ఆఫీసు కెళ్దామని ఇస్త్రీ చేసుకుంటుంటే ఇస్త్రీ పెట్టె అంటుకుంది.." అని సమాధానమిచ్చాడు జంబులింగం.
"అక్కడెలా అంటుకుంది?" సందేహంగా అడిగాడు డాక్టర్.
"ఏం లేదు..అప్పుడే ఫోన్ వచ్చింది. ఫోన్ అనుకుని ఇస్త్రీ పెట్టెనే చెవి దగ్గర.." చెప్పాడు జంబులింగం.
"మరి రెండో చెవి..?"
"వాడెవడో రెండో సారి కూడా చేశాడు పనికిమాలిన వెధవ.." చిరాగ్గా చెప్పాడు జంబులింగం.

***

**చింటు:** వర్షం కురవడం వల్ల ఏమౌతుంది నాన్నా..
**తండ్రి:** ఏమౌతుంది...! ఆ నీళ్ళు పీల్చుకుని అన్నీ పెద్దగా పెరుగుతాయి..
చిన్ను: అలాగా.. నీ తల వర్షంలో తడుస్తుందేమో జాగ్రత్త నాన్నా..

***

**"మీరు కవితలు,** కథలు కాకుండా ఇంకేమైనా రాస్తారా?" అడిగాడు ఎడిటర్.
"ఆం..స్నో..పౌడర్.." చెప్పింది కొత్త రచయిత్రి. ***

**"కడగడానికి** మా సర్వర్లున్నారుగా..మీరెందుకు సార్ కడుగుతున్నారు.." టిఫిన్ తిని హోటల్లో చంచాలు కడుగుతున్న జంబులింగాన్ని చూసి అన్నాడు మేనేజర్.
"అలా కడగకుండా పెట్టేసుకుంటే జేబులు పాడయిపోతాయి.." తక్కున అని నాలిక్కరుచుకున్నాడు జంబులింగం..

***

**జంబులింగానికి** ఒక అమ్మాయి నచ్చింది. ఒక రోజు ఆమె వెంటే వెళ్ళి, పట్టుకుని ముద్దు పెట్టుకున్నాడు.
"రాస్కెల్..ఏం చేస్తున్నావ్ నువ్వు?" కోపంగా అరిచిందా అమ్మాయి.
"నేనా..బట్టల కొట్టులో గుమాస్తాగా చేస్తున్నా.." వెంటనే అన్నాడు జంబులింగం..

***

**పార్కులో** కూచున్నారు ప్రేయసీ ప్రియులు.
అంతలో రెండు గాడిదలు కనిపించాయి. ఆ రెండు గాడిదలు ఒక దాన్నొకటి నాక్కుంటున్నాయి.
"వాటిని చూశావా..నాక్కూడా అలాగే చెయ్యాలని వుంది.." అన్నాడు ప్రియుడు.
"వద్దు ప్రియా..ఒకవేళ అది తంతే ఛస్తావ్.." అంది ప్రియురాలు.

***




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### కాఫీ కప్పులో ఈగ

హోటల్ లోని కాఫీ కప్పులో ఓ ఈగ పడితే, దేశాన్ని బట్టి వాళ్ళ చర్చలిలా ఉంటాయి

*బ్రిటిష్ దేశస్థుడు:* తను కోరింది టీ కాని, కాఫీ కాదని దాన్ని రిటర్న్ చేస్తాడు

*అమెరికన్:* ఆ కప్పు తీసుకెళ్ళి, ఈగపడని కాఫీ తీసుకురమ్మంటాడు

*ఇండియన్:* ఈ కప్పు ఇక్కడే ఉంచి, ఇంకో కప్పు కాఫీ తెచ్చి అప్పుడు దీన్ని తీసుకెళ్ళమంటాడు

*ఫ్రెంచ్ దేశస్థుడు:* ఈగని బయట పారేసి, ఆ కాఫీ తాగుతాడు

*చైనీస్:* చక్కెర అడిగి తీసుకుని చల్లుకుని, ఈగని తిని కాఫీ తాగుతాడు

*ఆఫ్ఘన్ దేశస్థుడు:* ఈగతో సహా కాఫీ తాగి వెయిటర్ కిచ్చేస్తాడు

*ఇటాలియన్:* ఈగని చైనీస్‌కి, కాఫీని ఫ్రెంచ్ వాడికి అమ్ముతాడు. తర్వాత కప్పు కాఫీ తెప్పించుకుంటాడు.

*పాకిస్థాని:* తన కప్పులో ఈగని అందరికీ చూపించి ఇండియన్ ని తప్పు పడతాడు

****

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**ఇన్‌కమ్ టాక్స్** వాళ్ళు ఓ కోయజాతి దొర ఇంటిమీద దాడిచేసి బోలెడు డబ్బు పట్టుకున్నారు.

"సంవత్సరానికి నీకొచ్చే ఆదాయమెంత?" అనడిగాడు అధికారి.

"ధుంబా..ధుధుంబా.." అన్నాడు కోయదొర.

"నీ మీద ఆధారపడ్డ కుటుంబసభ్యులెంతమంది?" తిరిగి అడిగాడు అధికారి.

"ధుంబా..ధుధుంబా.." మళ్ళీ అదే అన్నాడు కోయదొర.

"పోనీ ఖర్చు ఎంత?"

"ధుంబా..ధుధుంబా..!" సమాధానాలన్నీ అలాగే ఉండడంతో ఆ అధికారికి విసుగొచ్చేసింది.

"నువ్వు నిజం చెబితే ఇద్దరికీ మంచిది. ఒకవేళ ఖర్చులు ఎక్కువగా కనబడితే..ఈ డబ్బులో కొంత వాపసు ఇస్తుంది ప్రభుత్వం!" అన్నాడు ఆఖరిసారిగా.

"ఎంత వాపసు వస్తుంది.." ఆత్రంగా అడిగాడు కోయదొర.

****

**ఒక భూస్వామి** కారేసుకు వెళుతుంటే ఓ పల్లెటూరి దగ్గర కారు చెడిపోయింది. ప్రక్కనే ఉన్న కిళ్ళీ దుకాణం దగ్గరకెళ్ళి పదిరూపాయలు నోటిచ్చి "ఒక సిగరెట్ పెట్టి ఇవ్వు..!" అన్నాడు దర్జాగా.

"చిల్లరలేదు! మీరే చిల్లర ఇవ్వండి.." అన్నాడు దుకాణం వాడు.

దారిని పోతున్న ఓ ఆసామిని ఆపి "పది రూపాయల చిల్లరుందా?" అనడిగాడు భూస్వామి.

"ఉందేమో చూస్తాను!" అన్నాడు ఆసామి నిలబడి జేబులో చేయి పెడుతూ.

"అలాగేనా సమాధానం చెప్పడం? మర్యాదగా మాట్లాడలేవూ? నేను పక్క వూరి భూస్వామినని తెలీదూ?" అన్నాడు భూస్వామి కోపంగా.

"తెలీదు దొరా! క్షమించండి. పొరబాటయిపోయింది." అన్నాడు అసామి.

"సరే, అలాగయితే మళ్ళీ అడుగుతాను. సరిగ్గా సమాధానం చెప్పు.. పదిరూపాయల చిల్లరుందటోయ్?"

"నమస్కారం దొరా..చిల్లరలేదు.." అనేసి నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు ఆ అసామి.

****

**తండ్రి:** చూడబ్బాయ్.నేను నీ వయసులోఉండగా ఓ పెద్ద షాపులో నెలకు యాభై రూపాయల జీతం మీద పనిచేశాను నాలుగేళ్ళు! అంతే ఆ తరువాత ఆ షాపే నాదయిపోయింది.

కొడుకు: అది ఈ రోజుల్లో కష్టం నాన్నా! ఇప్పుడు ప్రతి చోటా కాష్ రిజిస్టర్లు ఉన్నాయి. ప్రతి పైసాకు

లెక్కలు రాయాల్సిందే!

****

**"ఇవాళ మా పనిమనిషి** తాలూకు సిల్వర్ జూబిలీ జరుపుతున్నాం.."

"అంటే ఆమె గత ఇరవై అయిదేళ్ళుగా మీ ఇంట్లోనే పనిచేస్తోందా?"

"అబ్బే.. ఈ సంవత్సరంలో ఈమె ఎరవై అయిదవ పనిమనిషి మాకు.."

****

**ఓ కాంట్రాక్టరు** తను కట్టిస్తున్న ఓ పెద్ద భవనం తాలూకు వర్క్‌స్పాట్ కొచ్చాడు. అక్కడ కొంతమంది పనివాళ్ళు భవనం కట్టే పనిలో పాల్గొనకుండా పునాదుల దగ్గరే తవ్వుతూ కనిపించారు.

"పునాదులు తవ్వడం పూర్తయింది కదా, మళ్ళీ ఏం చేస్తున్నారిక్కడ?" కోపంగా అడిగాడు కాంట్రాక్టరు.

"ఈ పక్క పునాది కూలిపడిపోయింది సార్" త్రవ్వటం ఆపకుండానే జవాబిచ్చాడు ఓ కూలివాడు.

"మరి ఈ విషయం ఫోర్ మేన్ కీ,సూపర్ వైజర్ కీ తెలుసా?"

"ఏమో సార్..వాళ్ళను త్రవ్వి బయటకు లాగాక అడిగి తెలుసుకుంటాం!!"

****

**ఒక పెద్ద లారీ** టేక్సీని గుద్దేసింది. అక్కడ జనం బాగా గుమికూడారు.

"ఇదెలా జరిగిందంటారు?" ఓ పెద్ద మనిషి పక్కనున్నతన్ని అడిగాడు.

"ఏమో! బహుశా యిద్దరూ రోడ్డు మీద నడుస్తున్న ఒకే వ్యక్తికి గురిపెట్టి వుంటారు..!"

***

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"కరెంటు పోయింది కదా,** ఐన వంట గదిలోంచి చప్పుళ్ళొస్తున్నాయేమిటి వదినా?" భవానిని అడిగింది శారద.

"మీ అన్నయ్య గారులే, వంట చేస్తున్నారు."

"చీకటిగా ఉంది కదా, ఎలా చేస్తున్నారు?"

"ఆయన ఫోటోగ్రాఫర్ కదా! డార్క్ రూమ్ బాగా అలవాటు.." చెప్పింది భవాని.

***

**"నువ్వు పక్కింటి శేఖర్ తో** అంత క్లోజ్ గా మాట్లాడ్డం ఏమీ బాగా లేదు.." జంబులింగం భార్యతో చెప్పాడు.

"మీరు మాత్రం ఆ శేఖర్ భార్యతో  చనువుగా ఉండడం నేను చూడలేదనుకుంటున్నారా?"

"ఐతే..?నేను మగాడిని.."

"శేఖర్ కూడా మగాడే కదా..!" అమాయకంగా చెప్పింది జంబులింగం భార్య.

***

**"నేను డోర్ దగ్గరే** కూర్చుని పరీక్ష రాస్తా.." ఎగ్జామినర్ దగ్గర మొండి కేశాడు సోమలింగం.

"ఎందుకయ్యా..నీ సీటు ఉందికదా.."

"లేదు సార్..ఇది ఎంట్రెన్స్ పరీక్ష కదా..అందుకే ఎంట్రెన్స్‌లో గుమ్మం దగ్గరే కూర్చుని వ్రాయాలి.."

***

**"రాత్రిపూట** ఎంత లేటుగా వెళ్ళినా మా ఆవిడ ఏమీ అనదు. పైగా చలికాలం కాబట్టి, వేడివేడి కాఫీ ఫ్లాస్కులో నాకోసం సిద్ధంగా ఉంచుతుంది. స్నానానికి నీళ్ళు పెడుతుంది. నా కోసం స్వెట్టర్ కూడా రెడీగా పెడుతుంది.." గర్వంగా చెప్పాడు సుబ్బారావు.

"అబ్బా..ఆదర్శ దంపతులురా మీరు..ఆవిడకు నువ్వంటే ఎంత ప్రేమ!?" అన్నాడు మిత్రుడు బాబూరావు..

"మరి అంత చలిలో అంట్లు తోమడం కష్టం కదరా.." అసలు విషయం చల్లగా చెప్పాడు సుబ్బారావు.

***

**"నెలరోజుల నుంచి** ఓ అమ్మాయి నన్ను తెగ డిస్టర్బ్ చేస్తోంది.." కంప్లెయింట్ చేశాడు జంబులింగం.

"ఎవ్వరా ఆ అమ్మాయి?"

"ఏమీ తెలీదు..అసలా అమ్మాయికి నా ఫోన్ నంబర్ ఎలా తెల్సిందో అర్థం కావడం లేదు. నా ఫోన్ నుంచి ఎవరికి ఫోన్ చేసినా 'దయచేసి మీ ఎక్కౌంట్ ని రీఛార్జ్ చేసుకోండి..' అని చెబుతోంది.."

***

**కోర్టు గుమాస్తా:** గీత మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెప్పండి..

జంబులింగం: సీతమీద చెయ్యి వేశాననే పోలీసులు నన్ను కుళ్ళబొడిచి, కోర్టుకు లాక్కొచ్చారు. ఇప్పుడు కోర్టులోనే గీత మీద ప్రమాణం చేస్తే ఇంకేమైనా ఉందా? అమ్మో , నే చెయ్యను.."

***




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## పొదుపు

**కుక్కుటేశ్వరరావు** సేల్స్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నాడు. అతను స్కూటర్ ఎక్కాక టాటా చెప్పింది అతనిభార్య

స్కూటర్ సందుమలుపు తిరిగాక ఆమె లోపలికి వచ్చిచూస్తే అతను ఆఫీసుకు తీసుకెళ్ళాల్సిన టిఫిన్ బాక్స్ మర్చిపోయాడని గ్రహించింది.

సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికి రాగానే చెప్పాడు కుక్కుటేశ్వరరావు ఆనందంగా.

"నాకు ప్రమోషన్ వచ్చింది తెలుసా? మధ్యాహ్నం లంచ్‌కి హోటల్ కి వెళ్ళాను. అక్కడ కొత్తగా క్లినిక్ తెరిచిన కుర్ర డాక్టర్ పరిచయం అయ్యాడు. ఆయన క్లినిక్‌కు కావాల్సిన సామానంతా మా ఫర్మ్ నించే ఆర్డర్ నా ద్వారా, పాతిక లక్షల రూపాయలకి పెట్టాడు. దాంతో నాకు ప్రమోషన్ ఇచ్చారు.."

"డబ్బంతా ఇలాగే వృధా చేస్తున్నారు. అసలు మీరు టిఫిన్ బాక్స్ మర్చిపోయి ఎందుకు హోటల్‌కి వెళ్ళాలి?" గయ్ మంది ఆమె.

****

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**సరిహద్దుల్లో** కెళ్ళాల్సిన కొత్త బాచ్ సిపాయిల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్నారు అధికారులు.
ఓ సిపాయి ఎంత ప్రయత్నించినా రైఫిల్ గురి సరిగా కుదరడం లేదు. తనను సరిహద్దుల్లోకి పంపరేమో అని భయం వేసిందతనికి.
"ఇందులో ఫెయిలయితే నన్ను సరిహద్దుల్లోకి పంపరు గద్సార్?" విచారంగా ఇన్‌స్ట్రక్టర్‌ని అడిగాడతను
"పంపుతారు! కానీ అక్కడినుంచీ వెనక్కు రానీరు.." జవాబిచ్చాడు ఇన్‌స్ట్రక్టర్.

****

**తన కూతుళ్ళిద్దరినీ** బట్టల షాపుకి తీసుకెళ్ళాడు రామానుజం.
పెద్దమ్మాయ్ తనకోసం ఒక ఫ్రాకు సెలెక్టు చేసుకుంది.
"వద్దు నాన్నా! అదేం బావుండలేదు" అంది రెండో కూతురు కోపంగా.
"నేను ఫ్రాకు కొనేది మీ అక్కకోసం! దానికిష్టమయింది అది సెలెక్టు చేసుకుంది. మధ్యలో నువ్వు అది కొనద్దంటావేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు తండ్రి.
"దానికి బిగుతైతే అది తొడుక్కునేది నేను కాదేమిటి?" రోషంగా అంది రెండో పిల్ల.

****

**రోడ్డుమీద** ఒక్క బూటుతోనే నడుస్తున్న వ్యక్తిని చూసి ధర్మారావు జాలిపడ్డాడు.
"పాపం ..మీ బూట్లలో ఒకటి పోయినట్లుంది.." అన్నాడు సానుభూతిగా.
"హ్హా..హ్హా..హ్హా.. పిచ్చివాడా..పోవడం కాదు..ఒకటి దొరికింది.." అన్నాడా వ్యక్తి.

****

**కామాక్షమ్మగారు** ఆటోలో యిల్లు చేరుకున్నాక మీటర్ చూసి పర్సులోనుండి డబ్బుతియ్యబోయింది. అయితే ఓ అర్థరూపాయి తక్కువయే సరికి మళ్ళీ ఆటోలో కూలబడి
" ఓ ఫర్లాంగు దూరం వెనక్కి పోనీ నాయనా..డబ్బు తక్కువయింది.." అంది నిరాశగా.

****

**ఓ స్వామీజీ గారు** ఊళ్ళోని భక్తులతో 'దానగుణం' గురించి గంటసేపు మహత్తరమైన విషయాలు ఉపదేశించారు. ఆ తరువాత తను చెప్పింది ఎంతవరకు ఆచరిస్తారో చూద్దామని ఓ రైతుని పిలిచారు.
'చూడు నాయనా! నీకు రెండిళ్ళు ఉన్నాయనుకో! ఒక యిల్లు దానం చేయగలవా?"
"చేసేస్తానండీ.."
"నీకు రెండు కార్లున్నాయనుకో..అందులో ఒక కారు?"

"దానం చేసేస్తానండీ.."

"నీకు రెండు లక్షలున్నాయనుకో.."

"అందులో ఒక లక్ష దానం చేస్తానండీ.."

"నీకు రెండు గేదెలున్నాయనుకో.."

" ఉహుఁ..అవి మాత్రం దానం చెయ్యనండీ.."

"అదేమిటి? ఎందుకని..?"ఆశ్చర్యంగా అడిగాడు స్వామీజీ.

"మరినాకు గేదెలు నిజంగా ఉన్నాయి కదండీ.."

****

**"వ్యాపారం** విజయవంతంగా చేయాలంటే రెండు విషయాలు గుర్తెట్టుకో..మొదటి దేమిటంటే మాట తప్పకపోవడం - రెండోది తెలివితేటలతో వ్యవహరించడం.." అన్నాడు శెట్టిగారు కొడుకుకి వ్యాపారం అప్పచెబుతూ.

" ఇంతకీ మాటమీద నిలబడడం అంటే ఏమిటో తెలుసా? ఇప్పుడు ఒక ధర చెప్పి సాయంత్రం నిజంగా ధర పెరిగినా - పాతధరకే యివ్వడం.."

"మరి తెలితేటలంటే..?"

"ఎప్పుడూ అసలు ధర చెప్పకపోవడం..!"

***

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**భార్య:** పక్కింటి సుజాత ఇందాక పంచదార కోసం వచ్చినప్పుడు నన్నూ నా అందాన్నీ అంతలా మెచ్చుకుంది కదా..అది వింటుంటే మీకేమనిపించింది?

**భర్త:** అవసరంకోసం మనుషులు ఎంతకైనా దిగజారుతారు కదా - అనిపించింది.

***

**తండ్రి:** ఏమైందిరా..ఎందుకలా ఉన్నావు?

**కొడుకు:** పొద్దున నేను వీధి మలుపులో ఉన్నప్పుడు నా ముందు ఒక అమ్మాయి వెళుతోంది. అది చూసిన ఒక పోలీసు నేను ఆమె వెంటపడుతున్నాననుకుని ఇష్టమొచ్చి నట్లు తిట్టాడు.

**తండ్రి:** ఓస్..అంతే కదా! దానికే అంతబాధపడితే ఇక నేనేమనుకోవాలి..నేను చదువుకునే రోజుల్లో కూడా ఓ సారి ఇలాగే జరిగింది. కాకపోతే పోలీసుకు బదులు ఆ అమ్మాయి తండ్రి చూశాడు. అంతే! వెంటనే పురోహితుడ్ని పిలిపించాడు.

***

**జంబులింగం** పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేశాడు." హలో సార్..ఎవరో మా పెరట్లో బాంబ్ వదిలేసి వెళ్ళారు సార్.."

**పోలీస్:** ఏం ఫరవాలేదు.. ఓ రెండు రోజులు చూడండి..

**జంబులింగం:** తర్వాత..?

**పోలీసు:** ఎవరూ రాకపోతే మీరే ఉంచేసుకోండి.

***

**జంక్షన్లో** ఒక కారును ఆపాడు ట్రాఫిక్ పోలీసు. డ్రైవర్ తో "నువ్వు ఈ రోజు మందుకొట్టావా?" అని అడిగాడు.

దానికి అతడు "లేదండీ.." అన్నాడు.

"అయితే ఇందులోకి నీ శ్వాసని వదులు" అని బ్రీత్ అనలైజర్ను అతడి నోటిముందు పెట్టాడు. అది మామూలుగానే ఉంది. అందులో ఎలాంటి కదలికా లేదు.

"ఏంటీ ఇది పనిచేయడం లేదా?" అనుకుని దాన్ని తననోటి దగ్గర పెట్టుకున్నాడు పోలీస్.

వెంటనే "ఆc..ఇది పనిచేస్తోంది నువ్వు ఫైన్ కట్టు.."

***

**స్టేడియంలో** క్రికెట్‌మాచ్ జరుగుతోంది. గ్యాలరీల్లో కూర్చున్న పెద్దాయన చాలా సేపట్నుంచి తొమ్మిదేళ్ళ రామునే చూస్తున్నాడు. తల్లిదండ్రులు..కనీసం పెద్దవాళ్ళెవరూ లేకుండా ఒక్కడే మ్యాచ్ చూడ్డానికి ఎలా వచ్చాడా అని ఆలోచించసాగాడు.

ఆఖరికి ఉండబట్టలేక "ఏం బాబూ..టిక్కెట్టు చాలా ఖరీదు కదా. ఎవరు కొన్నారు?"

**కుర్రాడు:** డాడి..

**పెద్దాయన:** మరి ఆయనరేరీ?

**కుర్రాడు:** ఈ టిక్కెట్టుకోసం ఇంట్లో వెదుకుతున్నారు!

***

**జాంబవతి** తన స్నేహితురాలు సూర్యాకాంతం ఇంటికెళ్ళింది. ఇల్లంతా చూస్తూ పూజగదిలోకి అడుగుపెట్టింది. అక్కడ ఓ అరటితొక్కపై పూలూ, కుంకుమా, పసుపూ ఉండటం చూసి "ఇదేంటే..తొక్కకు పూజలు చేస్తున్నావు?" అంది ఆశ్చర్యంగా.

"దానివల్లే నాకు ఇంటి పెత్తనం వచ్చిందే."

"అదెలా?"

"దానిపై అడుగేసే కాలుజారిపడి, నడుం విరగ్గొట్టుక్కుంది మా అత్తయ్య. ఆ తరువాతే ఇంటిపెత్తనం, బీరువా తాళాలూ చేతికొచ్చాయి.." అంది అరటి తొక్కకు దండం పెడుతూ..

***




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### కొంటెప్రశ్నలు - చిలిపి జవాబులు

*పసిపాప నాలుగో వారంలో నవ్వడం ఆరంభిస్తుంది. ఎందుకని?*

అప్పటికి మీ మొహం మీద చూపు నిలపగలదు కాబట్టి

*అట్లాంటిక్ మహాసముద్రం సగందూరం దాటాలనుకుంటే ఏ ఓడ ఎక్కాలి?*

టైటానిక్

*భోజనం నిత్యం ఉచితంగా దొరకాలంటే ఏం చెయ్యాలి?*

జైలుకెళ్ళాలి

*రాజీ పడడమంటే?*

సమాధానం సరిపడేలా ప్రశ్నని మార్చుకోవడం

*టెలివిజన్ చదరంగం ఆట చూస్తున్న తనభార్యకి భర్త ఏమని సలహా ఇచ్చాడు?*

'టెన్నిస్ ఆట చూడరాదూ!? కాస్త లావైనా తగ్గుతావు!'

*నరకానికి వెళతామని తెలిసీ కోర్టుల్లో చాలామంది అబద్ధాలెందుకు చెబుతారు?*

నిజం చెబితే జైలుకు వెళ్తామన్న భయంతో!

****

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

"**అద్భుతమైన** అసలు జాతి పోలీసు కుక్క అమ్మకానికి ఉంది. ధర కేవలం వందరూపాయలు మాత్రమే! కావలసిన వారు ఈ అడ్రసుకి వందరూపాయలు పంపండి"

అన్న ప్రకటన చదివి వెంటనే ఆ అడ్రసుకి వందరూపాయలు పంపింది సూర్యాకాంతమ్మ గారు. రెండ్రోజుల తర్వాత ఓ వ్యక్తి కుక్కను తీసుకొచ్చాడు. అది రోడ్డు మీద తిరిగే ఊరకుక్క అని తెలిసిపోతూనే ఉంది.

జరిగిన మోసానికి మండిపడి "పాడు ఊరకుక్కను తీసుకొచ్చి అసలు జాతి పోలీసు కుక్కంటావా?" అంటూ కోపంగా అడిగిందామె.

"అమ్మా! మీరు ఆ కుక్కరూపం చూసి మోసపోకండి. చూడ్డానికది ఊరకుక్కలాగానే ఉంటుంది. ఎందుకో తెలుసా? అది పోలీస్ సీక్రెట్ సర్వీస్‌లో సి.ఐ.డి గా పనిచేసింది ఇంతకాలం!" అన్నాడా వ్యక్తి తడుముకోకుండా.

****

**ముగ్గురు** అందమయిన యువతులు ఓ చిన్నఊళ్ళో షికారుకి బయలుదేరారు. మధ్యలో ఓ అందమయిన కొలను కనిపించే సరికి వారికి అందులో కాసేపు సరదాగ ఈతకొట్టాలనిపించింది. సరే, బట్టలు విప్పి ఓ చెట్టుమీద పెట్టి స్విమ్మింగ్ వేర్‌తో కొలనులోకి దిగబోతుంటే చెట్టు వెనుకనుంచి ఓ వ్యక్తి బయటికి వచ్చాడు.

"చూడండి మేడమ్! ఈ కొలనులో స్నానాలు చేయకూడదు. ఈతకొట్టి కూడదు.." అన్నాడు లౌక్యంగా.

వాళ్ళకి కోపం ముంచుకొచ్చింది.

"మరా విషయం - మేము బట్టలు విప్పుతోంటే ఎందుకు చెప్పలేదు?"

"బట్టలు విప్పకూడదని నిబంధన ఏమీ లేదండి.."

****

**ఆఫ్రికాలో** మనుషుల్ని తినే తెగకు చెందినవ్యక్తి ఒకడు ఖరీదైన స్టీమర్ ఎక్కాడు. మధ్యాహ్నం భోజనాల సమయంలో డైనింగ్ రూమ్ కెళ్ళగానే స్టివార్డ్ వచ్చి " 'మెనూ' తెమ్మంటారా?" అని అడిగాడు.

"వద్దు..వద్దు.. ప్రయాణీకుల వివరాలుండే పట్టిక ఇవ్వండి చాలు.." అన్నాడతను.

****

**బయాలజీ** క్లాసులో ఉభయచరాలు గురించి లెక్చర్ ఇచ్చాక దానికి ఉదాహరణలు చెప్పమని ఒక విద్యార్థి నడిగాడు లెక్చరేశ్వరరావు.

"కప్ప - " అన్నాడు విద్యార్థి తడుముకోకుండా.

"వెరీగుడ్.ఇంకో ఉదాహరణ చెప్పు.."

"ఇంకో కప్ప.."

****

**ఓ పెద్దమనిషి** ఇన్సూరెన్స్ ఏజంట్ దగ్గరకొచ్చాడు

"ఉదాహరణకి నేను ఇవాళ మా ఆవిడ పేరున లక్షరూపాయలకు ఒక పోలసీ తీసుకున్నాననుకోండి. రేపు మా ఆవిడ

చచ్చిపోతే నాకేమి వస్తుంది?"

"యావజ్జీవం..!"

****

**మేనేజర్:** నువ్వు నిజంగా నీ మనసులో ఉన్నదున్నట్లు చెప్పు. ఒకవేళ నేను నీ స్థానంలోకి, నువ్వు నాస్థానంలోకి మారావనుకో. అప్పుడు నువ్వు చేసే మొదటి పని ఏమిటి?

ప్యూన్: ముందు ప్యూన్ ని ఉద్యోగంలోంచి పీకిపారేస్తాను సార్!

****

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

"**నా భార్య మాటాడే** మాటల్లో కేవలం పదిశాతం మాత్రమే నేను వింటున్నానట..మొన్న డాక్టర్ చెప్పాడు.."

"అబ్బ..నువ్వెంత అదృష్టవంతుడివిరా..!?"

"ఏం అదృష్టం నా బొంద! ఆ సంగతి తెలిసిందగ్గర నుండి నా భార్య పదిరెట్లు ఎక్కువ మాటాడుతోంది.."

****

"**నాలో** పరివర్తన వచ్చింది గురూ! దొంగతనలు హత్యలూ, మానభంగాలు మానేసా..!"

"మరైతే ఇప్పుడేం చేస్తున్నావ్?"

"వివిధ పత్రికలకు క్రైమ్ కథలు రాస్తున్నా.."

****

**మహారాజు:** (చప్పట్లు చరుస్తూ) ఎవరక్కడ!?

సైనికుడు: ఓ రెండడుగులు ముందుకేసి పక్కకి తిరిగి చూడండి ప్రభూ! ఎవరో తెలుస్తుంది.

****

"**రవి** చాలా తెలివైన కవిరా.."

"ఎందుకలా?"

"అతను తన కవితలని చెవిటి వాళ్ళ ముందు మాత్రమే చదువుతాడు.."

****

**ఎమ్మే** చదివిన సురేంద్రకి ఒక సూపర్ మార్కెట్‌లో ఉద్యోగం వచ్చింది.

"ఇదుగో బాబూ.. నువ్వు రోజూ ఈ సామాన్లుసర్దాలి. వారానికోసారి బూజు దులపాలి." పనిచెప్పాడు మేనేజర్.

"నేను ఎమ్మే సైకాలజీ చదివాను సార్.."

"ఓ..సారీ..నాకు ఆ విషయం తెలియదు. ఇదుగో ఇలా దులపాలి" అంటూ కర్ర తీసుకుని దులిపి చూపించాడు మేనేజర్.

****

"టీచర్..టీచర్... పొరుగువారిని ప్రేమించండి.." అని మీరే కదా చెప్పారు.."

"అవునా..అందులోనే సహజీవన సౌభాగ్యం ఉంటుంది.."

"మరి నేను మా పక్కింటి అహల్యని ప్రేమిస్తుంటే వాళ్ళ నాన్న అడ్డుపడుతున్నాడు సార్..! ఏం చెయ్యాలి..!"

****




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### తాగుబోతు నంబర్ గేమ్

**వెంగళ్రావ్** బార్ లోకి వెళ్ళి నాలుగు పెగ్గులు విస్కీ ఆర్డర్ చేశాడు. వెయిటర్ అతని వంక చిత్రంగా చూసి నాలుగు పెగ్గులు ఇచ్చాడు. 'ఒన్, టు, త్రీ, ఫోర్' అని లెక్కపెట్టుకుంటూ వాటిని వెంగళ్రావ్ తాగాక, మూడు పెగ్గులు విస్కీని మళ్ళీ ఆర్డర్ చేశాడు.

అవి వచ్చాక 'ఒన్, టు, త్రీ' అని లెక్కపెట్టుకుంటూ వాటిని తాగేశాడు.

ఆ తర్వాత రెండు పెగ్గులు విస్కీని ఆర్డర్ చేసి 'ఒన్, టు' అంటూ లెక్కపెట్టుకుంటూ ఆ విస్కీలని కూడా తాగేశాక, ఓ పెగ్ విస్కీని తీసుకురమ్మని వెయిటర్‌ని కోరాడు.

అప్పటికే మత్తు బాగా ఎక్కిన వెంగళ్రావ్ వెయిటర్ మీద చూపుని నిలపలేక నిలుపుతూ చెప్పాడు.

"ఇదెంత ష్మితమో తెలుషా? తాగేది తగ్గించే కొద్దీ మత్తెక్కుతోంది నాకు.."

****

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

"ఏరా మల్హోత్రా! నీకేదో యాక్సిడెంట్ జరిగిందట గదా?"

"అవును కారు వాడు రాంగ్ సైడ్ లో వచ్చి నా స్కూటర్ కి డాష్ ఇచ్చాడు. దాంతో నాకు 20 వేలు, మా ఆవిడకు 5 వేలు పరిహారంగా ఇవ్వాల్సి వచ్చింది వాడికి.."

"అంటే నీ భార్యక్కూడా దెబ్బలు తగిలాయా?"

"నిజం చెప్పాలంటే ముందు తగల్లేదు కానీ, ఆ కంగారులో హఠాత్తుగా నా బుర్ర పనిచేసింది. దానిక్కూడా వెంటనే దెబ్బలు తగిలేలా చేయగలిగాను.."

****

క్రొత్తగా ఫేక్టరీ యాజమాన్యం తెప్పించిన మిషన్ చూసి మండిపడ్డారు కార్మిక నాయకులు. వెంటనే యజమాని దగ్గరకు నడిచారు కోపంగా.

"ఆ మిషన్ తో మీరు పనిచేయించడం వల్ల వందమంది కార్మికులు షవల్స్‌తో మట్టిని తీసే అవకాశం పోయింది తెలుసా?" అడిగారు వాళ్ళు.

"వెయ్యి మంది స్పూన్ తో మట్టి తీసే అవకాశం కూడా పోయింది.." అన్నాడు యజమాని తాపీగా.

****

ఒక రష్యా పౌరుడు, అమెరికన్ పౌరుడూ డెమొక్రసీ గురించి చర్చించుకుంటున్నారు.

"ఇదిగో..మా అమెరికాలో మాకు ఎంత స్వేచ్ఛ ఉందో తెలుసా? మేమెవరినైనా సరే - సరాసరి ప్రెసిడెంట్ ఉండే ఇంటివరకూ వెళ్ళి ప్రెసిడెంట్ రీగన్ తెలివితక్కువ దద్దమ్మ, పెద్ద ఇడియట్ - అని అనవచ్చు ." అన్నాడు అమెరికన్ గర్వంగా.

"మాకూ అంతే స్వేఛ్ఛ ఉంది లేవయ్యా. మేము కూడా సరాసరి క్రెమ్లిన్ కెళ్ళి ప్రెసిడెంట్ ఇంటిదగ్గర నిలబడి ప్రెసిడెంట్ రీగన్ వట్టి తెలివితక్కువ దద్దమ్మ, పెద్ద ఇడియట్ అని అనవచ్చు..." అన్నాడు రష్యన్ పౌరుడు ధీమాగా.

****

ఆ షాపులో క్రొత్తగా చేరిన కుర్రాడు లక్ష్మణరవుకి గడ్డం చేస్తూ సగం అయేటప్పటికే రెండు గాట్లు పెట్టేశాడు.

"తలకి టవల్ చుట్టెయ్యమంటారా?" తన తప్పు కప్పి పుచ్చుకోవాలని అడిగాడతను.

"అక్కర్లేదు..చేత్తోనే పట్టుకెళ్ళిపోతాను.." అన్నాడు లక్ష్మణరావు..

****

జూరిచ్ లోని ఒక బాంక్ ముందు ఒక లారీ , దాని వెనుక ఒక ట్రైలర్ వచ్చి ఆగాయి.

అందులోనుంచి ఇద్దరు అరబ్ ఆయిల్ షేక్‌లు దిగి మేనేజర్ దగ్గర కొచ్చారు.

"ఏం కావాలి..?" అడిగాడు మేనేజర్ వినయంగా.

"వందకోట్లు మీ బాంక్ లో డిపాజిట్ చేయడానికొచ్చాం..." అన్నారు వాళ్ళు.

మేనేజర్ ఆశ్చర్యపోయి "సరే..సరే కూర్చోండి.." అంటూ తన సిబ్బంది సహాయంతో ఆఆ డబ్బంతా లెక్కపెట్టించసాగాడు.

కాస్సేపటి తర్వాత అతను షేక్‌ల వద్దకి తిరిగి వచ్చాడు.

"ఆ డబ్బంతా కలిపి కేవలం ఇరవై కోట్లే ఉందే?" అంటూ అడిగాడతను.

ఆ మాట వినగానే ఒక షేక్ ఇంకోడి నెత్తిమీద కొట్టాడు.

"చూశావా? నేను చెబుతూనే ఉన్నా, ఈ లారీ కాదురా, ఆ పసుపు పచ్చ లారీ తేవాలీ అని.." అన్నాడు కోపంగా.

****

**"ఏమిటలా నీరసంగా ఉన్నారివాళ?"** ఆఫీసునుంచీ బయటికొస్తూ అడిగింది సరస్వతి, సరోజినిని.

"కారణం చెప్తే నువ్వు నమ్మవ్.." అంది సరోజిని.

"ఏం ఫరవాలేదు.. చెప్పు. ఎందుకు నమ్మను?"

"వద్దు నువ్వు నమ్మవు.."

"నమ్ముతానని ప్రామిస్ చేస్తున్నాగా! చెప్పు ఏమిటి సంగతి?"

"ఇవాళ ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఆఆఫీస్ పని చేశాను.."

"ఏడ్చావ్ లే.. నేన్నమ్మను.."

****

**ఓ రావ్ గారు బెజవాడ నుంచి** పారిస్ చూడ్డానికెళ్ళారు. హఠాత్తుగా ఆఆయనో రోడ్డు మీడ నిలబడి "బాబోయ్! నా పర్సు పోయింది.." అని అరిచారు ఇంగ్లీషులో. అందరూ గుమికూడి సంగతి తెలుసుకున్నాక ఓ వ్యక్తి ఆయన భుజం మీద చేయివేసి ధైర్యం చెప్పాడు.." నువ్ చాలా అదృష్టవంతుడివనుకో! పారిస్ లో రెండింటిని ఎప్పుడూ గట్టిగా చేత్తో పట్టుకుని ఉండాలి! ఒకటి పర్సు.. రెండోది నీ భార్య! నీ భార్య ఐనా మిగిలింది..సంతోషించు.."

****

**ఓ రోజు ఓ ఎలుక** పిల్లను షికారుకి తీసుకెళ్తోంది వాళ్ళమ్మ. ఎలుక పిల్ల ఆనందంగా కేరింతలు కొడుతూ నడుస్తోంది.

కాస్త దూరం వెళ్ళే సరికి వాటికి ఒక పిల్లి ఎదురొచ్చింది హఠాత్తుగా.

"కమాన్..పెరుగెత్తుదాం పద! లేకపోతే అది మనల్ని తినేస్తుంది.." అంది వాళ్ళమ్మ.

రెండూ వేగంగా వంటింట్లోకి పరుగెత్తి తమ కలుగు దగ్గరకు చేరుకున్నాయ్. పిల్ల ఎలుక కలుగులోకి వెళ్ళిపోయింది. తల్లి ఎలుక కూడా దూరబోతుంటే అప్పటికే పిల్లి వచ్చేసి దాని వీపుమీద పంజా మీద వేసి గోళ్ళతో నొక్కి పట్టేసింది. వెంటనే ఎలుక తన గొంతు మార్చి 'భౌ..భౌ." మంటూ అరిచే సరికి

పిల్లి కంగారుపడి కుక్క వస్తుందేమోనని అక్కడి నుంచి పారిపోయింది.
ఎలుక నవ్వుకుంటూ కలుగులోకికొచ్చి తన కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న పిల్లను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది.
"చూశావా! సెకండ్ లాంగ్వేజ్ నేర్చుకోవడం వల్ల ఎంత ఉపయోగముందో! అందుకే మనం ఎప్పుడూ సెకండ్ లాంగ్వేజ్ నేర్చుకోవాలి.." అంది చిరునవ్వుతో.

****

**ఆ ఇంట్లో దెయ్యం** ఉందని పుకారు లేవడంతో ఇల్లు చాలాకాలం ఖాళీగా ఉండిపోయింది. ఎవరొకళ్ళను ఆ ఇంట్లో అద్దెకు దింపాలని ఇంటి యజమాని చేసిన ప్రయత్నాలేమీ ఫలించడం లేదు. చివరకు క్రొత్తగా ఆ ఊరికి బదిలీలో వచ్చిన రాకేష్ ఖన్నా విషయం తెలీక ఇల్లు నాలుగు వందలకు అద్దెకు మాట్లాడుకుని దిగాడు. రోజూ దెయ్యం చేసే గొడవచూసి అతనికి అనుమానం వచ్చి ఇంటి యజమానిని విషయం ఏమిటని అడిగాడు.
"ఆం..ఏదో దెయ్యం అయుంటుంది. అయినా దానితో మనకేం సంబంధం? దాని దారి దారిదే, మన దారి మనదే." అన్నాడు యజమాని.
రాకేష్ ఖన్నా మాట్లాడకుండా ఊరుకుని నెల గడిచాక అద్దె రెండు వంద్రలూపాయలే ఇచ్చాడు యజమానికి.
"అదేమిటి? నాలుగు వందలుగా మనం మాట్లాడుకున్నది?" ఆశ్చర్యంగా అన్నాడు యజమాని.
"నిజమేననుకోండి! కాని దెయ్యం నా రూమ్మేట్ గా ఉంటోంది కదా..మిగతా సగం దానినడిగి తీసుకోండి.." అన్నాడు రాకేష్ ఖన్నా దెయ్యంలా నవ్వి గాలిలో ఎగురుతూ..!

****

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"మీ ఇంట్లో** ఎలుకలు ఎక్కువగ ఉన్నాయా ఏమిటి?"
"ఎందుకలా అడిగావు?"
" మరేం లేదు..గొడుగు నిండా చిల్లులుంటేనూ..
" ఓ..అదా..!? వర్షం పడేదీ లేనిదీ తెలియాలని నేనే అలా పెట్టా.."

****

**చెరువు ఒడ్డున** ఒంటరిగా ఉందో కప్ప. బోరుకొట్టి ఆ పక్కనే చాపమీద కూర్చున్న స్వామీజీ దగ్గరకి వెళ్ళింది.
"స్వామీ.. నాకు ఒంటరితనం చాలా చిరాగ్గా ఉంది. నా భవిష్యత్తు చెబుతారా?" అని అడిగింది.
"త్వరలోనే నువ్వు..నీ గురించి అన్నీ తెలుసుకునే అమ్మాయిని కలుస్తావు" అన్నాడు స్వామీజీ.
కప్ప ఆనందానికి హద్దుల్లేకపోయింది.

ఎగిరి గంతులేసింది.

"అంటే స్వామీ..నేనో అమ్మాయిని కలుస్తానన్న మాట .."

అవునని తలూపాడు స్వామీజీ.

"ఎక్కడ స్వామీజీ..?"

"ఆ అమ్మాయి బయాలజీ క్లాసులో.."

"????"

****

**ఇంటర్వ్యూ జరుగుతోంది..**

**అధికారి:** మీకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నారా?

**రమేష్:** లేరు

**అధికారి:** ఇప్పటివరకూ మీరు ఎవరినైనా ప్రేమించారా లేదా ఎవరైనా మిమ్మల్ని ప్రేమిస్తున్నారా?

**రమేష్:** అబ్బే లేదండీ..

**అధికారి:** అంటే ముందు ఉద్యోగం తెచ్చుకుని తర్వాత ప్రేమించలనుకుంటున్నారా?

**రమేష్:** నాకు కెరీరే ముఖ్యం.. తర్వాతే ప్రేమా దోమా. అయిన అమ్మాయిల వెనక తిరగడం, కబుర్లు చెప్పడం..ఇవన్నీ నాకు చేతకావు లెండి..

**అధికారి:** సారీ మీ కీ ఉద్యోగం ఇవ్వలేం. మీకు కమ్యునికేషన్ స్కిల్స్ లేవు. మీమీద మీకు నమ్మకం కూడా లేదు. ఇప్పటి వరకూ ఒక్క అమ్మాయిని కూడా ప్రేమలో పడేయలేని వాళ్ళు మా ప్రోడక్ట్సుని ఎలా అమ్ముతారు.. యు ఆర్ రిజెక్టెడ్."

****

**"అరే అబ్బాయ్.. ఈ టివీ వాళ్ళకి నేనెలా తెలుసురా?"**

" ఏమైందే బామ్మా..?"

" ఆ టివి అమ్మాయి అయిదు నిమిషాకోసారి..మీరిప్పుడు భక్తి ఛానెల్ చూస్తున్నారు అంటోంది నాతో. నేను ఈ చానెలే చూస్తున్నట్లు ఎలా తెలిసిందోరా అబ్బీ.."

****



# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### వన్స్‌మోర్ ప్లీజ్...!

వెంగళ్రావ్ కొడుకు చదివే స్కూల్లో ఓపెన్ క్విజ్ కండక్ట్ చేస్తున్నారని తెలిసి వెంగళ్రావ్ కూడా హాజరయ్యాడు.

మొదటగా అతని కొడుక్కే అవకాశం వచ్చింది.

"పదిహేను ప్లస్ పదిహేను ఎంత?"

"తొంభై!" అనుమానంగా జవాబు చెప్పాడు వెంగళ్రావు కొడుకు.

తల అడ్డంగా వూపాడు క్విజ్ మాస్టర్.

"వాడికింకో అవకాశం ఇవ్వండి.." బ్రతిమాలాడు వెంగళ్రావు.

"సరే. అయిదు ప్లస్ అయిదు ఎంత?" ఇంకో ప్రశ్న వేశాడు ఆయన.

"పది?" మళ్ళీ అనుమానంగానే చెప్పాడు వెంగళ్రావ్ కొడుకు.

క్విజ్ మాస్టర్ నోరు విప్పకముందే

"ప్లీజ్..వాడికి ఇంకో అవకాశం ఇవ్వండి.." అని మళ్ళీ బ్రతిమాలాడు వెంగళ్రావ్.

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

ఆస్ట్రేలియన్ హాస్యనటి డానీ డేవిస్ ఓ సారి నైట్ క్లబ్ లో మాట్లాడుతూ ఇలా అంది.

"ఆస్ట్రేలియాలో రెండు ముఖ్యమైన కొరతలున్నాయి. అవి మగవాళ్ళు, మంచినీళ్ళు. మీరు కొన్ని ప్రాంతాల్లో సుమారు పదిహేనువందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తే కానీ ఓ మగాడు కనిపించడు. ఆ ఒక్కడు కూడా మరోధ్యాసే లేకుండా తీవ్రమైన గాలింపులో ఉంటాడు, మంచి నీళ్ళకోసం!"

❀❀

**ఫాక్స్ స్టూడియోలో** మ్యూజిక్ కంపోజర్ డేవిడ్ రస్కిన్ కూర్చుని ఉండగా అతని సెక్రటరీలు హడవిడిగా వచ్చారు.

"ఇప్పుడు మనం పని చేస్తున్న సినిమాకు అసలుసంగీతమే లేకుండా తీస్తున్నారట.." అన్నారు వెక్కిరింపుగా.

"అలాగా!? ఎందుకని?" అడిగాడు రస్కిన్.

"సినిమా కథ అంతా సముద్రం మధ్యలో ఒక చిన్నబోటు మీద జరుగుతుందట.మరి అలాంటి చోటుకి సంగీతం ఎక్కడినుంచి వస్తుంది?" అడ్డప్రశ్న వేశారు వాళ్ళు.

"ఓహో..అలాగయితే మీరు వెంటనే ఆల్ఫ్రెడ్ హిచ్ కాక్ దగ్గరకెళ్ళి ఆ సముద్రం మధ్యకు కెమేరా ఎక్కడినుంచి వస్తుందో అడిగిరండి. అప్పుడు సంగీతం ఎక్కడినుంచి వస్తుందో చెబుతాను.." తేలిగ్గా అన్నాడు రస్కిన్...!!

❀❀

**బెర్నార్డ్ షా ఓ సారి శ్రీమంతురాలింటికి విందుకి వెళ్ళాడు.** విందు ముగిసాక ఆవిడ సంగీత కచేరీ ఏర్పాటు చేసింది.

మధ్యలో ఆవిడ షా దగ్గర కొచ్చి "ఎలా ఉంది సంగీత కచేరీ? ఆ విద్వాంసుని గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగింది.

"ఈయనను చూస్తుంటే రాబర్ట్ బ్రూస్ జ్ఞాపకం వస్తున్నాడు.." అన్నాడు షా.

ఆమె ఆశ్చర్యపోయింది.

"అదేమిటి? రాబర్ట్ బ్రూస్ సంగీత విద్వాంసుడు కాదు కదా.. ఆయనకు అసలు సంగీతమే తెలీదు..!" అందామె ఆశ్చర్యంగా.

"ఈయన మాత్రం అంతకంటే ఎక్కువేముంది?" అన్నాడు తాపీగా షా!

❀❀

ఒక సారి ఓ సభానంతరం ఒక వ్యక్తి శ్రీశ్రీని నిలవేశాడు.
"మీరు రాతల్లో బోలెడు నీతిని బోధిస్తున్నారే! మరి మీరు నీతిగా నడుచుకుంటున్నారా?"
"చూడు నాయనా..'ఫలానా ఊరికి దారి ఇటు' అంటూ రోడ్లమీద బోర్డులుంటాయి. ఆ రోడ్డు వెంబడే మనం వెళ్తాం. అంతే కానీ ఆ బోర్డు రోడ్డు వెంబడే వెళ్ళదు కదా.." అన్నారు శ్రీశ్రీ

❀❀

బెర్నార్డ్ షా ఓ సారి తన మిత్రుడింటికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు.
మిత్రుడు కొద్దినిముషాల తర్వాత తలుపుతీస్తూ "బయట ఏదో క్రింద పడ్డ చప్పుడయింది. ఏమిటది?" అనడిగాడు.
"నా ఓవర్ కోట్ కిందపడింది.." అన్నాడు షా.
"ఓవర్ కోట్ క్రిందపడితే అంత చప్పుడు రాదే." అనుమానంగా అన్నాడు మిత్రుడు.
"మరి ఆ ఓవర్ కోట్‌లో నేనున్నాను కదయ్యా!?" విసుక్కున్నాడు షా.

❀❀

తన నాటకం ప్రదర్శించే రోజున బెర్నార్డ్ షా చర్చిల్‌కి రెండు టిక్కెట్లు పంపించాడు. ఆ టిక్కెట్లతో పాటు ఓ చిన్న ఉత్తరం కూడా వ్రాశాడు.
"నా నాటకం తిలకించేందుకుగాను మీకు రెండు టిక్కెట్లు పంపుతున్నాను. ఒకటి మీకూ, రెండోది మీ స్నేహితుడికీ. మీకు స్నేహితుడంటూ అసలుంటే.."
చర్చిల్ వెంటనే జవాబు రాసి పంపించాడు
"మీ నాటకానికి మొదటి రోజు రావడం సాధ్యపడదు. రెండో రోజు వస్తాను, అసలది రెండో రోజు ప్రదర్శించబడితే..!"

❀❀

ఒకసారి చర్చిల్ విందులో పాల్గొని, భోజనం చేయగానే చేతి రుమాలు టేబుల్ మీదనే వదిలి నోరు కడుక్కు రావడానికి వెళ్ళాడు. అతని పక్కనే ఉన్న పెద్ద మనిషి ఒకతను ఆ రుమాలు మీద త్వర త్వరగా ఓ గాడిద తల చిత్రించి గప్‌చిప్‌గా కూర్చున్నాడు. చర్చిల్ తిరిగి వస్తూనే అది చూసి " నారుమాలుతో ఎవరు ముఖం తుడుచుకున్నారో..చెప్పండి.." అన్నాడు స్పోర్టివ్‌గా.!

❀❀

బ్రిటన్ ప్రధాని చర్చిల్‌తో అతని అభిమాని ఒకరు "మీరు ఉపన్యాసం ఇవ్వడానికి వస్తే హాలులోఖాళీ ఉండనంతమంది వస్తారు. నాకెంతో ఆనందంగా ఉంటుంది.." అన్నాడు.
"అవునవును..నాకూ తెలుసు! కానీ ఉపన్యాసం కాక నన్ను ఉరితీస్తారని ప్రకటిస్తే అంతకు నాలుగు రెట్లు వస్తారని కూడా తెల్సు..!" అన్నాడు చర్చిల్.

❀❀

**ఓరోజు హాస్యనటుడు** రేలంగి తేనె అమ్మే దుకాణానికి వెళ్ళి ఆ దుకాణాదారుడు చూపించిన తేనెను చూసి "ఏమయ్యా..ఈ తేనె మంచిదేనా?" అనడిగారు.
"మంచిదేవిటి సార్! తేనెటీగల పట్టునుంచి ఈ రోజే తీసింది." అన్నాడు షాపు అతను తన మామూలు ధోరణిలో.
"అది సరేనయ్యా.. తేనెటీగలు మంచివేనా అని!?" చమత్కరించారు రేలంగి..!

❀❀

**"మీ పుస్తకాలకు పబ్లిసిటీ** ప్రారంభించదలచుకున్నాం.." అని జాబు వ్రాసిన ప్రచురణ సంస్థకు విశ్వనాథ సత్యనారాయణ గారి సమాధానం..
"మీరు నాకు వేరే పబ్లిసిటీ ఇవ్వనక్కరలేదు. ఆ పని నా శత్రువులే చేస్తున్నారు.." అని..!

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఆ బీరువాలో** ఉన్నవి మీ అబ్బాయి క్లాసు పుస్తకాలే కదా..?"
"భలే కనిపెట్టేశారే.."
"ఆఁ..ఆ పుస్తకాల మీద నున్న దుమ్ముని బట్టి చెప్పాన్లెండి..!"

❀❀

**ఇద్దరు రేడియో** అనౌన్సర్లు ప్రేమించుకుని, యధావిధిగా విడిపోదామనుకుంటున్నప్పుడు వాళ్ళమధ్య సంభాషణ..
"అనివార్య కారణాల వల్ల నిన్ను వివాహం చేసుకోలేకపోతున్నాను లలితా!"
"వాతావరణంలో మార్పు వచ్చే సూచనలేమీ లేవా శేఖర్!?"
"అంతరాయానికి చింతిస్తున్నాను లలితా.. ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం..!"

❀❀

"నా పుస్తకావిష్కరణ సభకు ఇంతమంది నా మీద అభిమానంతో రావడం చూస్తే నాకు చాలా ఆనందంగా ఉంది. నిజంగా ఇవాళ రవీంద్రభారతి మీలాంటి సభికులతో కళకళలాడిపోతోంది." అన్నాడు ఓ కవి తన కవితాసంకలనం ఆవిష్కరణ సభలో.

"మీ మీద అభిమానమా? పాడా? బయట జోరుమని వర్షం కురుస్తుంటే తలదాచుకుందామని వచ్చామంతే..." ఎవరో అరిచారు సభలోంచి.

"అంటే ప్రకృతి వైపరీత్యాలు తోడైతే కానీ నగరంలో సాహిత్య సభలు విజయవంతం కావన్న మాట ...." అన్నాడు ఆ కవి !!

❀❀

"సర్వరూ సాంబారులో ఈగ పడిందయ్యా.." ఫిర్యాదు చేశాడు కస్టమర్,

"దాన్దేముంది సార్..కూరలో బఠాణీ ఒకటి తీసి సాంబారులో పడేశారంటే దాని మానాన అది వాటర్ పోలో ఆడుకుంటుంది. మన జోలికి రాదు.." అంటూ సలహా ఇచ్చాడు సర్వర్!

❀❀

సలహాల రావు తన మిత్రుడితో ఇలా అన్నాడు

"ఎవరయినా నీకు తెలియని ఓ విషయం చెబితే నీకు బాధ కలిగిందనుకో, ఆ విషయం నీకు ఇంతకుముందే తెలుసుననుకుంటే సరిపోతుంది .."

"ఈ విషయం నాకు ఇంతకుముందే తెలుసులేవోయ్.."

❀❀

"ఏం చదువుతున్నావు బాబూ.."

"ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం.."

"ఈ ఏడైనా కాస్త జాగర్తగా చదివి పాసవ్వు నాయనా..లేకపోతే మరీ నాలుగేళ్ళుగా చదువుతున్నావా?"

❀❀

"నీ చివరికోరిక ఏమైనా ఉంటే చెప్పు.." హంతకుడిని ఎలెక్ట్రిక్ కుర్చీలో కూర్చోబెట్టి అడిగాడు పోలీస్ అధికారి.

"మీ చెయ్యి పట్టుకుని చనిపోవాలని ఉంది సార్.." అన్నాడు హంతకుడు..!

❀❀

రైల్వే సిగ్నల్ మేన్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కెళ్ళాడు జంబులింగం.

ఇంటర్వ్యూలో ఆఫీసర్

"రెండు రైళ్ళు ఒకే పట్టాల మీద ఎదురెదురు వస్తున్నాయని తెలిస్తే నువ్వేం చేస్తావు?" అని అడిగాడు.

"లీవర్ తో పట్టాలు మారుస్తా.."

"నీ దగ్గరున్న లీవర్ పనిచేయకపోతే..?"

"తర్వాత సిగ్నల్ బాక్స్ కి ఫోన్ చేస్తా.."

"అది ఎంగేజ్ వస్తుంటే..?"

"వెంటనే పక్కనే ఉన్న మా వూళ్ళోకి పరుగెత్తుతా.."

"ఎందుకు?"

"అక్కడ మా మామయ్య ఉన్నాడు. ఆయన్ని పిలవడానికి.."

"ఆయనెందుకు?"

"తను  ఎప్పటినుంచో రైలు యాక్సిడెంట్ చూడాలనుకుంటున్నాడు మరి..!"




## నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### రష్యాలో ఒకరోజు...!

ఒకప్పటి ఐరన్ కర్టెన్ రష్యాలో ముగ్గురు ప్రభుత్వాధికారులని జైల్లో పెట్టారని తెలిసి ఒక పత్రికా రిపోర్టర్ వాళ్ళని ఇంటర్వ్యూ చెయ్యడానికి వెళ్ళాడు.

"మిమ్మల్నెందుకు జైలుకి పంపించారు?" అడిగాడు మొదటి ఉద్యోగిని.

"నేను ఆఫీసుకి వచ్చేప్పటికి లేటవుతుండడంతో నన్ను జైలుకి పంపించాడు మా బాస్.." జవాబు చెప్పాడతను.

అదే ప్రశ్నని రెండో ఖైదీకి కూడా వేస్తే అతనిలా జవాబిచ్చాడు.

"నేను ఆఫీసుకి అందరికన్నా ముందు వెళ్ళబట్టి, గూఢచర్యం చేస్తున్నానన్న అనుమానం మీద జైలుకి పంపించారు నన్ను.."

మూడో వ్యక్తిని అదే ప్రశ్న అడిగితే అతనిచ్చిన సమాధానం..

"నేను ఆఫీసుకి టైమ్ కి వెళ్ళాను. నేనంత ఖచ్చితంగా రావడంతో నేను రష్యన్ వాచ్‌ని ఉపయోగించకుండా స్మగుల్డ్ ఐ వచ్చిన అమెరికన్ వాచ్‌ని వాడుతున్నానని జైలుకి పంపించారు.."!!

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**పెళ్ళై 50 సంవత్సరాలు** పూర్తి అయిన సందర్భంగా హెన్రీ ఫోర్డ్‌ని ఏ గొడవా లేకుండా హాయిగా సాగిపోతున్న అతని వైవాహిక జీవితంలోని రహస్యం ఏమిటని అడిగారు కొందరు.

''ఇందులో రహస్యమేముంది? నా కారు ఏ సూత్రం మీద విజయం సాధించిందో ఇక్కడా అదే సూత్రం..'' అన్నాడతను చిరునవ్వుతో.

''ఏమిటా సూత్రం?''

''ఒక్క మోడల్‌ని అంటి పెట్టుకుని ఉండడం..''

❀❀

**రామకృష్ణ పరమహంసను** చూడడానికి వచ్చిన ఒక యోగి తనయోగశక్తితో నీటిపై నడిచివచ్చానని గర్వంగా చెప్పాడట. రామకృష్ణుడు అదివిని ''దానికోసం అంత తపస్సు వ్యర్థం చెయ్యాలా? అర్థణా ఇస్తే పడవవాడు గంగదాటించేవాడు కదా!'' అన్నాడు.

❀❀

**ప్రెసిడెంట్ నికొలే గురించి** రుమేనియాలో ఒక కథ ప్రచారంలో ఉంది. ఒక రోజు రాత్రి ఆయన మారువేషంలో తనగురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని బయల్దేరాడు.

ఓ బార్ లో ఓ వ్యక్తిని కలుసుకుని ''ప్రెసిడెంట్ నికొలే గురించి నీ అభిప్రాయం ఏమిటి?` '' అనడిగాడు.

ఆ వ్యక్తి భయం భయంగా చుట్టూచూసి ''ఆ విషయం ఇక్కడ చెప్పలేను..'' అన్నాడు. ఇద్దరూ బార్ బయటికొచ్చారు.

''ఇప్పుడు చెప్పు..'' ప్రెసిడెంట్ అన్నాడు.

మళ్ళా చుట్టూచూసి ''ఇక్కడ కూడా కాదు..'' అన్నాడా వ్యక్తి.

ఇద్దరూ ఓ కారెక్కి ఊరు బయటికి చేరుకున్నాక ''ఇప్పుడు చెప్పు. ప్రెసిడెంట్ గురించి నువ్వేమనుకుంటున్నావో..'' అడిగాడు ఆతృతగా.

ఆ వ్యక్తి మరోసారి చుట్టూచూసి ప్రెసిడెంట్ చెవిలో రహస్యంగా చెప్పాడు.

''అతనంటే నాకు చాలా ఇష్టం..!''

❀❀

**పోలెండ్ కమ్యూనిస్ట్ నాయకుడు** ఎడ్వర్డ్ గ్లిరెక్ ఓసారి మారువేషంలో ఓ బార్ కెళ్ళి కబుర్లలో మునిగిపోయాడు.
"అది సరే గానీ కామ్రేడ్ అసలు ఈ కమ్యూనిజం కనుక్కున్నది ఎవరు? కార్మికులా? సైంటిస్ట్‌లా?" అన్నడా వ్యక్తి.
"కార్మికులే ..అనుమానమేమిటి?" అన్నాడు గ్లిరెక్.
"అవును! కరెక్ట్‌గా చెప్పారు. సైంటిస్ట్‌లు కనుక్కున్నట్టయితే తప్ప దాన్ని ముందు ఎలుకలమీద ప్రయోగించి చూసేవాళ్ళు.."

❀❀

**డిజ్రేలీ, గ్లాడ్ స్టోన్ ఇద్దరూ రాజకీయ విరోధులుగా** ఉన్నపుడు పార్లమెంట్‌లో ఎప్పుడూ వాగ్వివాదాలు జరుగుతుండేవి. ఓ రోజు బాగా వాద ప్రతివాదాలయ్యాక, ఎడ్జర్న్‌మెంట్ తరువాత కూడా గ్లాడ్ స్టోన్ శాంతించలేదు. ప్రధానమంత్రి అయిన డిజ్రేలీ మీద విరుచుకు పడ్డాడు. "సర్! మీ కెలాంటి చావు వస్తుందో తెలుసా! మీకు ఉరి అయినా పడుతుంది, లేదా, సుఖరోగాలతో అయినా ప్రాణం పోతుంది."
డిజ్రేలీ కళ్ళజోడు సరిజేసుకుని నెమ్మదిగా జవాబిచ్చాడు.
"అది దేనిమీద ఆధారపడి ఉందంటే - నేను మీ రాజకీయ సిద్ధాంతాన్ని కౌగలించుకుంటే ఉరిశిక్షతో చచ్చిపోతాను. మీ భార్యను కౌగలించుకుంటే సుఖరోగాలతో చచ్చిపోతాను.."

❀❀

**"మన ఫేక్టరీలో ఎంతమంది పనిచేస్తారోయ్..?"** కొత్తగా వచ్చిన మేనేజరు శెక్రటరీని అడిగాడు.
"ప్రతి ఇరవై మందికి ఒక్కడే పనిచేస్తాడండీ.." చెప్పి నిద్రపోయాడు శెక్రటరీ.!

❀❀

**చెస్టర్‌స్టన్ అనే ఆంగ్లరచయిత** ఒకరోజు బెర్నార్డ్ షాని కలుసుకున్నారు. చెస్టర్‌స్టన్ లావుపాటి మనిషి. బెర్నార్డ్ షా అందుకు విరుద్ధంగా ఉంటారు. బెర్నార్డ్ షా ఆకారాన్ని గురించి ఆట పట్టించాలనిపించింది చెస్టర్‌స్టన్ కి .
"మిమ్మల్ని చూస్తే చాలు మన దేశమంతా కరువుకాటకాలతో నిండిపోయిందనుకుంటారు అందరూ!" అన్నాడు బెర్నార్డ్ షాతో.
షా నవ్వేసి "నిజమే అయితే మీ ఆకారం చూస్తే ఆ కరువు కాటకాలు ఎందుకు ఏర్పడ్డాయో వెంటనే తెలిసిపోతుంది వారికి.." అన్నాడు సీరియస్‌గా.

❀❀

**హైజాకర్ పైలట్ వెనుకే** నిలబడి అతని మెడమీద పిస్టల్ ఉంచాడు.
"వెంటనే విమానం పారిస్ తీసుకెళ్ళు.."

"ఏడ్చినట్లుంది..మన విమానం వెళ్ళేది అసలు పారిస్ కేగా!"
"వచ్చా(నా నాయనా..పొరబాటున ఇంకో ప్లేనెక్కినట్టున్నాను..!!"

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ఓ డాక్టర్ పేషెంట్‌తో** "నీకొచ్చిన రోగం ఏమిటో అంతుబట్టడం లేదోయ్..దీనికి కారణం బహుశా మత్తుపదార్థాలు సేవించడం అనుకుంటా.."
అందుకా పేషెంట్ "సర్లెండి..డాక్టర్ గారూ... మీరు మామూలు స్థితిలో ఉన్నప్పుడే వచ్చి చూపించుకుంటాలేండి.." అని వెళ్ళిపోయాడు.

❀❀

**"అవును రోజూ ఆఫీసునుంచీ రోజూ లేటుగా వస్తున్నారెందుకండీ.."**
"లక్షా తొంభై కారణాలుంటాయ్..అవన్నీ నీకు చెప్పాలా?"
"అవన్నీ అవసరం లేదండీ.. రెండు, మూడు కారణాలు చెప్పండి చాలు..!"

❀❀

**"నన్ను ప్రేమించే వ్యక్తి ఎవరినైనా ధైర్యంగా ఎదిరించగలడు తెలుసా?"**
"మరైతే నిన్నెందుకు పెళ్ళి చేసుకోలేదు?"
"అదే మరి..నన్నూ ఎదిరించాడు..!!"

❀❀

**పెళ్ళి చూపుల్లో అబ్బాయి, అమ్మాయిని అడిగాడు.**
"చూడండి..మీరు ఏమీ అనుకోకపోతే ఒక ప్రశ్న అడుగుతాను. ఇంతకుముందు మీరు ఎవరినైనా ప్రేమించారా?"
"ఊఁ..హు.."
"మిమ్మల్ని ఎవరైనా..?"
"అబ్బే అస్సలు లేదు.."
"అలా ఐతే మీరు నాకు నచ్చడం లేదు.."

"అదేమిటి?"

"అంటే మీకెవరూ నచ్చరని, మీరు ఎవ్వరికీ నచ్చరని తెలిసిపోతోంది.."

"పట్టపగలే దొంగతనం చెయ్యడానికి ఎంత ధైర్యం నీకు?" జడ్జి అడిగారు.

"ఏం చెయ్యమంటారు సార్..రాత్రి పూట నిద్ర ఆపుకోలేకపోతున్నాను.."

దొంగ తాపీగా చెప్పాడు.

ఒకావిడ పత్రికాఫీసుకి ఫోన్ చేసి

"నాకు డెలివరీలో నలుగురు పుట్టారు. దీన్ని సెన్సేషనల్ న్యూస్‌గా వేస్తారా? ఫోటోలు కూడా పంపిస్తాను.." అనడిగింది.

"మళ్ళీ రిపీట్ చెయ్యగలరా మేడమ్.." టెలిఫోన్ లైన్ సరిగా లేని కారణంగా అడిగాడు పత్రికా విలేఖరి.

"అబ్బే ఇప్పుడే కుదరదు... ఇంకో సంవత్సరం పడుతుంది.." నిర్మొహమాటంగా చెప్పి ఫోన్ పెట్టేసిందావిడ.

ఓ మంత్రిగారి జేబులోంచి బంగారుపెన్ను పోయింది. అనుమానం మీద వాళ్ళింట్లోని నలుగురు పనివాళ్ళను పోలీసులు అరెస్టు చేశారు. తెల్లారి పోలీస్ స్టేషన్‌కు మంత్రి ఫోన్ చేశారు. "నమస్తే సార్..చెప్పండి.. నేను ఎస్పైని మాట్లాడుతున్నాను.."

"పోరబాటు జరిగిందయ్యా..ఆ పెన్ను మంచం కింద దొరికిందిలే కానీ పాపం వాళ్ళను వదిలి పెట్టు.. "

"కుదరదు సార్,,"

"ఎందుకని?"

" ఈ దొంగతనం చేస్నట్టు వాళ్ళు ఒప్పుకున్నారు..!"

"ఇంకా ఆ మొద్దు నిద్ర ఏమిటి? త్వరగా లే.. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. చదువుకోవూ?" తండ్రి అన్నాడు కొడుకుని నిద్రలేపుతూ.

"లేస్తాలే..ఉండు నాన్నా..రాత్రి రెండు గంటలవరకూచదువుకున్నాను.." పుత్రరత్నం జవాబు..

" అబ్బద్ధాలు చెప్పకు. రాత్రి పదింటికే కరెంటు పోయింది.."

"చూశారా నాన్నా..నేను ఎంత ఏకాగ్రతతో చదువుకున్నానో..అస్సలు కరెంటు పోయిన విషయం కూడా గమనించనే లేదు..!"

❀❀

**"రాజూ నాకు పెళ్ళైంది.. నేను రాసిన ఉత్తరాలు,** నా ఫోటోలు నీ దగ్గర ఉన్నవి వెంటనే పంపించు. మా వారికి తెలిస్తే బాగుండదు.." అని ఉత్తరం రాసింది కళ్యాణి.

దానికి సమాధానంగా రాజు దగ్గరనుంచి పెద్ద కవరు వచ్చింది. దాంట్లో ఫోటోలతో బాటు ఓ కాగితం మీద ఇలా రాశాడు రాజు.

"నీ ముఖం ఎలా ఉంటుందో కూడా నాకు గుర్తు లేదు. నేను పంపించే కవర్లో చాలా ఫోటోలు ఉన్నాయి. వాటిలో నీ ఫోటోలు ఏమయినా ఉంటే తీసుకుని మిగిలినవి తిరిగి పంపించు. దీంట్లో రిటర్న్ కవర్ కూడా పెడుతున్నాను.."

❀❀




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### ఎక్కడి నుంచి ఎక్కడి దాకా..!?

ఓ రోజు వెంగళ్రావ్ ప్రైమ్ మినిస్టర్‌తో  ఎయిర్ ఇండియాలో న్యూయార్క్‌కి ప్రయాణిస్తున్నాడు. అతని టిక్కెట్ ఎకానమీ క్లాసు ఐనా ఫస్ట్‌క్లాస్ విభాగంలో ముందు వరుసలో కూర్చున్నాడు. ఎయిర్ హోస్టెస్ వచ్చి అతన్ని వెనక్కి వెళ్ళమని చెప్పింది.

"నా పేరు వెంగళ్రావ్..నేను పి.ఎమ్ తో పాటు జర్నలిస్టుగా ప్రయాణిస్తున్నాను.."

ఎయిర్ హోస్టెస్ వెళ్ళి కో-పైలెట్ కి కంప్లెయింట్ ఇచ్చింది .

అతను వచ్చి వెంగళ్రావ్‌ని వెనక సీట్లోకి వెళ్ళమని చెప్పాడు. ..మళ్ళీ అదే మాట చెప్పి సీటుమారడానికి నిరాకరించాడు. అతన్ని బలవంతంగా లేపడం ఇష్టం లేక కో-పైలెట్ వెళ్ళి పైలెట్ తో ఈ సమస్య గురించి చెప్పాడు. పైలెట్ కొద్ది క్షణాలు ఆలోచించి వచ్చి వెంగళ్రావ్ చెవిలో ఏదో చెప్పాడు. అది వినగానే, తలవూపి లేచి వెంగళ్రావ్ వెనుక తన సీట్లో కూర్చున్నాడు.

ఎయిర్ హోస్టెస్, కో పైలెట్‌లు ఇద్దరూ ఆశ్చర్యపోయి పైలెట్‌ని అడిగారు.

"మీరతని చెవిలో ఏం చెప్పారు?" అని.

"మరేం లేదు ముందు వరుసలోని ఫస్ట్‌క్లాస్ సీట్లు పాకిస్తాన్‌కి , ఎకానమీ క్లాసు న్యూయార్క్‌కి వెళుతున్నాయని చెప్పాను..అంతే!"

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ముందు నడుస్తున్న** వరదరాజుల్ని సదాశివరావు వెనుకనుంచి వచ్చి లాగి వీపుమీద ఒక్కటి చరిచాడు.

"ఏరా బ్రహ్మానందం..దగ్గరకొచ్చేవరకూ గుర్తుపట్టనేలేదు, బాగా చిక్కిపోయావ్, పొడుగయ్యావ్, క్రాఫ్ మార్చావ్..కొంచెం ఎర్రబడ్డావ్.."అన్నాడు సదాశివరావ్ మరో దెబ్బవేస్తూ.

"చూడండి ..మీరెవరో నాకు తెలీదు. నా పేరు బ్రహ్మానందం కూడా కాదు. వరదరాజులు.." అన్నాడు వరదరాజులు కోపంగా!

"ఓర్నీ, నీ పేరు కూడా మార్చుకున్నావన్నమాట.." అన్నాడు ఇంకో దెబ్బవేస్తూ సదాశివరావు.

❀❀

**ఆ ఇంట్లో అద్దెకు** దిగిన రాకేష్ రోషన్ తెల్లారగానే ఇంటిఓనర్ దగ్గరకు వచ్చాడు

"ఏమిటయ్యా ఇది? రాత్రంతా ఆ ఇంట్లో రెండు ఎలుకలు ఒకటే ఫైటింగ్..మా నిద్రంతా నాశనం అయిపోయింది..."

"చాల్చాల్లే..నువ్విచ్చే ఏడొందల అద్దెకు ఎలుకలు కాకపోతే కోడిపుంజుల ఫైటింగ్ ఏర్పాటు చేయమంటావా? వెళ్ళెళ్ళు.."

❀❀

**హైదరాబాదులో** ఓ బిజీ రోడ్డు మీద మామూలుగానే ఓ వ్యక్తిని ఆపాడు ఒకడు.

"ఏమిటి?" అడిగాడా వ్యక్తి.

"డబ్బూ, తిండీ బట్టా ఏమీ లేని బీదవాడికి సాయం చేయండి సార్.." అడిగాడతను.

"నిజంగానే ఏమీ లేదా?"

"నిజంగానే ఏమీ లేదుసార్.. ఒక్క కత్తి తప్ప.."

❀❀

**"ఏం బ్రదర్..నువ్వూ** వెంకట్రావ్ కలిసి బిజినెస్ పెట్టారంట గదా?నువ్వెంత పెట్టుబడి పెట్టావు?"

"వెంకట్రావు పెట్టుబడి పెట్టాడు..నేను నా అనుభవాన్ని ఇస్తున్నాను.."

"ఓహో.. అంటే ఇది ఫిఫ్టీ..ఫిఫ్టీ అన్నమాట.."

"అవును.. ఆర్నెల్ల తర్వాత ఆ పెట్టుబడి నాకొస్తుంది..నా అనుభవం వెంకట్రావ్ కొస్తుంది.."

❀❀

"హలో బ్రదరూ.ఓ సిగిరెట్ ఉంటే ఇవ్వు.."
"అదేంటి? నువ్వు సిగిరెట్లు మానేశానన్నావ్ కదా..?"
"మానేశాను గానీ ఇంకా మొదటి స్టేజ్ లోనే ఉన్నాను.."
"మొదటి స్టేజ్ అంటే?"
"సొంతడబ్బులతో కొనడం మానేశాను.."

❀❀

మన్మోహన్ సింగ్, ఒక ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో అడుగుపెట్టాడు.
"మీ కంపెనీ క్లెయిమ్స్ తొందరగా పరిష్కరిస్తుందా?"
"భలే వారే.. మా కంపెనీ ఐదో అంతస్తులో ఉంది కదా? క్రిందటి వారం ఇదే భవనం పన్నెండో అంతస్తు మీదనుంచి ఒక వర్కర్ క్రిందపడుతూ మా అయిదో అంతస్తు చేరుకునే సరికి కిటికీలోంచి పాలసీ తాలూకు చెక్ అతనికి అందించేశాం.."

❀❀

ఫేక్టరీలో పెద్ద ప్రేలుడు సంభవించింది.
అందరూ పరుగెత్తుకొచ్చారు.
"ఎలా జరిగిందిది?" అడిగాడు మేనేజర్ అక్కడున్న వర్కర్ ని.
"మరేం లేదండీ..డ్యూటీ ఇంజినీర్ ఫుల్గా ఉన్నాడు. బాయిలర్ ఖాళీగా ఉందంతే.."

❀❀

రాజకీయ నాయకుడు ఉపన్యాసం దంచేస్తున్నాడు.
"నాక్కావలసిందేమిటంటే నా ప్రియతమ భారతదేశంలో లాంగ్ రిఫార్మ్స్! అలాగే నాక్కావలసింది ఎడ్యుకేషనల్ రిఫారమ్, నాక్కావలసింది ఎకనామికల్ రిఫార్మ్..వీటన్నిటికంటే ముఖ్యంగా నాక్కావలసిందేమిటో తెలుసా?"
"క్లోరోఫారమ్.."!! జనంలోంచి అరిచాడొకడు.

❀❀

మిలటరీలో చేరిన కొత్తవాళ్ళకు ఓ బ్రిగేడియర్ ఉపన్యాసం దంచుతున్నాడు.
"ఆర్మీలో ఎన్నో విభాగాలున్నాయ్. మీ అర్హతలను బట్టి మీరే ఫీల్డ్ కావాలంటే ఆ ఫీల్డ్లో కెళ్ళవచ్చు. కంప్యూటర్ ఫీల్డ్, ట్రాన్స్పోర్ట్ ఫీల్డ్, కమ్యునికేషన్ ఫీల్డ్, రీసెర్చి అండ్ డిజైన్ ఫీల్డ్.."
"కానీ అసలైన ఫీల్డ్ సంగతి చెప్పడం మరిచిపోయారు.." వెనుకనుంచి ఎవరో అరిచారు.
"ఏమిటది?"
"బాటిల్ ఫీల్డ్!!" ❀❀

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"అంత దుర్మార్గుడైన భర్తకి విడాకులు ఇవ్వాల్సిందే!"** ముక్తకంఠంతో తీర్మానించారు మహిళా మండలి సభులంతా సూర్యాకాంతం కుటుంబం విషయంలో..

సూర్యాకాంతం గురించి పూర్తిగా తెలిసిన అధ్యక్షురాలు మాత్రం "నువ్వు విడాకులివ్వకు..నీతో కాపురం చెయ్యడమే అతనికి మనం వేస్తున్న శిక్ష!" అని సలహా ఇచ్చింది.

**"నేను ఇప్పటివరకూ** వ్రాసిన నవలలన్నీ ఒక ఎత్తు .ఇప్పుడు రాసిన నవల ఒక్కటీ ఒక ఎత్తు.."

"అంత బాగా రాశావా?"

"అవును నా పాత నవలలన్నీ కలిపితే పాతిక కేజీలుంటే ఈ ఒక్క నవలా పాతిక కేజీలు వచ్చింది.."

**"మీ కథలంటే** నేను పడి ఛస్తాను.."

"నేను రాసిన వందకథలూ చదివారా?"

"ఒక్కటి కూడా వదలకుండా చదివా.."

"మైగాడ్..మీరలా అంటుంటే నాకు మతిపోతోంది.."

"ఎందుకు?"

"ఎందుకంటారేమిటి? వందసార్లు చచ్చిన వాళ్ళు ఎదురైతే మతిపోదూ?"

**"పోస్టు డబ్బాలో** ఉత్తరం వేస్తుంటే వేలి ఉంగరం పడిపోయిందన్నావ్. ఎలా తీశావ్?"

"చాలా సేపు ప్రయత్నించాను.. చేతికి దొరకలేదు.."

"మరేం చేశావ్ చివరికి?"

"ఓ కాగితం మీద నాఇంటి అడ్రసు రాసి , ఉంగరం ఆ అడ్రసుకి అందచేయమని రాసి డబ్బాలో పడేసి వచ్చేశాను.."

**"ఈ మాత్రల్ని** సోమ, బుధ, శుక్రవారాల్లో వాడమన్నారు. వాడాను.కానీ ఏమీ తగ్గలేదు డాక్టర్ గారూ.."

"అయితే మందులు సరిగ్గా వాడలేదేమో" సందేహపడ్డాడు డాక్టర్.

"సరిగానే వాడను సార్..కానీ జ్వరం మంగళ, గురువారాల్లో వస్తోంది..దానికేం చెయ్యాలో తెలీడం లేదు.." అయోమయరావ్ అనుమానం వెలిబుచ్చాడు.

**భార్య:** పక్క పోర్షన్ లో కొత్తగా వచ్చిన అన్నయ్య గారు సెక్రటేరియట్ లో పనిచేస్తారట. ఆ వదినగారు చెప్పారు.

**భర్త:** అప్పుడే వరుసలు కలిపేశావన్నమాట..?"

**భార్య:** మీకిష్టం లేదంటే చెప్పండి..అలా పిలవను..

**భర్త:** అప్పుడే ఎలా చెప్పను? నేనింకా ఆవిడని చూడందే?

**ఒక కెమిస్ట్రీ క్లాసులో**

"మనం ఒక ఇనుప వస్తువును ఒక రాత్రి వర్షంలో పెడితే ఏ అవుతుంది?"

"తుప్పు పడుతుంది టీచర్.."

"మరి బంగారం వస్తువును పెడితే?"

"మాయం అవుతుంది టీచర్,,"

ఓ సేల్స్‌మేన్ ప్రశ్నలు అడుగుతున్నాడు. దానికి ఆ ఇంట్లో ఉన్నతని జవాబులు..

"మీరు వాడే టూత్ పేస్ట్?"

"శ్యామ్స్"

"మీరు వాడె బ్లేడ్?"

"శ్యామ్స్.."

"మీరు వాడే బనియన్?"

"శ్యామ్స్.."

"ఇదేమిటీ శ్యామ్స్ అనేది కొత్త కంపెనీయా? నేనెప్పుడూ వినలేదే?"

"శ్యామ్ అనేది నా రూమ్‌మేట్ పేరు.."

"**ఏయ్..ఆటో**..చార్మినార్ కి ఎంత తీసుకుంటావ్?"

"క్షమించండి మేడమ్...నాకు చార్మినార్ అమ్మే ఉద్దేశం ఇప్పుడే లేదు..."

"**అవును** బాబాయ్ గారిని మెంటల్ ఆసుపత్రిలో జాయిన్ చేశారట కదా!? ఇప్పుడు ఎలా ఉంది?"

"కాస్త నయమే తల్లీ..మొదట్లో ప్రధాన మంత్రిని అనే వారు..ఇప్పుడు ముఖ్యమంత్రిని నేనే అంటున్నారు.."




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### పండిత పుత్రుడు

ఒకటో క్లాసులో చేరిన విద్యార్థులకి టీచర్ ఒకట్లు నేర్పుతుంటే రాజుకి అవన్నీ వచ్చని గుర్తించి అడిగింది టీచర్.

"ఇవన్నీ నీకిప్పుడే ఎలా వచ్చు?"

"మా డాడీ నేర్పించారు.." చెప్పాడు రాజు.

"గుడ్.! త్రీ తర్వాత ఏమొస్తుంది?"

"ఫోర్.."

"సెవెన్ తర్వాత?"

"ఎయిట్"

"వెరీగుడ్..టెన్ తర్వాత..?" అడిగింది టీచర్.

"జాకీ..తర్వాత క్వీన్..ఆ తర్వాత కింగ్.." ఏమాత్రం తడబడకుండా చెప్పాడు రాజు.!

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**ఓ ప్రధానమంత్రి గారికి** దేశంలోని చిరాకులతో మనసు పాడై పోయింది. వెంటనే ఆయన చెంచాలు ఆయన మనసు రిపేర్ చెయ్యడానికి ఓ హాస్యగాడిని పిలిపించారు.
అతను రావడంతోనే జోకులు చెప్పడం ప్రారంభించాడు కానీ ప్రధానమంత్రికి చిరాకు మరింత ఎక్కువైంది.
"ఏమిటోయ్ ఈ పాతజోకులు..లేటెస్ట్ జోక్స్‌కొన్ని చెప్పు.."
"లేటెస్ట్ జోక్స్ చెప్పే వాళ్ళంతా జోకర్స్ సార్.. వాళ్ళంతా మీ కేబినెట్ లోనే ఉన్నరిప్పుడు..!"

❀❀

**"అబ్బ! ఆ గుడికి ఎంతమంది జనం** వచ్చేశారో చూశారా? మనూరి వాళ్ళకు ఈ మధ్య బాగా భక్తి పెరిగిపోయిందనుకో..శుభసూచకం.."
"ఆ నాశ్రాద్ధం..భక్తీకాదు..పాడు కాదు..గుళ్ళో బాంబ్ పెట్టారని ఎవరో చెప్పారట!"

❀❀

**ఫుట్‌బాల్ రిఫరీ** తన భార్యను కూడా మేచ్ చూడ్డానికి తీసుకెళ్ళాడు. మధ్యమధ్యలో ఎవరో "ఏయ్..ఆపరా నీ బోడి అంపైరింగ్..చేతకాని వెధవ.." అంటూ అరవటం వినిపించే సరికి అతను సిగ్గుపడిపోయి సగం ఆట అయ్యాక భార్యను పిలిచాడు.
"ఇంక నువ్వింటికి వెళ్ళిపో.." అన్నాడామెతో.
"ఎందుకు?"
"ఎవరో నా గురించి అసహ్యంగా కేకలేస్తున్నారు. అవన్నీ నువ్ వినడం బావుండదు.."
"బాగుంది సంబడం.. ఇందాకట్నుంచి అరిచేది నేనే.."!

❀❀

**సిబ్బంది సంఖ్య** తగ్గించడానికి హెడ్డాఫీస్ నుండి ఓ అధికారి వచ్చి స్టడీ ప్రారంభించాడు.
"నువ్వేం పనిచేస్తావ్?"
ఓ క్లర్క్‌ని అడిగాడు."
"ఏమీ చేయను.."

అతను ఇంకో గుమాస్తా దగ్గరకెళ్ళాడు.

"నువ్వేం పని చేస్తావ్?"

"నేనూ ఏమీ చేయను.."

"అయితే ఆ పని ఇద్దరు చేయటం ఎందుకు? ఒక పోస్ట్ సరెండర్ చేసేస్తాను.." అన్నాడతను కసిగా!

❀❀

హాస్పిటల్లో కొద్ది నిమిషాల్లో చనిపోబోతున్న ఒక వ్యాపార భాగస్వామి పార్టనర్‌తో మాట్లాడుతున్నాడు.

వ్యాపారంలో భాగస్వామి: ఒరేరాజూ..నన్ను మనస్ఫూర్తిగా క్షమించాననరా..

రాజు: ఎందుకు?

వ్యా.భా.: మన వ్యాపారంలో నీకు తెలీకుండా పదిలక్షలు కొట్టేశాను. మనంతయారు చేసే వస్తువుల ఫార్ములా మన శత్రువుల కంపెనీకి అమ్మేశాను. నీకూ మీ ఆవిడకీ మధ్య పుల్లలు పెట్టి ఇద్దరూ కొట్టుకుని విడిపోయేలా చేశాను..

రాజు: ఏం ఫర్లేదులే..వర్రీ అవకు. నీకు విషం ఇచ్చింది నేనే..!

❀❀

ఇద్దరు రిక్షా తొక్కేవాళ్ళు హఠాత్తుగా ఎలక్షన్లో గెలిచి మినిష్టర్ లయిపోయారు. మినిష్టరవగానే ఇద్దరూ లంచాలు తీసుకుని అప్పటికప్పుడు వెనుక ఇంజన్లు అమర్చిన ఫారిన్ కార్లు కొనుక్కున్నారు. ఓసారి వాళ్ళలో ఒకడు కార్లో ఎక్కడికో వెళుతుంటే హఠాత్తుగా కారు ఆగిపోయింది. వెంటనే ఏమీ తెలీకపోయినా దిగివెళ్ళి బోనెట్ ఎత్తి చూశాడు.

లోపల ఇంజన్ కనిపించలేదు.

అప్పుడే వెనుక వస్తున్న మరో మినిష్టర్ కారాపి సంగతేమిటని అడిగాడు.

"నీ యవ్వ ..ఈ ఫారినోళ్ళు చూశావా? మనల్నెంత ఎదవల్ని చేశారో..నా కారుకి ఇంజనే లేదసలు.." అన్నాడా మినిష్టర్.

"పోనీలే నా కారు డిక్కీలో ఒక ఇంజను ఎక్స్‌ట్రా ఉంది తీసుకో.." అన్నాడు రెండో మినిష్టర్.

❀❀

ఓ హోమ్ మినిష్టర్ గారబ్బాయికి పోలీస్ ఆఫీసరవ్వాలని బుద్ధిపుట్టి పరీక్షకు హాజరయ్యాడు.

సరే మినిష్టర్ గారబ్బాయి కదా అని ఏమీ రాయకపోయినా పరీక్ష పాస్ చేసేశారు. ఇంటర్వ్యూలో కూడా చాలా

తేలిక ప్రశ్నలడిగి పాస్ చేసెయ్యాలని ఆదేశాలు వచ్చాయ్ వాళ్ళకి.

"మహాత్మా గాంధీని ఎవరు హత్యచేశారు?" అడిగాడు ఇంటర్వ్యూ అధికారి.

మినిష్టర్ గారబ్బాయి ఒక నిమిషం ఆలోచించి "రేపు చెప్తాను" అన్నాడు.

సరేనన్నారు వాళ్ళు. ఇంటికి చేరుకోగానే మినిష్టర్ గారు ఆప్యాయంగా "ఏరా చిన్నీ సెలక్టయినట్టేనా?"

"అయినట్లే నాన్నా..అప్పుడే నాకో హత్యకేసు కూడా అప్పజెప్పారు..పరిశోధించమని!"

❀❀

**గడ్డం** పెంచుకుని, మాసిన బట్టలతో ఉన్న ఓ వ్యక్తి రోడ్డుమీద నడుస్తూ తనలో తనే గట్టిగా మాట్లాడుకోసాగాడు.

"ఛీ..ఛీ.. చూడ్డానికే అసహ్యం.. పీక పిసికెయ్యాలన్నంత ద్వేషగా వుంది. వెధవ రాస్కెల్స్ అందరూ స్వార్థ పరులే. పక్షపాతంగల దొంగవెధవలు.మోసం చేసే నాయాళ్ళు, అబద్ధాలకోర్లు..ఛీఛీ..బుద్ధిలేని గాడిదలు అసహ్యం కలుగుతోంది. ఆలోచిస్తేనే ద్వేషంతో మండి పోతున్నాను.."

అతనలా మాట్లాడుతుండగానే ఓ పోలీస్ వచ్చి అతని భుజం తట్టాడు.

"ఏయ్..మిస్టర్..మన ప్రభుత్వాన్ని అవమానపరుస్తున్నందుకు నిన్ను అరెస్టు చేస్తున్నాను.." అన్నాడతను.

"అదేమిటండీ..నేను ప్రభుత్వం అన్నమాట ఎక్కడా ఎత్తలేదే." ఆశ్చర్యంగా అన్నాడావ్యక్తి.

" ఆ మాట అనలేదని నాకు తెలుసులేవయ్యా.. కానీ ఖచ్చితంగా నువ్వు మన ప్రభుత్వాన్నే వర్ణిస్తున్నావ్.."

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ఫిలాసఫీ క్లాసులో** "దేవుడున్నాడా లేడా?" అనే అంశం మీద చర్చ జరుగుతోంది.

"మీరెప్పుడైనా దేవుడ్ని చూశారా?" ప్రొఫెసర్ అడిగాడు స్టూడెంట్స్‌ని.

"లేదు.."

"దేవుడ్ని తాకారా?"

"లేదు.."

"దీన్ని బట్టి దేవుడు లేడని అందరం నమ్మాలి.." ముగించాడు ప్రొఫెసర్.

"మీ మెదడును మేం ఎప్పుడూ చూడలేదు..అంటే మీకు మెదడ్ లేనట్టేగా సార్.." ఠక్కున లేచి అడిగాడు ఒక స్టూడెంట్.

"సెల్ ఫోన్‌కి, భార్యకీ ఉన్న ఒక పోలిక చెప్పుకో చూద్దాం.."
"ఊం.. తెలీడం లేదు..నువ్వే చెప్పు.."
"ఏరి కోరి ఒకటి కొంటే , అంతకన్నా తక్కువధరకు, అంతకన్నా మంచిది మార్కెట్లో కనిపించి ఊరిస్తుంది.."

**రాజకీయ నాయకులంతా** కలిసి ఓ బస్సులో గ్రామీణ ప్రాంతాల పర్యటనకు బయలుదేరారు. ఓ కుగ్రామానికి సమీపంలో బస్సు ఘోరప్రమాదానికి గురై బోల్తాపడింది. సమీప గ్రామస్థులు వచ్చి రాజకీయ నాయకుల్నందర్నీ సమాధి చేశారు.
సంగతి తెలిసి ఎంక్వయిరీ కోసం పోలీసులు ఆ గ్రామానికి వచ్చారు.
"ప్రమాదంలో అందరూ మరణించారా?" గ్రామస్థుల్ని అడిగాడు పోలీసు ఉన్నతాధికారి.
"అవునండీ.." ఒకేసారు చెప్పారు గ్రామస్థులు.
"ప్రమాదం జరిగిన తర్వాత కనీసం ఒక్కరూ మాట్లాడలేదా?"
"మాట్లాడకేమండీ..సమాధి చెయ్యబోయే ముందు వారిలో చాలా మంది..మేము చనిపోలేదు మొర్రో అని అరిచారు.."
"మరైతే వారినీ ఎందుకుసమాధి చేశారు.?"
"రాజకీయ నాయకులు ఎప్పుడూ అబద్ధాలే చెబుతారట కదా..ఇప్పుడు మాత్రం నిజమెందుకు చెబుతార్లే అనుకుని అందర్నీ ఒకేసారి సమాధి చేసేశాం.." మూకుమ్మడిగా చెప్పారు గ్రామస్థులు.

**"నీకసలు బుద్ధుందా?** నాకు కళ్ళు సరిగా కనిపించడంలేదని పొద్దున మీ అమ్మకు చెబుతున్నావ్.. నాకు అన్నీ సరిగానే కనిపిస్తున్నాయ్. ఇంకో సారి ఇలా చెప్పావంటే చెంప పగలగొడతా.."
"అయ్యో..నేను మీ అత్తగార్ని బాబూ.. అమ్మాయి వంట గదిలో ఉంది.!"

**పరాంకుశరావుకు** ప్రమోషన్ వచ్చింది. డిగ్రీకాలేజీలో లెక్చరర్ అయ్యాడు. మొదటిరోజు క్లాసులో అడుగుపెట్టాడు.

"డియర్ స్టూడెంట్స్.. నేనే మీ కొత్త ఇంగ్లీషు లెక్చరర్ని. సబ్జెక్టులో మీకు ఎప్పుడు ఏ సందేహం వచ్చినా నిస్సందేహంగా నన్ను అడగండి. వయసులో నేను మీకు తండ్రిలాంటి వాణ్ణి కాబట్టి మీ వ్యక్తిగత సమస్యలు కూడా నాతో చెప్పుకోవచ్చు.." అని కళ్ళద్దాలు తీసి టేబుల్ మీద పెట్టాడు.

"డాడీ.. సినిమాకెళ్దామంటే స్కూటర్ పాడై పోయింది మీ స్కూటర్ ఇవ్వరా?" వెనుక బెంచీలోంచి అడిగాడో తుంటరి.

❀❀

**పరాంకుశం,** ప్రమీల ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. కానీ రెండేళ్ళకే వాళ్ళిద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి.

"నేనీ బాధ భరించలేను.. ఆత్మహత్య చేసుకుంటా.." అన్నాడు పరాంకుశం .

"మీరెందుకు.. నేనే చేసుకుంటాను.. మీకంటే నేనే ఎక్కువ బాధ అనుభవిస్తున్నాను..." ఇంకా కోపంగా అంది ప్రమీల.

"సరే.. నీ యిష్టప్రకారమే కానీ.." అనేసి ఇంచక్కా బయటికి వెళ్ళిపోయాడు పరాంకుశం.

❀❀




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### డియర్..డాడీ..!

ఓ కాలేజీ విద్యార్థి తన తండ్రికి హాస్టల్ నుంచి ఇలా లెటర్ రాశాడు:

*డియర్ డాడీ,*

ప్రతిసారీ ఉత్తరంలో డబ్బు పంపమని మీకు రాయడం నాకెంతో చిన్నతనంగా ఉంది. మీ సంపాదన ఎంతో నాకు తెలుసు కాబట్టి నాకు ఇంకో వెయ్యిరూపాయలు పంపమని అడగడం తప్పడం లేదు. ఇందుకు నేనా దేముడ్ని క్షమాపణ వేడుకుంటున్నాను. వెంటనే డబ్బు పంపు..

*నీ కొడుకు – విశ్వనాథ్*

పి.ఎస్. ఇది రాసి పోస్టుచేశాక పోస్ట్‌మేన్‌ని అడిగి తీసుకుని దాన్ని కాల్చేద్దామనుకున్నాను. కాని అప్పటికే ఆలస్యం అయిపోయింది.

కొన్ని రోజుల తర్వాత తండ్రినుంచి వచ్చిన ఉత్తరంలో ఇలా ఉంది.

*డియర్ సన్,*

దేముడు నా మొర ఆలకించాడు.

వెయ్యిరూపాయలు పంపమని నువ్వు రాసిన లెటర్ నాకు అందలేదు.

ఉంటాను.

*నీ – డాడీ.*

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

ప్రేమ సన్నివేశం షూటింగ్ జరుగుతోంది. కొత్త హీరో, హీరోయిన్‌ని కౌగలించుకోడానికి భయపడుతున్నాడు. రెండు టేక్ లైనా దర్శకుడికి తృప్తి కలగలేదు.

"ఏమిటయ్యా ఆడపిల్లని వాటేసుకోవడం తెలీదా? ఇంతకు ముందెప్పుడూ ఏ ఆడపిల్లనీ కౌగలించుకోలేదా?"

"చాలా మందిని కౌగలించుకున్నాను సార్! కానీ ఎప్పుడూ ఇలా పాటపాడుతూ కౌగలించుకోలేదు మరి!" అన్నాడు కుర్రహీరో!

❀❀

**ఓ సుప్రసిద్ధ తెలుగునటుడు** ఒక గొప్ప పండితుడిని కలుసుకుని

"నా నటనకు తెలుగు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారనుకోండి! అయితే ఒక్క అనుమానం పీడిస్తోంది నన్ను.." అన్నాడు ఒక గంట సుత్తికొట్టాక.

"ఏమిటది?" అడిగాడు పండితుడు.

"నేను ఈ రంగం నుంచి నిష్క్రమించాక కూడా తెలుగు ప్రజలు నను ఇంతగా ఆదరిస్తారంటారా?" అడిగాడతను.

"ఇంతకంటె ఎక్కువగా ఆదరిస్తారు.." అన్నాడా పండితుడు చిరునవ్వుతో!

❀❀

**బోనులో ఉన్న** సినీనటిని ఓ సారి పరీక్షగా చూసి "నీ వయసెంత?" అనడిగారు జడ్జిగారు.

ఆమె జవాబు చెప్పేలోగానే మళ్ళీ ఠక్కున తనే అన్నారు..

"చూడమ్మా! నువ్వు అన్ని విషయాలూ నిజాలే చెబుతానని ఇంతకు ముందే ప్రమాణం చేసి వున్నావు! కనుక ఆ విషయం దృష్టిలో ఉంచుకుని జవాబు చెప్పు.."

ఆ యువతి ఓ క్షణం ఆలోచించి "ఇరవై రెండేళ్ళు పైన కొద్ది నెలలు.." అంది.

"కొద్ది నెలలంటే ఎన్ని?" అనుమానంగా అడిగాడు జడ్జి.

"నూట పధ్నాలుగు..!" అందామె తడుముకోకుండా!

❀❀

**ఒకప్పటి ప్రఖ్యాత సినీనటుడు** ఓ రోజు కాళేశ్వర్రావు మార్కెట్ దగ్గర నడిచిపోతుంటే ఒకావిడ ఎదురైంది.

"హలో! నేను గుర్తున్నానా? పదేళ్ళక్రిందట మిమ్మల్ని పెళ్ళాడమని మీరు నన్నడిగారు?" పలకరించిందావిడ.

"అలాగా!?" ఆశ్చర్యపోతూ అన్నడా నటుడు "మరి మనం పెళ్ళాడామా?"

❀❀

**ఓ ప్రముఖ సినిమా నటుడు** హైదారాబాదులో పొరబాటున వన్ వే ట్రాఫిక్ రోడ్ లో ఎదురు వెళ్తూ కనిపించాడు పోలీసుకి. వెంటనే కారు ఆపి చలాన్ రాయబోయి అతనిని చూసి ఆనందంగా పలకరించాడు.

"మీరు మా ఆవిడకు  అభిమాన నటులు సార్! మీ సినిమా వస్తే చాలు! మా ఆవిడ ఆ సినిమా మొదటిరోజు మొదటి షోకి వెళ్ళాల్సిందే! "

"అలాగా! అయితే నేనిప్పుడు రాంగ్ వే లో వస్తున్నందుకు కేసు పెట్టవు కదూ!?" అడిగాడు నటుడు.

"ఎందుకు పెట్టను!? మీరు అరిచి గీ పెట్టినా వదలను! మా ఆవిడ రెండు రోజుల్నుంచీ నాతో హోరాహోరీ పోట్లాడి వాళ్ళింటికెళ్ళి పోయింది. దానికేమాత్రం సంతోషం కలిగించే పనిచేయడం నాకిష్టం లేదు!"

**డైరెక్టరు:** అబ్బ! నవల చాలా అద్భుతంగా రాశావోయ్! అందులో మంచి సంఘటనలున్నాయ్, కొత్తదనం ఉంది. ఒరిజినాలిటీ ఉంది. దేనికీ కాపీ కాదు..నిజజీవితానికి దగ్గరగా ఉంది..

**కొత్తరచయిత:** అయితే ఇది సినిమాకి తీసుకుంటారా?

**డైరెక్టర్:** అబ్బే! ఇలాంటివి సినిమాకు పనికిరావు!

**బీదదనంతో** చాలా కాలం మద్రాసులో నానా అవస్థలు పడి, చివరకు ఓ సినిమా తీశాడు కబీరుదాసు. ఆ సినిమా రిలీజై టిక్కెట్లు దొరకనంత  రష్‌గా ఆడుతోంది. కొద్దిరోజులు పోయాక ఎప్పుడూ పల్లెటూరుని వదిలి బయటకు రాని తల్లిని పట్నం తీసుకొచ్చి తన సినిమా చూపించాడతను. సినిమా అంతా చూశాక

"ఈ సినిమాకేనా - వారానికి పది లక్షలు లాభం వస్తోందంటున్నావ్?" అంటూ అడిగిందామె!

"అవునమ్మా!" గర్వంగా అన్నాడతను.

"సరే కానీ ఎప్పుడో రోజు వాళ్ళకి తెలివితేటలబ్బితే ..గొడవేమీ రాదుకదా!" అనుమానంగా అందామె!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

"**నువ్వు తెచ్చే అరకోడి మాంసం కోసం ఎంతసేపు కూర్చోవాలయ్యా?**"

"ఎవరైనా వచ్చి మరో అరకోడికి ఆర్డర్ ఇచ్చే వరకూ కూర్చోవాల్సిందే మీ ఒక్కళ్ళకోసం కోడిని సగమెలా చంపుతాం చెప్పండి.."

"రసంలో చచ్చిన ఈగ వుందేమిటయ్యా" ఫిర్యాదు చేశాడు కస్టమర్.
"చాలా రోజుల తర్వాత రసం వెచ్చబెట్టాం సర్..పాపం చచ్చిపోయి ఎంతో టైమ్ అయి ఉండదు. తీస్తానుండండి..లాగించేద్దురుగాని.."

❀❀

తన గర్ల్ ఫ్రెండ్‌తో కలిసి రెస్టారెంట్‌కి వెళ్ళాడు ఆనంద్. కాఫీ ఆర్డర్ ఇచ్చాడు. వెయిటర్ కాఫీ తెచ్చి ఇచ్చి వెళ్ళాడు. కాఫీలో ఉన్న పురుగును చూసి
"వెయిటర్ ఈ పురుగుని తీసెయ్.." అని కేకేసి చెప్పింది గర్ల్ ఫ్రెండ్
"అలాగేనమ్మా. వుండండి..వస్తున్నా.." అంటూ కోపంగా వచ్చి పక్కనే ఉన్న ఆనంద్‌ని బయటకు విసిరేశాడు వెయిటర్.

❀❀

ఒకమ్మాయి నదిలో పడి మునిగిపోతూ "రక్షించండి..రక్షించండి." అంటూ అరిచింది.
"నీ అరుపులు వినబడకపోయినా, పైకెత్తిన నీ చేతులు కనిపించాయి కాబట్టి సరిపోయింది. లేకపోతే చచ్చిపోయే దానివి. మొత్తానికి లాస్ట్ మినిట్‌లో భలే ఐడియా వచ్చిందమ్మా నీకు..!?" అన్నాడొకాయన ఆమెను ఒడ్డుకు తీసుకువచ్చిన తర్వాత
"ఐడియానా పాడా!? చేతులకి పెట్టుకున్న గోరింటాకు పాడై పోతుందని ఎత్తానంతే."అందా అమ్మాయి తన చేతులు చూసుకుని మురిసిపోతూ..

❀❀

"మీరింకొక అమ్మాయితో తిరుగుతున్నారని తెలిసింది..నిజం చెప్పండి లేకపోతే ఉరిపోసుకుని ఛస్తాను.."
"ఇదెక్కడి గొడవే బాబూ..నేను రెగ్యులర్‌గా మెయిన్ టెయిన్ చేసే పంకజాన్నే భరించలేక ఛస్తుంటే..ఇంకొక అమ్మాయా? నీకెవరో అబద్ధం చెప్పారు కాంతం! నువ్వు నమ్మకు.."

❀❀

"ఇద్దరు రాజకీయ నాయకులు ఒకచోట కలుసుకున్నారు.
"మీ గురించి చాలా విన్నాను." అన్నాడు మొదటి రాజకీయ నాయకుడు ఎంతో భక్తిభావంతో...
"వినుండొచ్చు.. కానీ మీరు నిరూపించలేరు.." అన్నాడు రెండో రాజకీయనాయకుడు రొటీన్‌గా ఉండే అనుమాన భయంతో..!

❀❀

సినిమా మంచి సస్పెన్స్‌గా సాగుతోంది. హీరో తల్లిదండ్రులకూ హీరోయిన్‌కూ మధ్య గొడవ జరుగుతోంది. ప్రేక్షకులంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు. గుండుసూది కింద పడేస్తే వినిపించేంత నిశ్శబ్దంగా ఉంది థియేటర్.

ఇంతలో హీరో, హీరోయిన్‌ని కోపంగా ఏదో అన్నాడు.

ఆమె ఏడుస్తూ పక్కకెళ్ళిపోయింది.

ఇంతలో ప్రేక్షకుల్లో ఒక పిల్లాడు వాళ్ళమ్మ వైపు తిరిగి గట్టిగా అడిగాడు. "నువ్వు డాడీని కొట్టినట్టు ఆ ఆంటీ అంకుల్‌ని ఎందుకు కొట్టలేదు మమ్మీ..?"

**రాజు:** కొబ్బరి చెట్టు ఎక్కితే ఇంజినీరింగ్ కాలేజీ అమ్మాయిలు కనిపిస్తున్నారు.

**రాణి:** అక్కడ్నుంచి రెండు చేతులు వదిలెయ్. మెడికల్ కాలేజీ అమ్మాయిలు కూడా కనిపిస్తారు..

**డాక్టర్:** నీకో గుడ్ న్యూస్.. నీ పేరు చరిత్రలో నిలిచిపోతుంది.

**పేషెంట్:** నా రోగం నయమవుతుందంటారా?

**డాక్టర్:** నీకొచ్చిన వ్యాధి చాలా అరుదైనది. 1930లో అమెరికాకు చెందిన స్టీవెన్ పాల్‌కు వచ్చింది. ఇన్నాళ్ళకు మళ్ళా నీకా అవకాశం వచ్చింది. స్టీవెన్ లా నీ పేరు కూడా వైద్య శాస్త్రంలో నిలిచిపోతుంది. మరో విషయం, ఈ వ్యాధి సోకిన వ్యక్తి 72 గంటల్లో మరణిస్తాడు..!"




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### హార్ట్ ఎటాక్..!

**కారు కొన్నాక భార్యకి కూడా కారు డ్రైవింగ్ నేర్పించాడా భర్త.** ఓరోజు కారులో వెళుతుంటే అనిపించింది భర్తకి 'నాకే కనక హార్ట్ ఎటాక్ వస్తే, నా భార్యకి ఏం చెప్పాలో తెలియాలి కదా' అని.

దాంతో మర్నాడు కారులో డ్రైవర్ పక్కన సీటులో కూర్చుని భార్యకి చెప్పాడు

"నాకు హార్ట్ ఎటాక్ వచ్చి ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్నానుకో..నువ్వే డ్రైవ్ చెయ్యి.."

ఆ రాత్రి హాల్లో కూర్చుని టి.వి. చూస్తున్న భర్తనుంచి రిమోట్ లాక్కుని టి.వి ఆర్పి చెప్పింది భార్య

"వంటగదిలోకి వెళ్ళి ఈ పూట వంట మీరే చెయ్యండి. నాకు హార్ట్ ఎటాక్ వచ్చి రెస్ట్ తీసుకుంటున్నాననుకోండి.."

తనకొక్కడికే వండుకుని ఆ భర్త గంటన్నర తర్వాత భోజనం తెచ్చుకుని భోజనం తెచ్చుకుని తినసాగాడు.

"నాకేది?" అడిగింది భార్య.

"బతికే ఉన్నావా? హార్ట్ ఎటాక్‌తో నీవు పోయావనుకుని నీకు వండనేలేదు.." చెప్పాడా భర్త నవ్వుతూ.

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

ఓ కుర్రాడు ఓ ముసలాయనతో

"మీ జేబులోంచి ఈ పదిరూపాయలు రోడ్డుమీద పడిపోయిందండీ..నేను చూసి తీసుకొచ్చాను.."

"చాలా సంతోషం నాయనా! నువ్వెంతోవృద్ధిలోకి వస్తావు. కానీ పది - రూపాయినోట్లున్నాయేమిటి? నేను పోగొట్టుకున్నది పదిరూపాయల కాగితం కదా..?"

"నిజమేననుకోండి. కిందటిసారి పదిరూపాయల కాగితం దొరికినప్పుడు - ఆపెద్దమనిషి దగ్గర నాకు బహుమతిగా ఇవ్వడానికి చిల్లర లేకపోయింది.."

❀❀

**జగజ్జననీ ఫోటో స్టూడియో** యజమాని సీతాపతీ, వాళ్ళ బాబిగాడూ నడిచి షికారుకెళుతున్నారు. వాళ్ళ కెదురుగా కారునలుపు రూపంతో ఒక మనిషి ఎదురయ్యాడు.

"డాడీ! డాడీ! అదుగో నెగిటివ్ వస్తోంది..!" అన్నాడు బాబిగాడు.

❀❀

**తండ్రి కొడుకుని దగ్గర కూర్చోబెట్టుకుని** గంటన్నర సేపు ఎన్నో సలహాలిచ్చాడు. చివరకు ఆవిలించడం చూసి "ఇంతకూ నేను చెప్పిందంతా అర్థమయిందా?" అనడిగాడు నెమ్మదిగా.

"ఆఁ! చక్కగా అర్థమయింది.నేనన్నీ మంచిపనులే చేసి ఫస్ట్‌గా చదువుకుంటుంటే - దాన్నేమో వంశపారంపర్యంగా వస్తోన్న బుద్ధులంటారు. అలాకాక అన్నీ చెడ్డపనులు చేస్తుంటే అది కేవలం నా తప్పే అవుతుంది.."

❀❀

**కె.జి క్లాసులో కూర్చున్న** కిరణ్‌గాడి ముక్కు వెంబడి ఒకటే ధారగా చీమిడి కారుతోంది. అదిచూసి టీచర్ వాడి దగ్గరగా వచ్చి "నీదగ్గర చేతిరుమాలు ఉందా కిరణ్?" అనడిగింది.

"ఉంది టీచర్..కానీ అది నేను తప్ప ఇంకెవ్వరూ ఉపయోగించకూడదని మా అమ్మ చెప్పింది.." అన్నాడు కిరణ్

❀❀

**తల్లి:** "నేను మా పిల్లవాడిని పంపి ఒక కిలో బెల్లం ఇమ్మంటే నువ్వు అరకిలో ఎందుకు పంపించావ్?"

**దుకాణం అబ్బాయి:** నేను ఖచ్చితంగానే ఇచ్చానమ్మా. మీరు మీ అబ్బాయిని ఓ సారి తూకం వేస్తే తేలిగ్గా తెలిసిపోతుంది - ఆ అరకిలో ఏమయిందీను!

❀❀

**రమణారావ్** తన ఆరేళ్ళ కొడుకుని సర్కస్‌కి తీసుకెళ్ళాడు. అమ్మాయి వైర్ మీద నడుస్తున్నప్పుడు "చూశావా? ఆ అమ్మాయి సన్నని వైరుమీద ఎలా నడుస్తోందో?" అన్నాడు కొడుకు చెవిలో ఆశ్చర్యం నటిస్తూ.

"ఓష్! వైరుందా? నేనింకా ఆ అమ్మాయి గాలిలో నడుస్తోందేమో అనుకున్నాను..: అన్నాడు వాడు నిరాశగా.

❀❀

**ఓ పెద్దమనిషి** తన స్నేహితుడింటికి వచ్చి, బయట వసారాలో ఆరేళ్ళ కుర్రాడు ఓ చెక్కముక్క తాడుకట్టి లాగుతూ ఆడుకోవడం చూశాడు.

"నీ కారు చాలా బాగుంది బాబూ.!" అన్నాడు నవ్వుతూ.

"కారు కాదోయ్ పిచ్చి మొఖమా! ఇది చెక్కముక్క.." అన్నాడా కుర్రాడు.

❀❀

**"ఇదిగో** మీ కుర్రాడిని కొంచెం అదుపులో పెట్టుకోండి. నేను మా ఇంటిముందు మొక్కలకు నీళ్ళు పోస్తుంటే రాయి విసిరాడు."

"రాయి మీకు తగిలిందా?"

"ఊహుఁ! కొంచెంలో తప్పిపోయింది.."

"అలాగయితే అది మా కుర్రాడు విసిరింది కాదు..!"

❀❀

**ఓ ఇంజినీరింగ్ కాలేజీలో** తమ అబ్బాయిని జాయిన్ చెయ్యాలనుకున్నారు శంభులింగం దంపతులు. అన్నిచోట్లా వా కబు చేసినా, కాలేజీ వాచ్ మేన్ ను కూడా ఓ సారి అడుగుదామని వెళ్ళారు. "ఈ కాలేజీ బాగుంటుందా?"

"ఎందుకు బాగోదు సార్..నేను ఇక్కడే ఇంజినీరింగ్ చేశాను. ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాను.. జాబ్ గ్యారంటీ.." చెప్పాడు వాచ్మేన్.

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**" బయట ఒకటే వర్షం..** ఈ రాత్రికి మా ఇంట్లోనే ఉండు." ఇంటికి వెళ్ళడానికి బయలుదేరిన చిదంబరంతో అన్నాడు స్నేహితుడు.

చిదంబరం వెంటనే తలుపు తీసుకుని బయటకు వెళ్ళాడు. ఓ అరగంట గడిచాక తడిసి ముద్దయి చేతిలో ఒక బ్యాగుతో వచ్చాడు.

"ఇక్కడే ఉండమంటే వినకుండా వెళ్ళావెందుకు, చేతిలో బ్యాగేంటి?"

"రాత్రికి ఉండమన్నావ్గా. అందుకే బట్టలు తీసుకొచ్చా..." చెప్పాడు చిదంబరం.

❀❀

**శంకరప్ప** కొండ ఎక్కి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు.

ఇంతలో ఓ వ్యక్తి "ఎందుకయ్యా చావాలనుకుంటున్నావ్?" అని అడిగాడు.

"ఏం చేయమంటారు! మా ఆవిడ నా స్నేహితుడితో వెళ్ళిపోయింది. మంచి మిత్రుడ్ని కోల్పోయాక నేను బతికి ఏం

ప్రయోజనం!?"

❀❀

**పల్లెటూరు** పొలాన్ని చూడడానికి సిటీనుంచి అభినవ్ వచ్చాడు. అక్కడ తిరుగుతూ ఓ సారి వాచ్ వైపు చూసుకున్నాడు. వాచి పనిచేయడంలేదని గమనించి, టైమెంత యిందని పక్కనే ఉన్న రైతుని అడిగాడు.

"ఉండండి బాబూ.. ఇప్పుడే చెబుతాను.." అని ఒక గునపాన్ని నేలలో దించి , దాని నీడను చూసి టైము రెండున్నర అని చెప్పాడు.

రైతు తెలివితేటలకు ఆశ్చర్యపోయిన అభినవ్ అన్నాడు..

"నా వాచీ నువ్వు తీసుకుని నీ గునపం నాకివ్వవా?" అని.!

❀❀

**చిదంబరం** ఉదయన్నే లేచి తయారయ్యేసరికి ఆఫీసు టైము దాటిపోయింది. చాలా గాబరాగా బట్టలు వేసుకున్నాడు. షర్టు వేసుకుంటూ ఉన్నట్టుండి వంగిపోయాడు. ఎంతలేద్దామన్నా వీలుకాలేదు. చిదంబరం భార్య వెంఠనే 108 కి ఫోన్ చేసింది. చిదంబరం వ్యానులో డాక్టర్ దగ్గరకు వెళ్ళాడు.

కొంతసేపటికి చిదంబరం నిటారుగా నిల్చున్నాడు.

"హమ్మయ్య ..బతికాను డాక్టర్..ఇంతకీ ఏమైంది?" అడిగాడు చిదంబరం.

"ఏమీ లేదు.. పేంటు బటన్ చొక్కాకు పెట్టారు.."

❀❀

**కొందరు** భక్తులు రాత్రిపూట గుడిలో ప్రార్థన చేసుకుంటున్నారు. ఇంతలో గుడి బయట దెయ్యంలాంటి ఓ ఆకారం కనబడింది. భయంతో అక్కడున్న వాళ్ళందరూ పరుగెత్తారు. 70 ఏళ్ళున్న ఓ ముసలాయన మాత్రం తనకేం పట్టనట్టు దేవుడినే చూస్తూ కూర్చున్నాడు. అది చూసి ఆశ్చర్యపోయిన ఆ ఆకారం అతని దగ్గరకొచ్చి

"నీకు దెయ్యాలంటే భయం లేదా?" అని అడిగింది.

"మొదట్లో ఉండేది.. 48 ఏళ్ళుగా అలాంటి దానితోనే కాపురం చేస్తున్నాగా.. ఇంకా నాకు భయం ఏమిటి?"

❀❀




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### హార్మోనియం బాబు..

నాగార్జున యూనివర్సిటీకి హాస్టల్ రావడంతో శోభన్‌బాబు నరుకుళ్ళపాడు నుంచి హాస్టల్‌కి వెళ్ళాడు. నెల తర్వాత అతని తల్లి శోభన్‌ని చూడ్డానికి హాస్టల్‌కి వచ్చింది.

"నీ రూమ్మేట్స్ ఎలా ఉన్నారు?" ప్రశ్నించిందావిడ.

"అమ్మా! వాళ్ళిద్దరు వుట్టి పిచ్చివాళ్ళు. ఒకడు తన తలని ప్రతిరోజూ గోడకేసి గంటసేపు కొట్టుకుంటాడు. ఇంకొకడు గట్టిగా అరుస్తుంటాడు.."

"అలాగా! మరి నువ్వు వాళ్ళనేమీ అనవా?" అడిగింది తల్లి.

"ఊహుఁ.. నేనసలు వాళ్ళని పట్టించుకోనే పట్టించుకోను. నాపాటికి నేను హార్మోనియం వాయించుకుంటూంటాను.." చెప్పాడు శోభన్‌బాబు..!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ఓ లావుపాటావిడ** పన్నెండేళ్ళ కుర్రాడిని ఎత్తుకుని చిన్నపిల్లల నర్సరీ స్కూలుకి తీసుకెళ్ళింది.
"ఏం కావాలి?" అనడిగింది ప్రిన్సిపాల్ ఆశ్చర్యంగా ఆ కుర్రాడి వంకచూస్తూ..
"మా అబ్బాయిని నర్సరీలో చేర్చుకుంటారేమోననీ..."
"ఇంత పెద్దాడినా? అడ్డగాడిదలాగున్నాడు.. అయితే వీడిని అలా ఇంకా చంకనేసుకుని తిరగడానికి బుద్ధుండఖ్ఖర్లే!?" అంటూ కోప్పడింది ప్రిన్సిపాల్.
"బుద్ధుంది..కానీ చంక దింపుతే కత్తి తీసుకుని పొడుస్తానంటున్నాడు!" అందామె భయంగా..!

❀❀

**మునిసిపల్ స్టేడియంలో** జరుగుతున్న ఫుట్‌బాల్ మేచ్ పరమబోరుగా ఉంది. పెళ్ళాం పిల్లలతో సహా ఆ మేచ్ చూడ్డానికెళ్ళిన శంకరరావుకి కోపం ముంచుకొచ్చింది.
"ఆహాహా.. ఆ సెంటర్ ఫార్వార్డ్ ఆట చూడండో సారి, ఇప్పటికి ఎనిమిదిసార్లు అవకాశం వచ్చినా గోల్ చేయలేకపోయాడు. వాడి బదులు ఇంకెవరున్నా ఈ పాటికి ఆట అయిపోయుండేది. ఇలాంటి చేతకాని వెధవని ఎందుకాడనిస్తున్నారో?" అన్నాడు స్వగతంగా.
"ఎందుకో తెలుసా నాన్నా? ఆ బాల్ వాడి సొంతదయిఉంటుంది..." అన్నాడు బాబి గాడు తనకు తెలిసిపోయిందన్నట్లుగా.

❀❀

**చిన్నిగాడు వాచిపోయిన** కన్నుతో స్కూలునుంచి ఇల్లు చేరుకున్నాడు.
"అదిగో..బళ్ళో మళ్ళీ పోట్లాడావ్ కదూ! ఎవరితోనయినా కొట్లాట వచ్చినప్పుడు ఒకటి నుంచి పదివరకూ అంకెలు లెక్కపెట్టాలని నేను చెప్పలేదూ?" కోపంగా అంది వాళ్ళమ్మ.
"నేను లెక్కపెడుతూనే వున్నాను మమ్మీ! కానీ శీను వాళ్ళమ్మ అయిదే లెక్క పెట్టమందట.."

❀❀

**రమణ సర్కస్** కెళ్ళొచ్చి తన స్నేహితులందరి ముందూ గొప్పలు చెబుతున్నాడు. "ఒకతను ఏం చేశాడో తెలుసా? సైకిల్ ఎక్కి ముందు నడుస్తున్న ఇద్దరి మీదికి దూకి, సైకిల్ వాళ్ళిద్దరి మధ్యనుంచి వెళ్ళిపోయాక

వాళ్ళు అతన్ని సైకిల్ వైపు విసిరేస్తే, కిందపడకుండా సైకిల్ వెనుక కారేజీ మీద పడి, పెడల్స్ చేత్తో పట్టుకుని, కాళ్ళతో హేండిల్ నొక్కిపట్టి అప్పుడు సీటు మీదెక్కి నడుపుతాడు.."

"ఓశ్.. ఇంతేనా? ఈ పని నేను సైకిల్ నేర్చుకునే మొదటిరోజునే చేశాను.." తేలిగ్గా అన్నాడు రాము.

❀❀

**పిల్లల అల్లరి భరించలేని ఒకావిడ** సలహా కోసం పక్కింటావిడ దగ్గరకెళ్ళింది.

"వీళ్ళ అల్లరి వదిలించుకోవాలంటే - వాళ్ళనెప్పుడూ బయటే ఆడుకోమనాలి. ఇంట్లోకి రానీకూడదు..." అందావిడ.

"ఒకవేళ వర్షాలొస్తే?"

"వాళ్ళకు గొడుగు లివ్వాలి.." తడుముకోకుండా అందామె.

❀❀

**ఓ చిన్నకుర్రాడు** రేడియో మీద మోజుతో ఓ ట్రాన్సిస్టర్ దొంగతనం చేశాడు. వెంటనే అతనిని పోలీసులు పట్టుకుని జైల్ రూమ్‌లో వేశారు. ఆ గదిలో ఉన్న పెద్ద దొంగ అతనిని చూసి

" ఏరా తమ్ముడు ఏం చేశావ్?" అనడిగాడు ఆప్యాయంగా.

"ట్రాన్సిస్టర్ కాజేశాను.."అన్నాడు కుర్రాడు.

"పిచ్చి సన్నాసీ..చేసేదేదో పెద్ద ఎత్తున చెయ్యాల్రా..ఈసారి బేంక్ దోపిడీ చేసెయ్.."

"ఎలా? మా స్కూలు అయ్యేప్పటికి బాంక్ కూడా మూసేస్తారు కదా..!?"

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"మీరు** గొడవచేస్తే పాఠం ఆపేస్తాను..' కోపంగా అన్నారు మాస్టారు.

"మీరు పాఠం ఆపేస్తే ఏ గొడవా ఉండదు.." పరిష్కారం చూపాడు ఓ ఆకతాయి.

❀❀

"ఈ లెక్క చెయ్యడానికి మీ నాన్నగారు సాయం చేశారా మున్నీ?" అడిగింది టీచర్.
"లేదు టీచర్...నా అంతట నేనే తప్పుచేశాను.." అమాయకంగా చెప్పింది మున్నీ.

❀❀

నానీగాడి అల్లరి భరించలేక విసిగెత్తిపోయి వాళ్ళ నాన్నకు వాడి గురించి ఫిర్యాదు చేస్తూ ఓ చీటీ వ్రాసి పంపేరు టీచర్. ఆ చీటీని చదివిన వాళ్ళనాన్న "నానీ..ఇలారా..అసలు ఏంటి యిదంతా? నీకు చదువు చెప్పడం తనవల్ల కావడంలేదని ఫిర్యాదు చేశారు మీ టీచర్.." గట్టిగా కోప్పడ్డాడు.
"నేను ముందే చెప్పానుగా డాడీ... ఆ టీచర్‌కి అసలేమీ రాదని.." తేలిగ్గా కొట్టి పారేశాడు నానీ..

❀❀

"బుద్ధుడు మోక్షం పొందింది ఎక్కడ్రా?" అడిగేరు టీచర్.
"ఆ మాత్రం తెలీదా టీచర్. హుస్సేన్ సాగర్ లోనే కదా.." ఠక్కున వచ్చింది సమాధానం.

❀❀

"మా టీచర్ నన్ను యింకా అర్థమయ్యేలా వ్రాయమంటోంది. " చెప్పింది చిట్టి.
"అయితే అలానే వ్రాయొచ్చు కదా..అలవాటు చేసుకుంటే నువ్వే రాయగలుగుతావ్.." అంది తల్లి.
"నువ్వు చెప్పింది బాగానే ఉంది కానీ..నేను అర్థమయ్యేలా వ్రాశాననుకో అందులో తప్పులు తెలిసిపోవూ.." ఆరిందలా చెప్పింది ఆరేళ్ళ చిట్టి.

❀❀

సైన్సు పాఠం చెబుతూ రకరకాల యంత్రాల గురించి పిల్లలకు వివరిస్తోంది టీచర్. వాళ్ళు చూసిన అద్భుతమైన యంత్రాలు ఏమైనా ఉంటే వాటి పేర్లు చెప్పమని అడిగిందా టీచర్.
- విమానాలు..టీవీలు..రోబోలు..- అంటూ చెప్పారు కొంతమంది పిల్లలు.
ఓ చిన్నపిల్ల లేచి .."కోడి..కోడి.." అని అరిచింది.
"కోడి యంత్రమెలా ఔతుంది?" అడిగింది టీచర్.
"మనం తిని పారేసే చెత్తా చెదారం అంతా తిని, తిరిగి మనకు తాజా గుడ్లు యిచ్చే కోడిలాంటి యంత్రం మరొక్కటి లేదు కదండీ..!?"

❀❀

**ఇంగ్లీషు భాష నేర్పే కోచింగ్** సెంటర్ దగ్గర సైను బోర్డులో ఇలా రాసి ఉంది..
"ఇఫ్ యు ఆర్ వీక్ ఇన్ ఇంగ్లీష్.. వుయ్ విల్ ఇంప్రూవ్ యువర్ వీక్నెస్.. "

❀❀

"**హిమాలయాలు** ఎక్కడున్నాయిరా?"
"తెలీదండీ.."
"తెలీదా? బెంచి ఎక్కు..బెంచి ఎక్కు.. వెధవ అప్పటికి గానీ తెలీదు నీకు.."
"బెంచి ఎక్కినా కనపడ్డం లేదు సార్.."

❀❀




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## మాట్లాడే గడియారం.

పార్టీ అయ్యాక తన కొత్త అపార్ట్‌మెంట్‌ని ఒకతను తన మిత్రులకి చూపిస్తున్నాడు. బెడ్ రూమ్‌లో ఓ పక్క వున్న పెద్ద కంచుగిన్నెని చూసి అడిగాడొకరు.

"అది దేనికి?"

"దేనికేమిటి? అది మాట్లాడే గడియారం.." చెప్పాడతను.

"ఎలా పనిచేస్తుందది?" ఆసక్తిగా అడిగారు ఒకరు.

వెంటనే అతను సుత్తితో ఆ కంచు గిన్నెమీద గట్టిగా కొట్టాడు.

వెంటనే పక్క ఆపార్ట్‌మెంట్ నుంచి ఇలా మాటలు వినిపించాయి..

"అబ్బబ్బ! అర్థరాత్రి పన్నెండూ ముప్పావైంది..ఏమిటా చప్పుళ్ళు..?"

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**టీచర్:** ఏం పాపా! రోజూ రాత్రిళ్ళు పడుకునేప్పుడు దేవుడికి ప్రార్థన చేస్తావా?

**పాప:** మా అమ్మ చేస్తుందండీ.

**టీచర్:** ఏమని?

**పాప:** దేముడా ఈ పిల్ల ఇప్పటికైనా పడుకునేలా చేశావ్..నీకు నా నమస్కారాలు - అంటుందండీ..

❀❀

దృశ్యం: భోజనాల సీను

వెంకట్రావ్, వాళ్ళ పదేళ్ళ రామూ భోజనం చేస్తున్నారు. టేబుల్ మీద రెండు చేప ముక్కల్‌య్ కనిపించగానే రామూ రెండింటిలో పెద్దది తన ప్లేట్లో వేసుకున్నాడు.

"ఒరేయ్..అలా పెద్దది ఏరి వేసుకోవడం మంచిదేనా?" కోప్పడ్డాడు వెంకట్రావ్.

రామూ మాట్లాడలేదు.

"నేనే నీ స్థానంలో వుంటే ఏం చేసేవాడినో తెలుసా? చిన్న చేప ముక్క తీసుకునేవాడిని" గర్వంగా చెప్పాడు వెంకట్రావ్.

"ఇప్పుడెలాగూ చిన్నదే వచ్చిందిగా..ఇంకా కోప్పడతావెందుకు?" చిరాగ్గా అడిగాడు రాము.

❀❀

**కిరణ్:** నేను చాలా కాలం కిందట పుట్టి వుంటే భలే బాగుండేది కదూ మమ్మీ..

**తల్లి:** ఎందుకనిరా?

**కిరణ్:** అప్పుడయితే ఈ 'హిస్టరీ' పాఠాలు వుండేవి కాదుగా!?

❀❀

**ఎనిమిదేళ్ళ కిష్టిగాడు** చాక్‌లెట్స్ అమ్మే షాప్ దగ్గర కొచ్చి నిలబడ్డాడు చాక్‌లెట్స్ వంకే చూస్తూ.

"ఏయ్..చాక్లెట్స్ కాజేయాలని ప్రయత్నిస్తున్నావ్ కదూ..?" అడిగాడు షాపతను.

"ఊహుఁ.. కాజేయకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నాను.." అన్నాడు కిష్టిగాడు దిగులుగా.

❀❀

"డాడీ..డాడీ.. ఈ ఏడు క్రిస్టమస్ పండగకి నాకు చిన్న తమ్ముడు బహుమతిగా వస్తాడా?"

"ఈ పండగకి లాభం లేదురా..షాపింగ్ చెయ్యడానికి టైమ్ చాల్లేదు.."

❀❀

టీచర్: ఇదిగో చూడండి..స్వర్గానికి వెళ్ళదలుచుకున్న వాళ్ళు చేతులెత్తండి..

అందరూ చేతులెత్తారు ఒక్క కిరణ్ గాడు తప్ప.

టీచర్: ఏం కిరణ్? నువ్వు స్వర్గానికెళ్ళదలుచుకోలేదా?

కిరణ్: వెళ్దామనే ఉంది కానీ, స్కూలు వదలగానే మా మమ్మీ తిన్నగా ఇంటికి వచ్చేయమని చెప్పింది టీచర్..!

❀❀

"అమ్మా! హాల్లో గోడకున్న నిచ్చెన కింద పడేశానే.." వంటింట్లోకి పరుగుతో వచ్చి చెప్పాడు కిరణ్‌గాడు.

"మీ నాన్నతో చెప్పు త్వరగా.."

"నాన్నకు తెలుసే! నాన్న అక్కడ సీలింగ్‌కి వేళాతున్నారుగా..!"

❀❀

టీచర్: ఏయ్ రాణీ! ఏం చేస్తున్నావు మూలకూర్చుని పాఠం వినకుండా?

రాణి: ఉత్తరం రాస్తున్నాను టీచర్!

టీచర్: అబద్ధాలు చెప్పవద్దు..నీకసలు రాయడమే రాదు!

రాణి: రాదనుకోండి! కానీ నేను రాస్తోంది మా తమ్ముడికే! వాడికి చదవడం రాదు!

❀❀

## చౌచౌ... పేరుకొచ్చిన నవ్వులు

"ఎందుకురా విచారంగా కనిపిస్తున్నావ్?"

"మా ఆవిడ ఉద్యోగం కోసం వెదుకుతోందిరా!"

"దానికి విచారం ఎందుకురా?"

"ఆవిడ ఉద్యోగం వెదికేది నాకోసమే రా బాబూ?"

❀❀

**"ఆదివారం నాడు** మా స్నేహితురాలిని మనింటికి టీకి పిలిచాను. మీరేమీ వికారాలు పోకూడదు. మామూలుగా ప్రవర్తించాలి." చెప్పింది భార్య.
"అంటే నాకర్థం కావడం లేదు.." అన్నాడా భర్త,
"మీరు రోజూలాగ టీ అంతా ఒకేసారి సాసర్లో పోసుకుని తాగకూడదు." చెప్పింది భార్య,
"మరయితే ఎలా టీ ఎలా తాగమంటావ్?"
"ఏముంది కప్పుతోనే తాగాలి.." కోపంగఅంది భార్య.
"ఏంటి కప్పుతో తాగాలా? చెంచా నా కంట్లో గుచ్చుకోదూ!?"

**"నువ్వు మీ ఆవిడతో** తగువులాడ్డం మానెయ్యాలి. సంసారమనే రథానికి భార్యాభర్తలిద్దరూ రెండు చక్రాల వంటి వారు తెల్సిందా?" చెప్పబోయాడు.
"నిజమే కావొచ్చు..కానీ ఒకటి సైకిల్ చక్రం..మరొకటి ట్రాక్టర్ చక్రం అయితే ఎలా ఉంటుందో మీరే చెప్పండి.." అన్నాడు భర్త దీనంగా..!

**"పాడడం వలన** రక్తం వేడెక్కుతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు మీకు తెలుసా?" అంది ఇల్లాలు.
"నిజమే.. ఎందుకంటే నువ్వు పాడుతున్నప్పుడల్లా నా రక్తం వేడెక్కుతూ వుంటుంది.." రెడీగా ఒప్పుకున్నాడు భర్త.

**రాత్రి సమయం..**చల్లగా గాలి వేస్తోంది..
"నేను పాట పాడతాను..మీరు తాళం వేయండి.." అంది భార్య.
"తాళం ఎప్పుడో వేశాను.. ఇక ఎవరూ రారు. నువు పాడటం మొదలెట్టు.." అన్నాడా భర్త ధీమాగా!

**"దొంగతనం** జరగ్గానే మీరు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంటికి వెళ్ళగానే బీరువా తిరిచి ఉందంటున్నారు..వస్తువులన్నీ చెల్లా చెదురుగా పడి ఉన్నాయని అంటున్నారు.. అయినా మీ కసలు అనుమానం రాలేదా?" అడిగాడు పోలీస్.

"దొంగలు పడ్డారని ఎలా అనుకుంటాను!? ఎప్పటిలాగే మా ఆయన సాక్సులకోసం వెదుక్కున్నారేమోనని అనుకున్నానంతే!" చెప్పింది భార్యామణి!!




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## జోక్ చెప్పనుగా!

**ఓ రోజు ఓ గుడ్డివాడు** ఒక బార్ లో రెండు పెగ్గులు తాగిన హుషారుతో గట్టిగా అరిచాడు.

"అంతా వినండి. మీకు వెంగళావు జోక్ చెబుతాను..."

వెంటనే ఒకతను లేచి బొంగురు గొంతుతో చెప్పాడు.

"జాగ్రత్త! నీవు జోక్ మొదలుపెట్టబోయే ముందు విను. ఈ హోటల్ ప్రొప్రయిటర్ వెంగళావు అన్నయ్యే. వెయిట్ లిఫ్టింగ్‌లో ఛాంపియన్. నీకు సర్వ్ చేసే వెయిటర్ వెంగళావు తమ్ముడు, కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాడు. నీ వెనక సీట్‌లో కూర్చున్నతను వెంగళావుకి పిల్లనిచ్చిన తండ్రి. ఆయన ప్రొఫెషనల్ బాక్సర్. ఇక నీ పక్కనే కూర్చున్న వాడు వెంగళావ్. అతని చేతిలో పిస్తోలుంటుంది. అయినా ఆ జోక్ చెప్పదల్చుకుంటే చెప్పు.."

"చెప్పను ఎందుకంటే ఆ నలుగురుకీ అర్థమయ్యేలా నాలుగుసార్లు చెప్పే ఓపిక నాకు లేదు.."

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ఒక తాగుబోతు** 'బార్'లో మూలకూర్చుని భోరుమని ఏడుస్తోంటే మరో తాగనిబోతు అతని దగ్గరకెళ్ళి సంగతేమిటని అడిగాడు.

"నేన్చాలా ఘోరమయిన తప్పుచేశాను.." అని మళ్ళీ భోరుమనబోయాడు తాగుబోతు.

"భోరుమనకు! నాకు బోరుకొడుతోంది. ఇంతకూ నువ్ చేసిన ఆ ఘోరమయిన తప్పేమిటి?" అడిగాడు తాగనిబోతు.

"ఓ గంటక్రితం ఒక బ్రాందీ బాటిల్ కోసం ఒకడికి నా భార్యని అమ్మేశాను.."

తాగనిబోతు ఆశ్చర్యపోయాడు. "పాపం చాలా దారుణమయిన పరిస్థితి. ఇప్పుడు నీ భార్య తిరిగివచ్చేస్తే బావుండుననిపిస్తోందా?"

"అవును.." కన్నీళ్ళు తుడుచుకుంటూ అన్నాడు తాగుబోతు.

"నీ భార్య అంటే అంతప్రేమ వున్నవాడివి అలా అమ్మేయకుండా వుండాల్సింది!"

"ప్రేమకాదు..వల్లకాడూ కాదు! నాకిప్పుడు మళ్ళా తాగాలనిపిస్తోంది!"

❀❀

**అచ్చం ఒకటిగా కనిపించే** కవలసోదరులిద్దరు బార్ కెళ్ళి విస్కీ ఆర్డర్ చేశారు. అప్పటికే బాటిల్ ఖాళీ చేసిన వ్యక్తి. వాళ్ళను చూశాక కాస్సేపు మళ్ళీ మళ్ళీ కళ్ళు నులుముకుని చూసి చివరకు మరో బాటిల్ ఆర్డర్ చేశాడు. కవలసోదరుల్లో ఒకతను ఆ వ్యక్తి అవస్థ చూసి జాలిపడి "మేము ఒక్కటిగా కనబడుతున్నామని మీరూరికే హైరానా పడుతున్నట్లున్నారు. మేము కవలపిల్లలం లెండి.." అన్నాడు చిరునవ్వుతో.

అ వ్యక్తి మరింత ఆశ్చర్యపోయాడు -

"ఏమిటీ? మీ నలుగురూ కవలపిల్లలేనా?"

❀❀

**ఇద్దరు స్నేహితులు** బార్ కెళ్ళి తాగేసి ఆ తరువాత మంచీ చెడ్డా మాట్లాడుకోసాగారు.

"నేను హైదరాబాదులో ఒక బార్ పెట్టాలనుకుంటున్నాను.." అన్నాడొకతను.

"నేను సహారా ఎడారిలో బార్ పెట్టాలనుకుంటున్నాను.." అన్నాడు రెండోవాడు.

"నీకమయినా పిచ్చెక్కిందా ఏమిటి? సహారా ఎడారిలో ఎవడుంటాడని అసలు?"

"సాధారణంగా ఎవడూ వుండడని నాకూ తెలుసుననుకో - కానీ ఒకవేళ ఎవడయినా ఒకడు నా బార్ కొచ్చాడనుకో - నా సామిరంగా వాడు ఎంత దాహంగా వుంటాడో తెలుసా?" ఆనందంగా అన్నాడు రెండోవాడు.

❀❀

**ఇద్దరూ బార్లో ఫుల్‌గా తాగేశారు.** "అబ్బా..సడెన్‌గా భలే తలనొప్పి పట్టుకుంది నాకు!" అన్నాడు ఒకడు.

"నాకూ అప్పుడప్పుడూ అలాగే వస్తుంటుంది.." అన్నాడు రెండోవాడు.

"అయితే మరి అది తగ్గడానికి ఏం చేస్తావ్?"

"మరేం లేదు! మా ఆవిడ నా తలచుట్టూ చేయివేసి నిమురుతూ పావుగంట సేపు ముద్దులు పెట్టుకుంటుంది - అంతే! దాంతో ఠకీమని తగ్గిపోతుంది.."

మొదటివాడు రెండు నిమిషాలు మౌనంగా వున్నాక లేచి నిలబడ్డాడు..

"మీ ఆవిడ ఇంటిదగ్గరే వుటుందనుకుంటాను కదూ..." అంటూ తూలుతూ బయటకు నడవసాగాడు.

❀❀

**ఇద్దరు సీసాదాస్‌లు** ఓ రాత్రి బాగా పొద్దుపోయే వరకూ తాగి తూలుకుంటూ ఇంటికి బయలుదేరారు.

"ఇంటికి చేరుకున్నాక గంట సేపటి వరకూ నిద్రపోవడానికి వీలుండదు.." అన్నాడొకడు ఆవులిస్తూ.

"ఎందుకని? నేనయితే పక్కమీద పడుకోగానే ఠకీమని నిద్రపట్టేస్తుంది.." అన్నాడు రెండో దాసు.

"పడుకున్నాక అందరికీ ఠకీమని నిద్రపడుతుందిలేవోయ్.. కానీ పక్క వెతుక్కోడానికి గంటసేపు పడుతుంది.."

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఈ మధ్య నువ్వు** లండన్ వెళ్ళావట కదా.. వచ్చీరాని నీ ఇంగ్లీషు వల్ల అక్కడి వాళ్ళతో నీకు యిబ్బంది కలిగిందా?"

"నాకేమీ యిబ్బంది ఉంటుంది? మహా అయితే వినేవాడికి ఉంటే ఉండొచ్చు.."

❀❀

**"మీరు రోజూ** ఇదే ట్రెయిన్‌లో ప్రయాణం చేస్తుంటారా అంకుల్..!?"

అడిగిందో పాప టికెట్ కలెక్టర్ని.

"పన్నెండేళ్ళ నుంచి ఇదే కదమ్మా నా డ్యూటీ.."

"పన్నెండేళ్ళ నుంచీనా? ఇంతకీ మీరు ఎక్కడికి వెళుతున్నారు అంకుల్!?"

❀❀

**"దిగి కిందకి రా..** నాయనా..ఈ బస్సు మీద అలా ఎక్కినుంచోటానికి వీల్లేదు.." అన్నాడు కండక్టర్.

"ఎందుకని?" అడిగేడు ఆ అబ్బాయి.

"ఇది సింగిల్ డెక్కర్ బస్సు నాయనా.." చెప్పాడు కండక్టర్.

"**మా చిన్న పాపకు** యిప్పుడు ఏడాది వయసుంటుంది. ఎనిమిదో నెల నుంచి నడవటం మొదలుపెట్టింది తెలుసా?" గర్వంగా చెప్పింది ఓ తల్లి.

"నిజంగానా? అయితే ఈ పాటికి మీ పాప నడచి నడచి చాలా అలసిపోయి వుండాలే.." అన్నాడు ఇంటికొచ్చిన అతిథి.

**టీచర్:** ఒరేయ్ రాముా..డబ్బున్న వాళ్ళకూ లేనివాళ్ళకూ తేడా ఏంటి?

**రాము:** డబ్బున్న వాళ్ళ ఇళ్ళకు 'కుక్క ఉన్నది జాగ్రత్త' అనే బోర్డు ఉంటుంది. లేని వాళ్ళ చుట్టూ కుక్కలుంటాయి కానీ బోర్డు ఉండదు.

**న్యాయమూర్తి:** నీ తరఫున వాదించడానికి లాయర్ని ఏర్పాటు చెయ్యమంటావా?

**నిందితుడు:** వద్దు సార్.. ఇద్దరు సాక్షుల్ని ఏర్పాటు చేయండి చాలు..

**రంగారావు** ఉత్తరధ్రువ పర్యటనకు వెళ్ళొచ్చాడు. మర్నాడు సాయంత్రం తన స్నేహితులతో యాత్రా విశేషాలు చెబుతున్నాడు.

"అక్కడ ఎంత చల్లగా ఉందంటే.. మేం సిగరెట్ ముట్టించడానికి అగ్గిపుల్ల వెలిగించగానే మంట గడ్డకట్టుకుపోయేది. ఎంత ఊదినా ఆరేది కాదు.." అని అడిగాడు.

ఇంతలో పక్కనే ఉన్న పాపారావు "అందులో గొప్పేం ఉంది. మేం వెళ్ళినప్పుడయితే పరిస్థితి మరీ ఘోరంగా ఉండేది. మా నోట్లోంచి శబ్దం రావడం ఆలస్యం, మాటలన్నీ గడ్డకట్టుకుపోయేవి. ఆ తర్వాత మా తిప్పలు తిప్పలు కావు. ఆ మాటలన్నింటినీ జాగ్రత్తగా ఏరుకుని వెచ్చబెట్టే దాకా ఎవరు ఏం మాట్లాడారో తెలిసేది కాదు.." అని చెప్పాడు ఇంకాస్తబడాయిగా.




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### తండ్రి, కొడుకుల బరువెంత?

*వెంగళ్రావు* ఓ పసిపిల్లవాడితో ఓ హాస్పిటల్‌కి వెళ్ళి అడిగాడు..

"మీదగ్గర చిన్నపిల్లల బరువు తూచే వెయింగ్ మెషీన్ ఉందట గదా.. ఈ పిల్లవాడి బరువు ఎంతో దయచేసి తూచి చెబుతారా?"

"సారీ..సర్! మీ చిన్నపిల్లల బరువు యంత్రం రిపేరుకి వెళ్ళింది. ఐతే మీరో పనిచెయ్యవచ్చు. మీ అబ్బాయిని ఎత్తుకుని మీరు పెద్దల బరువు తూచే యంత్రం మీద నిలబడి మీ తండ్రీ కొడుకుల బరువుని చూసుకోండి. ఆ తర్వాత మీరొక్కరే బరువు చూసుకోండి. మొదటి దాంట్లోంచి రెండోది తీసేస్తే వచ్చేదే పిల్లాడి బరువు.."

"అది సాధ్యం కాదు.." చెప్పాడు వెంగళ్రావు.

"ఎందుకు సాధ్యం కాదు..?" అడిగాడు కాంపౌండర్.

"ఎందుకంటే మీరనుకున్నట్లుగా నేను వాడి తండ్రిని కాను, మేనమామను మాత్రమే!"

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ఇద్దరు మందుకొట్టేసి కార్లో బయలు దేరారు.** ఓ బ్రిడ్జి దాటుతుంటే ఒకడు -

"అరే! బ్రిడ్జి చివరికొచ్చేశాం కదా! స్పీడు తగ్గించి ఎడమ వేపుకి తిప్పు కాలువలోకి పడిపోతాం.." అంటూ అరిచాడు.

రెండోవాడు పకపక నవ్వాడు.

"కారు నువ్వు నడుపుతూండి , నాకు చెబుతావేమిటి?" అంటూండగానే కారు కాలువలోకి దిగిపోయింది.

❀❀

**ఇరవై నాలుగ్గంటలూ తాగేస్తోన్న** ఓ వ్యక్తిని తాగుడు మానిపించడానికి యోగాసనాల స్కూలుకి పంపించసాగింది అతని భార్య.

కొన్నాళ్ళ తర్వాత యోగా స్కూలు వాళ్ళు అతని భార్యని పిలిపించి "ఏమయినా మార్పు వచ్చిందా?" అనడిగారామెని.

"నా తలకాయ మార్పు! అదివరకు మామూలుగా తాగే వారు. ఇప్పుడు తల్లక్రిందులుగా నిలబడి తాగుతున్నారు.." అందామె చిరాకుగా.

❀❀

**ఓ చిన్న ఊళ్ళోని పెద్దలందరూ** సమావేశం జరిపి తాగుడు అలవాటు ఊళ్ళో చాలామందికి ఎక్కువయిపోతోందని కనుక అందుకు ఏదేని పరిష్కారం ఆలోచించాలనీ నిశ్చయించుకున్నారు.

"అసలు ఆ సారా దుకాణం ఊరి బయటకు నెట్టివేస్తే గానీ సగం గొడవ తగ్గిపోదు. ఊరిమధ్యలో ఉండే సరికి కాఫీ తాగినట్లు తాగుతున్నారు.." అన్నారు కొందరు.

అప్పటికప్పుడే వాళ్ళు ఓ తీర్మానం ఆమోదించారు.

"ఆ మర్నాటి ఉదయం నుంచి ఆ ఊళ్ళోని గుడికి రెండు కిలోమీటర్ల దూరంలో సారా దుకాణాలు ఉండకూడదు.."

దాంతో చచ్చినట్లు సారా దుకాణం ఊరి బయటకు పోక తప్పదని అందరూ ఆనందించారు.

మర్నాడు ఉదయం వచ్చి చూసే సరికి ఊరి మధ్యలో గుడి కనిపించలేదు.

సారా దుకాణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉందది.

❀❀

**గంటకో పీపా చొప్పున** తాగేస్తున్న పీపారావుని తాగుడు మానిపించాలని నిశ్చయించుకున్నారతని బంధుమిత్రులు.

వెంటనే అతగాడి చుట్టూ చేరి తాగుడు ఎంత హానికరమో వివరించే పుస్తకాలు బోలెడు అతనికి బహుమతిగా ఇచ్చి రోజుకో పుస్తకం చొప్పున చదవమని హితోపదేశం చేశారు.

రెండు నెలల తర్వాత అతనెంత వరకూ తాగుడు మానాడో చూద్దామని మళ్ళీ అతనింటికి చేరుకున్నారు.

"మానేశావా?" అడిగారతన్ని.

"ఇన్ని రోజులా!? మీరు ఆ పుస్తకాలు ఇచ్చి వెళ్ళిన మర్నాటి నుంచే మానేశాను " అన్నాడు పీపారావు.

వాళ్ళు ఆనందంతో పొంగిపోయారు.

"నిజంగా ఒక్క చుక్క కూడా తాగటం లేదా?" అడిగారు నమ్మలేక.

"సరేలే.. నేను మాట్లాడేది పుస్తకాల గురించి.. ఆ మర్నాటి నుంచే పుస్తకాలు చదవడం మానేశానంటున్నాను.." అన్నాడు పీపారావ్ కొత్త పీపా మూత తీస్తూ..

❀❀

**ఓ పెద్దమనిషి** సికింద్రాబాదులోని ఓ బార్ కెళ్ళి బీరు ఆర్డర్ చేశాడు. గ్లాసులో సగం బీరు తాగాక అందులో ఓ ఈగ కనిపించిందతనికి. వెంటనే బేరర్‌ను పిలిచి స్పూన్‌తో ఆ ఈగని తీసి చూపించి "ఇంకో బీరు తీసుకురా.." అన్నాడు.

బేరర్ "ఓకే సార్..ఇప్పుడే తెస్తాను.." అని లోపలికి వెళ్ళాడు.

ఈ లోగా ఆ పక్క టేబుల్ మీదున్న పెద్ద మనిషి తన గ్లాసు ఖాళీ చేసి ఈయన వైపు తిరిగి నెమ్మదిగా చెవిలో గొణిగాడు.

"గురూ గారూ..దయచేసి మీ టేబుల్ మీద స్పూన్‌లో ఉన్న ఈగను కాస్సేపు అరువిస్తారా?"

❀❀

**ఓ పేద్ద బాబాగారు** ఆ ఊరికొచ్చారు భక్తుల కోరికమీద. ఆ రోజు ఉదయం నుంచీ, సాయంత్రం వరకూ భక్తశిఖామణుల సభలో పాల్గొన్నాక –

ఆయనకోసం 'టీ' తీసుకొచ్చాడు ఓ భక్త శిఖామణి.

"ఓమ్.. తత్సత్..నేను టీ తాగన్నాయనా.." అన్నారు బాబాగారు.

"కాఫీ తాగుతారా..?"

"ఓమ్ తత్సత్. కాఫీకూడా తాగన్నాయనా.."

"పోనీ స్కాచ్ విస్కీ, నీళ్ళూ కలిపి తెమ్మంటారా? స్వామీ.."

ఓమ్ తత్సత్.. నీళ్ళూ వద్దు నాయనా.."

❀❀

ఒక 'మధ్య' మనిషి రోజూ బార్ కొచ్చి ఓ బ్రాందీ బాటిల్ తీసుకొచ్చి రెండు గ్లాసుల్లో పోసి ఒక దాని తర్వాత ఒకటి తాగుతూండే వాడు.

బార్ యజమాని ఓ రోజు కుతూహలం ఆపుకోలేక అడిగేశాడు..

"ఒక గ్లాసు చాలు కదా,, రెండు గ్లాసుల్లో పోస్తున్నారెందుకు?"

"నా ప్రాణ స్నేహితుడొకడు చనిపోయాడు. చనిపోయేప్పుడు నేనెప్పుడు తాగినా తనకూ ఓగ్లాసు ఇవ్వమని కోరాడు. అలాగే చేస్తానని మాటిచ్చాను. అందుకని ఒక గ్లాసు వాడికోసమని తాగుతున్నాను" అన్నాడు ఆ 'మధ్య' మనిషి.

నాల్రోజుల తర్వాత వచ్చినప్పుడు ఆ 'మధ్య' మనిషి ఒకే గ్లాసులో తాగటం చూసి బారు యజమాని ఆశ్చర్యపోయాడు.

"ఇవాళేమిటీ..ఒకటే గ్లాసుందేం? మీ స్నేహితుడికేదీ?" అనడిగాడు ఆశ్చర్యం నటిస్తూ..

"ఇది నా స్నేహితుడిదే. నేను తాగడం మానేశాను.." అన్నడా 'మధ్య' మనిషి గ్లాసు ఎత్తి గడగడా తాగేస్తూ..!!

❀❀

## చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

చింటూ వాళ్ళ నాన్నతో కొత్త విషయాన్ని కనుక్కున్నట్లు చెప్పాడు.

"డాడీ.. మన మనుషులకంటే రైళ్ళకే తెలివి ఎక్కువ తెలుసా?"

" అదేమిట్రా చింటూ..?"

"అవును డాడీ... మనం ఏదైనా తెలియని ప్రదేశానికి వెళితే తప్పిపోతాం.. కానీ రైళ్ళైతే ఎక్కడికి వెళ్ళినా తిరిగి స్టేషన్‌కే వచ్చేస్తాయి.."

❀❀

"ఏమయ్యా..నువ్వు ప్రతి రోజూ ఆఫీసుకు ఆలస్యంగా రావడమేనా..?"
"ఏం చేయను సార్! రోజూ పెందళాడే వద్దామనుకుంటున్నాను. కానీ.. బయలుదేరుదామంటే ఎవరో ఒకరు తుమ్ముతూనే ఉంటారు.." నొచ్చుకుంటూ చెప్పాడు గుమాస్తా.

తండ్రి మంచాన పడ్డాడు. కొడుకుల్లో ఓ కొడుకు వచ్చి "డాడీ! ఆస్తిని మాకు పంపకాలు చేయకూడదా?" అన్నాడు.
"అంత అవసరం ఏం వచ్చింది?"
"ఏం లేదు..మాకు ఏమీ మిగలకుండా ఆస్తి మొత్తం నీ వైద్యానికే ఐపోతుందేమోనని భయం..!" అన్నాడా కొడుకు బెంగగా!

" పొద్దున్నుంచి చూస్తున్నా..ఏమైంది..మీ ఆయన అసలు నోరు తెరవడం లేదు.."
"అదా..!? పళ్ళు కదులుతున్నాయని నిన్న డాక్టర్ దగ్గరకెళితే సిమెంట్ పెట్టాలి, రెండు వేలు అవుతుందన్నారట. అదేదో నేనే పెట్టుకుంటా అని ఇంట్లో ఉన్న సిమెంట్‌ని పళ్ళకు పూశారు అంతే!"

నాన్న: ఇంకా నిద్రపోతావేంటిరా చింటూ.. తెల్లారి ఆరుగంటలకే సూర్యుడు వచ్చేశాడు.. లే..లే..
చింటూ: ఐతే సాయంత్రం ఆరు గంటలకే సూర్యుడు వెళ్ళిపోతున్నాడు. నేను రాత్రి తొమ్మిది గంటలకి నిద్రపోతున్నాను కదా!

"రాత్రి పూట సూర్యుడు ఉంటాడా?" చింటూని అడిగింది చెల్లి బేబి.
"ఉంటాడు కానీ మనకి కనిపించడు బేబీ.." అన్నాడు చింటు.
"ఎందుకని ?"
"రాత్రి పూట చీకటి ఉంటుంది కదా..అందుకూ.." చింటూ కొత్తగా కనుక్కున్నట్లు చెప్పాడు.

**టీచర్:** మూడో ప్రపంచ యుద్ధం మొదలైతే ఏమౌతుంది?

**చింటూ:** అమ్మో..నాకు చాలా భయంగా ఉంది.

**టీచర్:** ఎందుకు?

**చింటూ:** మన చరిత్ర పుస్తకంలో మరో చాప్టర్ పెరుగుతుంది కదా!

**"నాకు టెన్నిస్ గురించి అంతా తెలుసు.."** కాస్త గొప్పగా చెప్పాడు చింటూ వాళ్ళ స్నేహితుడితో.

"ఓహో.. ఐతే టెన్నిస్ బ్యాట్ నెట్ లో ఎన్ని రంధ్రాలుంటాయో కాస్త చెప్పు..!" అడిగాడా స్నేహితుడు.




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## *యాభై నాలుగో నంబర్ బస్సు*

**వెంగళ్రావు** మద్రాసుకి మొదటిసారి వెళ్ళినప్పుడు సెంట్రల్ స్టేషన్ నించి పాండీ బజార్కి వెళ్ళాడానికి ఏ బస్సు ఎక్కాలో తెలీలేదు. దాంతో బస్టాపులో యూనిఫార్మ్‌లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ని అడిగాడు.

"సర్.. పాండీ బజార్‌కి ఏ బస్సు ఎక్కాలి?"

"54"

జవాబు చెప్పాడతను

"థాంక్యు సర్.."

గంటన్నర తర్వాత ఆ కానిస్టేబుల్ మళ్ళీ ఆ బస్టాపు వైపు వచ్చి ఇంకా అక్కడే నిలబడి ఉన్న వెంగళ్రావుని చూసి ఆశ్చర్యపడి అడిగాడు.

"అదేంటీ..ఐదునిముషాలకో బస్సు వస్తుండగా ఇంకా ఇక్కడే నిలబడి ఉన్నావు?"

"దగ్గరికి వచ్చేసింది.. 47 వబస్సు ఇప్పుడే వెళ్ళింది. ఇంకా ఆరు బస్సులు వెళ్ళాక ఏడవ బస్సు ఎక్కుతాను.." జవాబు చెప్పాడు వెంగళ్రావు.!!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ముద్దాయి:** అయ్యా! నిజమే చెబుతున్నాను. నేను నిర్దోషినండీ. నాకు కొంతకాలం టైమిస్తే నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాను.

**జడ్జి:** ఓకే..ఓ పదేళ్ళ తర్వాత ఈ కేసు మళ్ళీ నాముందుకి తీసుకురండి..!

❀❀

**జడ్జి సాక్షితో:** ఏమయ్యా ఆ ముద్దాయి పాపం ఈ పెద్దమనిషిని పట్టుకుని చావగొడుతుంటే నువ్వాయన సహాయానికి ఎందుకు వెళ్ళలేదు?

**సాక్షి:** వాళ్ళిద్దరిలో చివరకు ముద్దాయిగా ఎవరు తేల్తారో– పెద్ద మనిషిగా ఎవరు తేల్తారో నాకెలా తెలిస్తుందండీ.?

❀❀

**ఓ లాయరుగారు** క్లబ్బులో కూచుని అంతకుముందు రోజే సెటిల్ చేసిన ఓ పెద్ద ఎస్టేట్ కేస్ గురించి చెబుతున్నాడు. "అబ్బ! నిజంగా చాలా తలనొప్పి వ్యవహారమనుకోండి! వెధవకేసు..చివరకు నాతో బాటు ఆ వారసులందరికీ కూడా భాగం దక్కింది.

❀❀

ఓ ఇల్లాలు విడాకుల కోసం కోర్టుకెక్కింది.

"మీ ఆయన నిన్ను కొడుతుంటాడా?" అడిగారు జడ్జిగారు.

"అబ్బే లేదండీ.. ఆయన చాలా మంచి మనిషి." అందామె..

"అతనికి తాగుడు, పేకాట లాంటి వ్యసనాలేమైనా ఉన్నాయా?"

"ఊహుఁ..అలాంటి దేం లేదండీ.. జీతం రాగానే అంతా నాకే ఇచ్చేస్తారు.."

"అయితే శీలం గురించి వచ్చిన గొడవ ఐఉంటుంది..అవునా?"

"అవునండీ..అదే అనుకుంటాను..ఎందుకంటే నా పిల్లల్లో ఒకడు ఆయన కొడుకు కాదు.."

❀❀

**దొంగ వంక** ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు జడ్జి.

"ఆ హోటల్లో నువ్వు ఆరు కుర్చీలు, రెండు టేబుళ్ళూ విరక్కొట్టి, మేనేజరు తల పగలకొట్టావు..అక్కడితో ఆగక ఇద్దరు సర్వర్లకి చేతులూ, ఇద్దరు హోటల్లో టిఫిన్ చేసే పెద్ద మనుషుల కాళ్ళు  కూడా విరగ్గొట్టావ్.. నిజమేనా?"

"నిజమేనండీ.."

'నువ్వు చెప్పుకునేదేమైనా ఉందా?"

"ఉందండీ..అది నిజంగా నా బలహీనత వల్ల అలా జరిగిందండీ..!"

**ఇద్దరు మేజిస్ట్రేట్లు** సినిమా హాల్లో సిగరెట్ తాగుతూ పోలీసులకు దొరికిపోయారు.

"కోర్టులో నా కేసు నువ్వూ, నీ కేసు నేనూ విచారిద్దాం.." అన్నాడు ఓ మేజి స్ట్రేటు. రెండో అతను ఒప్పుకున్నాడు. మొదటి మేజిస్ట్రేటు తను సినిమా హాల్లో సిగరెట్ తాగినట్లు ఒప్పుకున్నాడు.

"అయిదు రూపాయలు జరిమానా!" అన్నాడు రెండో మేజిస్ట్రేట్. మొదటి అతను డబ్బు కట్టేసి తన రెండో మేజిస్ట్రేటుకి పదిరూపాయలు జరిమానా విధించాడు.

"అన్యాయం. నేను నీకు ఐదు రూపాయలేగా జరిమానా వేసింది?" అన్నాడు రెండో మేజిస్ట్రేట్ ఉడికి పోతూ..

"నిజమే ననుకో ! కాని ఈ సినిమా హాలులో సిగరెట్లు తాగే కేసులు ఎక్కువయిపోతున్నాయే రా్నాను..ఉదాహరణకి చూడు.. ఇవాళ్టికిప్పుడే ఇది రెండో కేసు.." అన్నాడు మొదటి అతను.

**జడ్జి:** వారం రోజుల్లో పది ఇళ్ళల్లో దొంగతనం ఎలా చేయగలిగావ్?

దొంగ: విశ్రాంతి లేకుండా రాత్రింబగళ్ళు కష్టపడుతున్నానండీ..

**"హత్య జరిగిన** ప్రదేశానికి నువ్వు ఎంత దూరంలో నుంచున్నావ్?" అడిగాడు లాయరు.

"ఎనిమిదడుగుల పదకొండు అంగుళాలు!"

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవ్?"

"ఇలాంటి అర్థం పర్థం లేని తెలివితక్కువ ప్రశ్నలడుగుతారని ఊహించి ముందే కొలిచాను.."

**"నీ కారుకి** ఒకవేపు ఎరుపురంగూ, మరో వేపు పచ్చరంగూ ఉన్నమాట నిజమేనా?" అడిగాడు జడ్జి.

"నిజమేనండీ..!"

"ఎందుకలా వేశావు?"

"ఏదయినా ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సాక్షులకు రంగు విషయంలో భేదాభిప్రాయాలొస్తే కేసు బలహీనమైపోతుంది గదాని!"

## చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

**రైల్వేస్టేషన్‌లో** ప్లాట్‌ఫార్మ్ మీద తమ భార్యలను రిసీవ్ చేసుకునేందుకు వచ్చిన అప్పారావ్, సుబ్బారావ్‌ల మధ్య సంభాషణ..

"ఏమిటి? ఇప్పుడు రావాల్సిన రైలు మధ్యలోనే పడిపోతుందా? నీకెలా తెలుసు?" ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావ్ అప్పారావ్‌ని.

"మరిప్పుడు నేను వెయింగ్ మెషీన్ మీద బరువు చూసుకున్నా. ఆ టికెట్ వెనుక ప్రచురించిన జాతకంలో ఇప్పుడు మీ ఆవిడ నుండి మీకు విముక్తి లభిస్తుందని వుంది. మరి మా ఆవిడ పుట్టింటి నుండి ఇప్పుడు రావాల్సిన రైలులోనే వస్తుంది కదా మరి.." ఆనందంగా చెప్పాడు అప్పారావ్.

**సంధ్య:** కౌరవుల తర్వాత నేను పుట్టి ఉండి ఉంటే ఎంత బాగుండేది?

**రమణి:** అదేమిటీ?

**సంధ్య:** ఎంచక్కా 100 మంది పెళ్ళిళ్ళకి 100 ఆడపడుచు కట్నాలు వచ్చేవి కదా మరి!

"**ఆ అమ్మాయిని** ప్రేమించక ముందు హాయిగా బఠాణీలు కొనుక్కునే వాడ్ని"

"ఆహా! మరిప్పుడేం చేస్తున్నావ్?"

"బఠాణీలు అమ్ముతున్నాను.."

❀❀

"**నేను ఛస్తే గానీ** నీకు బుద్ధిరాదే" భార్యమీద కోపంగా అన్నాడు వెంగళ్రావ్.

"అందుకే కదండి..నేను బుద్ధిలేకుండా ఉంటున్నాను. మీరు కలకాలం జీవించి ఉండటం కోసం నేనెంత త్యాగం చేస్తున్నానో ఎప్పుడైనా గమనించారా మీరు?"

❀❀

" **ఆ భార్యా భర్తలిద్దరూ** మేడ్ ఫర్ ఈచ్ అదర్ అటగా"

"అవును..పడుకున్నప్పుడు ఆయన గురక పెడతాడు..ఆవిడకేమో చెవుడు.. ఇంకా అంతకన్నా ఏం కావాలి?"

❀❀

"**వందేళ్ళు బతకాలంటే** ఏం చెయ్యాలంటారు డాక్టర్?"

"తాగుడు పూర్తిగా మానెయ్యాలి..సిగరెట్ ముట్టడానికి వీల్లేదు. ఆడవాళ్ళ ఊసెత్తకూడదంతే. ఇక మాంసాహారం, మసాలాలు అంటావా అలాంటివసలు ఈ భూప్రపంచంలో ఉన్నాయన్న సంగతి మర్చిపోవటం మంచిది.."

"అలా చేస్తే ఖచ్చితంగా వందేళ్ళు బతుకుతానంటారా?"

"ఏమో ఎవడు చూడొచ్చాడు? అలా చేసి బతికిన వాడెవడైనా మన దగ్గరకొచ్చి చెప్పి చచ్చాడా ఏవఁన్నానా..ఏదో మన పెద్దలు చెప్పిందే చెప్పానంతే.."

"సరే డాక్టర్..ఆ ఫీజేదో కలిసినప్పుడు మన పెద్దలకే ఇచ్చుకుంటాను.."

❀❀

**"మేడమ్.** మీకొక గుడ్ న్యూస్, బ్యాడ్ న్యూస్.. ముందర బ్యాడ్ న్యూస్ చెప్పి ఆ తర్వాత గుడ్ న్యూస్ చేప్తే కొంచెం బెటర్‌గా ఉంటుందని మొదట బ్యాడ్ న్యూస్ తోటే స్టార్ట్ చేస్తున్నాం. పొరబాటున మీ కుడికాలికి బదులు ఎడమకాలిని తీసెయ్యడం జరిగింది. గుడ్ న్యూస్ ఏమిటంటే మీ కుడికాలికి అసలు ఆపరేషన్ అవసరం లేనేలేదట..పరీక్షలో తేలింది.."

**"అన్నం తినగానే** ఈత కొట్టడానికి వెళ్ళొద్దు.. కడుపునిండి ఉన్నప్పుడు ఈతకొట్టడం ప్రమాదం.." చెప్పాడు తండ్రి..
"నేను వీపుతో ఈత కొడతా నాన్నా..నాకేం ఫర్లేదు.." అంటూ వెళ్ళిపోయాడు పుత్రరత్నం..




# నెలనెలా నవ్వుల పండుగ

## కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

### క్రాస్ ఎక్జామినేషన్

**వెంగళ్రావ్** కొంతకాలం లాయర్‌గా ప్రాక్టీస్ చేసాడు. అతను కోర్టులో పార్టీలని క్రాస్ ఎక్జామిన్ చేసే విధానాన్ని గమనించండి.

**ప్రశ్న:** డాక్టర్! నిద్రలో ఓ వ్యక్తి మరణిస్తే, మర్నాడు ఉదయం అతను నిద్ర లేచేదాకా ఆ సంగతి అతనికి తెలుస్తుందా? తెలీదా?

**ఇంకో ప్రశ్న:** ఈ ఫోటోలో వున్నది నువ్వే అంటున్నావ్. దీన్ని తీసినప్పుడు నువ్వక్కడే ఉన్నావని తెలిపే సాక్ష్యం ఏదయినా ఉందా?

**మరో ప్రశ్న:** ఆమెకి ముగ్గురు పిల్లలు కదా?
**జవాబు:** అవును
**ప్రశ్న:** ఎంతమంది కొడుకులు?
**జవాబు:** ఇద్దరు
**ప్రశ్న:** కూతుళ్ళు?

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**తలకీ, చేతులకీ** బాండేజీ కట్లున్న ఇద్దరు వ్యక్తుల్ని కోపంగా చూశాడు జడ్జి.

"ఇంత చిన్న విషయాలక్కూడా కోర్టుకి రావాలా? మీలో మీరు పరిష్కరించుకోలేరూ?" మందలిస్తూ అడిగాడు.

"మేమిద్దరం చేస్తోందదే సార్! అనవసరంగా పోలీసులొచ్చి జోక్యం చేసుకున్నారు లేకపోతే నా సామిరంగా ఎప్పుడో పరిష్కారమయి పోయేది!" అన్నాడు అందులో ఒకరు.

❀❀

**"నిన్ను తగలెయ్యా** ఒకటే బట్టలషాపులో మూడుసార్లు ఎందుకు దొంగతనం చేసి తగలబడ్డావురా?"

"ఏం చెయ్యమంటావ్? మా ఆవిడకు నేను తీసుకెళ్ళిన చీర నచ్చి చావలేదు.."

❀❀

**"ఎడిటర్ గారూ..** మా మామయ్యగారు చనిపోయిన వార్త మీ పేపర్లో వేయనన్నారట నిజమేనా?"

"నిజమేనండీ.. మా పేపర్‌కి చందాదారులు - కాని వారి మరణ వార్తలు మేము ప్రచురించం.."

"ఎందుకని?"

"మన వూరునుంచి ప్రచురించబడే మా పేపర్ కొనని వారు - ఎలాగూ మాకు చనిపోయిన వారి కిందే లెక్క. కనుక ఇప్పుడు వారు కొత్తగా చనిపోయిందేమీ లేదుగా!"

❀❀

**ఒక పత్రిక ఎడిటర్** ఇంటికి ఉదయాన్నే ఓ రచయిత్రి వచ్చేసింది.

"ఇవిగోండి..నిన్న రాత్రంతా కూర్చుని ఈ నవల రాశాను. చదవమంటారా?" అంది ఆనందంగా.

"సరే చదవండి.." అన్నాడు ఎడిటర్ కళ్ళు నులుముకుని ఆవలిస్తూ.

రెండు పేజీలు చదివేసి, ఓ సారి ఎడిటర్ వంకచూసి జాలి పడిందామె.

"పాపం! నాలాంటి వాళ్ళ మూలాన మీ టైము చాలా వృధా అవుతుందనుకుంటాను. నాలాంటి వాళ్ళ బారినుండి తప్పించుకోడానికి మీరేమీ ఉపాయం ఆలోచించలేదా?" అడిగిందావిడ.

"ఎందుకులేదు! ఇలా ఎవరయినా నా టైము పాడుచేస్తున్నారనుకొన్నప్పుడు మా ఆవిడ 'ఏమండోయ్ నీళ్ళు కాగినయ్' అంటుంది. వెంటనే నేను లేచి స్నానానికన్న వంకతో ఇంట్లోకెళ్ళిపోయి, కాసేపు నిద్రపోయి, ఇంట్లో

పనులన్నీ చూసుకుని, భోజనం వగైరా ముగించి అప్పుడు బయటికొచ్చి అంతవరకూ వాళ్ళు ఇంకా ఇక్కడే కూర్చుని ఉంటే 'సారీ! ఆఫీసుకెళ్తున్నాను' అని చెప్పేసి ఆఫీసుకెళ్ళిపోతాను.." అన్నాడు ఎడిటర్.
సరిగ్గా అదే సమయంలో వాళ్ళావిడ కర్టెన్ వెనుకనుంచి 'ఏవండోయ్ నీళ్ళు కాగినయ్..' అంటూ పిలిచింది.

❀❀

**ఓ తెలుగు దినపత్రిక** తమ కార్యాలయం ముందు బోర్డు రాసి పెట్టారు.
"తెలుగు ప్రజల్లో మూడొంతులమంది మా పత్రిక చదువుతారు!"
మర్నాడు దానికింద మరెవరో రాశారు.
"మిగతా ఒక వంతుమంది.. పాపం! కొంటారు?"

❀❀

**ఓ పేరు మోసిన పెద్దమనిషి** చనిపోయినట్లు ప్రచురించిన వార్త చూసి ఆ పేపర్ ఎడిటర్ కి ఉత్తరం రాశాడు.
"మీ పేపర్ ఎప్పుడూ నిజాలే రాస్తుంటుంది. కనుక, నేను చనిపోయినట్లు ప్రచురించిన వార్త కూడా నిజమే అయ్యుంటుంది. ఎలాగూ నేను చనిపోయాను కాబట్టి ఇకముందు మీ పేపరు కూడా నాకు పంపనవసరం లేదు.."

❀❀

**"నేను నిన్న మీ షాపులో** నవల కొన్నాను గుర్తుందా?" అడిగిందొకావిడ.
"అవునవును.." అన్నాడు షాపు అతను గుర్తిస్తూ.
" ఆనవలలు ఇంకెన్ని ఉన్నాయి మీ దగ్గర?"
"ఎందుకు?"
"అవన్నీ కొంటాను..!"
"కాని - ఒకటే నవల అన్ని కాపీలు కొనడమెందుకు? ఆ రచయిత్రి అంటే అంత ఇష్టమా మీకు?" ఆశ్చర్యంగా అడిగాడు షాపతను.
"ఇష్టమూ కాదు పాడు కాదు..నిన్న కొన్న నవలలో మధ్యన వందరూపాయల నోటు దొరికింది.."

❀❀

**"ఏమిటలా దిగులుగా వున్నావు?"** రామారావ్ సుబ్బారావ్ ని అడిగాడు.

" మా ఆవిడ వారం రోజుల్లో పేకాట మానేయకపోతే విడాకులిచ్చేస్తానని వార్నింగిచ్చింది." విచారంగా అన్నాడు సుబ్బారావ్.

"అరే పాపం..మీ ఆవిడంటే నీకు చాలా ఇష్టమనుకుంటాను.." జాలిగా అన్నాడు రామారావు.

"ఇష్టమా! అది నా ప్రాణం రా బాబూ..నిన్నటితో అదిచ్చిన వారం గడువు తీరిపోయింది..." కళ్ళవెంబడి నీళ్ళు తుడుచుకుని అన్నాడు సుబ్బారావు పేక కలుపుతూ.

"మరిప్పుడేమి చేయదలుచుకున్నావ్?"

"అలాంటి భార్యను వదులుకోవాలంటే ఏమిటోగా ఉంది. కానీ ఏం చేస్తాం? సరేలే రమ్మీ ఆడదామా? ట్రంపా?" అడిగాడు సుబ్బారావు పేకతీసి కలుపుతూ.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**మంత్రిగార్ని** ఇంటర్వ్యూ చేస్తున్నాడు విలేఖరి.

**విలేఖరి:** అప్పటికి, ఇప్పటికి గల మార్పు ఏమిటండీ?

**మంత్రి:** అప్పటి కాలంలో నేను జేబులు కత్తిరించేవాడిని. ఇప్పుడు రిబ్బన్లు కత్తిరిస్తున్నాను.

**మాస్టారు:** ఏరా రామూ! నాకు దగ్గరగా ముందు బెంచీలో కూర్చునే వాడివి, హఠాత్తుగా ఆ చివరి బెంచీలోకి మారిపోయావేం?

**రాము:** మరి దుష్టులకు దూరంగా ఉండాలని మీరేకదా సార్ చెప్పారు!?

**ఇద్దరు మహిళలు** మాట్లాడుకుంటున్నారు.

"వాసన వస్తుంది కదా అని పిల్లలకు పుదీనా పెట్టడం మానెయ్యకూడదు..పిల్లల ఎదుగుదలకు అది బాగా ఉపకరిస్తుంది."

"పుదీనా తినీ తినీ పెరిగి పెద్దయి బలం వచ్చిన తర్వాత? "

" ఆ తర్వాతేముందీ..పుదీనా పెట్టినందుకు చితక తంతారు..అంతే!"

**"నాయనమ్మా** ఈ రోజు స్కూల్లో వందమీటర్ల పరుగుపందెంలో పాల్గొంటున్నాను. నన్ను ఆశీర్వదించవూ?" అడిగేడు మనవడు.

"కాస్త ముందూ వెనక చూసుకుని నెమ్మదిగా పరుగెత్తునాయనా.." అంది నాయనమ్మ.!

**క్లాసులో టీచర్** పిల్లల్ని చదివిస్తున్నారు. "పిల్లలూ..పరీక్షలు దగ్గరికి వచ్చేస్తున్నాయి. దగ్గరికి రావటం కాదు.. క్వశ్చన్ పేపర్లు కూడా ప్రింటింగ్ ప్రెస్ లో ఉన్నాయి. ఈ పాటికి మీరు అన్నీ చదివేసి ఉండాలి. ఇంకా ఏమన్నా అనుమానాలుంటే యిప్పుడే అడగండి.." అన్నారు టీచర్.

క్షణకాలం పాటు క్లాసంతా నిశ్శబ్దంగా ఐపోయింది.

"బాలాజీ ప్రింటింగ్ ప్రెస్‌లో ఉన్న ప్రశ్నా పత్రాలు మనవే కదా టీచర్?" గట్టిగా అరిచాడో వెనకబెంచీ కుర్రవాడు.!

**"లెక్కలన్నీ** కష్టపడి చివరిదాకా చేశావు కానీ..వేటికీ జవాబులు వెయ్యలేదేం?" అడిగింది టీచర్.

"నాకెప్పుడూ తప్పు వచ్చేది అక్కడే టీచర్.." అంది బేబీ సుమతి!




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## చచ్చేదెవరు?

**మరణించబోయే ముందు** శ్రీనివాసరావు తన భార్యతో చెప్పాడు.

"ఒసే.. నేను పోయాక మన బట్టల దుకాణాన్ని పెద్దాడిని చూసుకోమని చెప్పు"

"పెద్దాడికెందుకండి..? రెండో వాడు తెలివిగలాడు. వాడ్ని చూడమని చెబుతాను.." జవాబు చెప్పింది భార్య.

"సరే! చిన్నాడికి నా కారివ్వు.."

"పెద్దాడికి పెద్ద కుటుంబం. వాడికి కారు ఇస్తే మంచిది"

"సరే పెద్దాడికి కారివ్వు. చిన్నాడికి మన ఫ్లాట్ ఇవ్వు"

"చిన్నాడికి అంత ఫ్లాట్ ఎందుకండి? ఈ యింట్లో ఒక పోర్షన్ ఇస్తే చాలు"

"చూడు పార్వతి, చచ్చేది నువ్వా లేక నేనా?" చిరాగ్గా, కోపంగా అరిచాడు శ్రీనివాసరావు.

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**క్లబ్‌లో ఇద్దరు పేకాడుతున్నారు**
"నేను గెలిచాను.." అన్నాడొకడు హఠాత్తుగా!
"ఏముంది నీదగ్గర?" అడిగాడు రెండోవాడు.
"మూడు ఆసు ముక్కలు"
"అయితే నేనే గెలిచాను. నువ్వు కాదు.." అన్నాడు రెండోవాడు.
"నీ దగ్గరేమున్నాయి?"
"రెండు ఎనిమిదులు - ఒక లోడ్ అయిన పిస్టల్!"
రెండు నిమిషాలు నిశ్శబ్దంగా వున్న తరువాత మొదటివాడు మాట్లాడాడు.
"నువ్వే గెలిచావ్! చాలా 'లక్' ఉంది నీకు-"

❀❀

**ఒక కంపెనీ తాలూకు** జనరల్ మేనేజర్ హఠాత్తుగా ఓ బ్రాంచి కొచ్చి తనిఖీ మొదలుపెట్టాడు.
"ఏడి? కాషియర్ కనిపించడేం?" ఆఫీసంతా తిరిగాక బ్రాంచి మేనేజర్ని గదమాయిస్తూ అడిగాడాయన.
"రేసుల కెళ్ళాడండి.." భయంగా సమాధానం ఇచ్చాడు మేనేజర్.
"ఏమిటీ? ఆఫీసు సమయంలో రేసుల కెళ్ళాడా!" ఉగ్రుడైపోతూ అడిగాడాయన.
"అవున్సార్! కాష్ బేలెన్స్ సరిచేయడానికి ఇదే అతనికి ఆఖరి అవకాశం పాపం!" జాలిగా అన్నాడు బ్రాంచి మేనేజర్.

❀❀

**ఓ గుమాస్తా** ఆ రోజు ఆఫీసుకి రావడంతోనే తన టేబిల్ పూల గుత్తులతో అలంకరించి, అగరొత్తులు వెలిగించి, ఓ పెద్ద కేక్ తెచ్చి టేబిల్ మీద వుంచి ఆఫీసర్ దగ్గరకెళ్ళాడు.
"సార్! మీరు శ్రమ అనుకోకపోతే కేక్ కట్ చేయాలి." అన్నాడు ఆనందంగా!
"ఏమిటి సంగతి?" ఆశ్చర్యంగా అడిగాడు ఆఫీసరు.
"నాకు ఆఖరిసారి జీతం పెరిగి పదేళ్ళయిపోయింది ఇప్పటికి - అందుకని పండుగ జరుపుకుంటున్నాను.."

❀❀

**"ప్రపంచంలోని** నిరుద్యోగ సమస్యకు ఒక పథకం తయారు చేశానంటావ్?"
"అవునండి.."
"ఏమిటది?"
"సముద్రానికి ఒక వైపు స్త్రీలను, మరో వైపు పురుషులను ఉంచుతాం.."
"అయితే వాళ్ళేం చేస్తారంటావ్?"
""కష్టపడి పడవలు తయారు చేసుకునే పనిలో పడతారు.."

❀❀

**"ఇంతకు ముందు** ఉద్యోగం చేసిన చోట ఇంక్రిమెంట్ ఎంత ఇచ్చేవాళ్ళు?"
"ఐదువేలు.."
"శెలవులు?"
"వారానికి రెండు రోజులు శెలవు. అవికాక సంవత్సరానికి పాతికరోజులు కాజువల్ లీవు, రెండు నెలలు ఎర్నడ్ లీవు, నెలరోజులు సిక్ లీవు, పదివేలు బోనసు.. వగైరా వగైరా.."
"మరి అలాంటి దివ్యమైన ఉద్యోగం ఎందుకు మానేశావ్?"
"నేనెందుకు మానతానండీ..కంపెనీనే దివాల తీసింది.."

❀❀

**ఆ వూళ్ళోకి సర్కస్ వచ్చింది.** మొదటి ప్రదర్శనలోనే సింహం ఫీట్స్ చేయించే అతన్ని గుటుక్కున మింగేసింది. మర్నాడు ఉద్యోగం కోసం అప్లికేషన్స్ వాచ్చాయి మేనేజర్‌కి. ఇంటర్వ్యూలో ఒకే ఒక వ్యక్తికి జంతువులకి శిక్షణ ఇచ్చే అనుభవం ఉన్నట్లు తెలిసింది. కాని అతను చాలా పొట్టిగా చిన్నకుర్రాడిలా కనిపించాడు.
"కాని నువ్వు మరీ చిన్న కుర్రాడిలా ఉన్నావు కదా! ఈ ఉద్యోగం చేయగలవా?" అనడిగాడు మేనేజర్.
"అక్కడే ఉంది సార్ రహస్యం! క్రూర జంతువులన్ని కూడా అలాగే అనుకుంటాయ్. ఇంకొంచెం పెరిగి పెద్దయ్యాక తినేద్దాంలే అని ఎప్పటికప్పుడు వదిలేస్తుంటాయ్. నేనేమో పొట్టివాణ్ణి కదా..ఎప్పటికీ ఇలాగే వుండి పోతాను.." నవ్వుతూ అన్నాడతను!

❀❀

**"ఉద్యోగమేమయినా** దొరికిందోయ్?"
"ఇంకా లేదండి.."
"మరేం చేయాలనుకుంటున్నావ్?"

"కష్టపడి పనిచేసి పొట్ట పోషించుకోవాలనుకుంటున్నానండి.."
"మంచు ఆలోచన పోటీలేని దదొక్క ఉద్యోగమే!"

**"మీ అబ్బాయికి** ఉద్యోగం దొరికిందా?"
"ఇంకా లేదు.."
"మరేం చేయదలుచుకున్నావ్?"
"వృద్ధాప్యపు పింఛన్ కోసం అప్లికేషన్ పెడుతున్నాను.."

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఒళ్ళంతా ఆ గాయాలేంటి సుబ్బారావు గారూ?** ఎలా జరిగింది ప్రమాదం?" కంగారుగా అడిగాడు డాక్టర్.
"పిల్లలతో కలిసి పార్క్‌కి వెళ్ళానండి..అక్కడ రోలర్ కోస్టర్ ఎక్కాను. అది ఎత్తుకి వెళ్ళగానే అక్కడో బోర్డు కనిపించింది. అక్షరాలు మరీ చిన్నవిగా ఉంటే లేచి నిలబడి చూశా. ఇంతలో పైనున్న ఊచలు తలకి తగిలి కిందపడ్డా.." అన్నాడు సుబ్బారావు.
"ఇంతకీ ఆ బోర్డుపై ఏమని రాసుంది?" డాక్టర్ అడిగాడు.
"రోలర్ కోస్టర్‌లో నిలబడరాదు అని!"

**సముద్రం ఒడ్డున తపస్సు చేస్తున్నాడు ఓ భక్తుడు.** అతడి భక్తికి ముగ్ధుడై భగవంతుడు ప్రత్యక్షమయ్యాడు.
"భక్తా! ఏ వరం కోసం ఈ తపస్సు" అని అడిగాడు దేవుడు.
"మా ఆవిడకి షాపింగ్ పిచ్చి. రోజూ బజారుకి తీసుకెళ్ళమంటోంది. అందుకే మా ఇంటిని షాపింగ్ కాంప్లెక్స్‌గా మార్చేయ్ స్వామీ.."
"అది కష్టమైన పని నాయనా.. సిమెంట్ కొనాలి. ఇంజినీర్లు ఉండాలి..కూలీలని తేవాలి..ఐరనూ..కలపా. అబ్బో చాలా పెద్ద తతంగం. వేరే ఏదైనా కోరుకో..!"

"నాభార్య ఒక్కోసారి ఎందుకు కోపంగా ఉంటుంది? ఎప్పుడు ఆనందంగా ఉంటుంది? నాతో అదోలా ఎందుకు మాట్లాడుతుంది? అసలు ఆమె మనసులో ఏముంది?"
"రెండంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్ సరిపోతుందా నాయనా?" తక్కున అడిగాడు దేవుడు.

❀❀

**వెంగళ్రావ్ కుర్చీలో** కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. అతడి భార్య వెనకనుంచి వచ్చి తపీమని కొట్టింది.
"అబ్బ..ఎందుకలా కొట్టావ్?" అనడిగాడు.
"మీ షర్టు జేబులో ఓ చీటీ దొరికింది. దానిపై సువర్ణ అని రాసుంది. ఎవరా పిల్ల?" నిలదీసింది.
" ఓ..అదా.. గతవారం రేసులో నేను పందెం కాసిన గుర్రం పేరు అది..."
"అయ్యో క్షమించండి. మిమ్మల్ని అపార్థం చేసుకున్నాను.." అంటూ బాధపడిపోయింది.
రెండు రోజుల తర్వాత టీవీ చూస్తూ కూర్చున్నాడు వెంగళ్రావ్. ఈ సారి ఓ పేద్ద కర్రతో వీపుపై 'దాబ్' మని కొట్టిందామె.
"అమ్మో..మళ్ళీ ఏమైందే?"
"ఇందాక మీ గుర్రం ఫోన్ చేసింది.!"

❀❀

**"హలో ఆంటీ నా పెళ్ళి నిశ్చయం అయింది."**
"కంగ్రాట్స్"
"నాక్కాబోయే శ్రీవారు కూడా మీ వారి లాగే వాలీబాల్ ఛాంపియన్"
"అలాగా..ఐతే నీకు చాలా చెప్పాలి. వాళ్ళని ఎప్పుడు హుషారు చెయ్యాలో, ఎలా కంట్రోల్ చెయ్యాలో..అదో పెద్ద టెక్నిక్ తెలుసా?"
"అందుకే కదాంటి..మీకు ఫోన్ చేసింది. ఆ టెక్నిక్‌లు ఏంటో కాస్త నాకు చెప్పరూ!?"
"అది చెప్పేది కాదమ్మా.నీ పెళ్ళికి ప్రెజెంటేషన్‌గా ఇస్తాలే.."
"సరే ఆంటీ థాంక్యూ.."
కొన్ని రోజుల తర్వాత పెళ్ళి జరిగింది.
పెళ్ళికి ఆ ఆంటీ ఇచ్చిన ప్రెజెంటేషన్ - విజిల్!!

❀❀

**"అయ్యా గత ముప్పై ఏళ్ళుగా మీ దగ్గర పనిచేస్తున్నాను.** కనీసం ఒక్కసారైనా నా జీతం పెంచాలని మీరెందుకు అనుకోరు?"

"గత ముప్పై ఏళ్ళుగా మీరు ఉద్యోగంలో ఉండడానికి కారణం అదేనని మీరెందుకనుకోరు?"

**"రచయిత కుక్కుటేశ్వర రావును అరెస్ట్ చేశారట!"**

"ఏం ? ఎందుకని?"

"అసలు పేరుతో ఒక పెళ్ళి, కలం పేరుతో ఇంకో పెళ్ళి చేసుకున్నాడట!"

**"ఏంటి గురూ** ఎన్నడూ లేనిది ఇవ్వాళ మారువేషంతో దొంగతనానికి బయలుదేరావేంటి?"

"ఇవాళ కన్నం వేయబోయేది మా యింటికే.."

"???"

**"కట్నం పాతిక వేలేగా!** అదనంగా పదిరూపాయిలిచ్చారేంటి?" పెళ్ళి కొచ్చిన బంధువు ఆశ్చర్యపోతూ అడిగాడు.

"ఓ అదా.. మా అల్లుడు ఆటోడ్రైవర్లే.. మీటర్ మీద పదన్నమాట.."




# నెలనెలా నవ్వుల పండుగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## అద్భుతదీపం

**వెంగళ్రావు ఇల్లు సర్దుకుంటుంటే** అటకమీద ఈ పాత లాంతరు కనిపించింది. దాన్ని తుడుస్తుంటే అకస్మాత్తుగా ఓ బ్రహ్మరాక్షసి ప్రత్యక్షమయి అడిగింది.

"నన్నెందుకు పిలిచావు? మూడు కోరికలు అడుగు..తీరుస్తాను."

అది అల్లావుద్దీన్ అద్భుతదీపంగా గ్రహించిన వెంగళ్రావు సంతోషపడుతూ అడిగాడు.

"నా మొదటి కోరిక . నాకో బీరు సీసా కావాలి. అందులోంచి ఎంత ఒంపినా ఖాళీ అవకూడదా సీసా"

"అలాగే.." అని బ్రహ్మరాక్షసి తన చేతిలో ప్రత్యక్షమయిన కింగ్ ఫిషర్ బీర్ సీసానిచ్చింది. వెంగళ్రావు దాన్ని ఎన్నిసార్లు గ్లాసుల్లో పోసినా ఆ సీసాలోని బీర్ ఖాళీ కాకపోవడంతో తృప్తిపడి చెప్పాడు.

"ఇందులో మోసం లేదు. ఇలాంటి సీసాలే మరో రెండు ఇవ్వు"

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**నెలరోజుల తర్వాత** ఆఫీసుకొచ్చి పదిరోజులు శెలవు అడిగాడు రమణారావు.

"ఇవాళేగా వచ్చిందీ మళ్ళీ శెలవెందుకు?" కోపంగా అడిగాడు మేనేజరు.

"పెళ్ళి చేసుకుంటున్నా సార్..!" తాపీగా సమాధానమిచ్చాడు రమణారావు.

"నెలరోజులు శెలవు వున్నపుడు పెళ్ళెందుకు చేసుకోలేదు మరి?"

బాగుందండోయ్....సరదాగా గడపడానికి శెలవుతీసుకుంటే, పెళ్ళి చేసుకోమంటారా? ఇంకా నయం?" నిష్ఠూరంగా అడిగాడు రమణారావు.

**సంగీత్ టాకీస్‌లో ఫిలిం ఫెస్టివల్ ఏర్పాటయింది.**

లెక్చరర్ గోపాలావు సీజన్ టికెట్ బ్లాకులో కొని వారం రోజులు శెలవు అప్లయ్ చేశాడు.

"నాకు దృష్టిపోయింది. డాక్టరు కంటికి ఆపరేషను చేయించుకోవాలన్నాడు.." అని కారణం రాశాడు చీటీలో.

ప్రిన్సిపాల్ గోపాలావుని తన ఆఫీసుకి రమ్మని కబురుచేశాడు.

లోపలికి వచ్చి కూర్చోమనగానే కుర్చీలేనిచోట కూర్చోబోయి వెనక్కి పడ్డాడు గోపాలావు.

ప్రిన్సిపాల్ ఎంతోబాధపడి "శెలవు గ్రాంటయింది...." అన్నాడు జాలిగా.

గోపాలావు గోడవేపు తిరిగి నమస్కరించి ప్రిన్సిపాల్ వేపు నడవసాగాడు. ప్రిన్సిపాల్ మరింత జాలిపడి ప్యూన్‌ని తోడిచ్చి గోపాలావుని ఇంటికి పంపించాడు.

మర్నాడు సంగీత్ టాకీస్‌కి ఉదయం ఆట సినిమాకెళ్ళాడు గోపాలావు. కుర్చీలో కూర్చుని పక్కకు చూస్తే ప్రిన్సిపాల్ కనిపించాడతనికి. వెంటనే తమాయించుకుని ప్రిన్సిపాల్‌తో -

"సార్! ఈ డబుల్ డెక్ బస్ నాంపల్లి వెళుతుందా?" అనడిగాడు అమాయకంగా.

**"అయ్యా..నేను మీకివ్వాల్సిన బాకీ కింద ఓ చెక్కి పంపియున్నాను.** అది అంది యున్నదా లేదా?" అని చాలాకాలం తర్వాత ఋణదాతకు ఉత్తరం రాశాడు చారి.

"ఒకసారేం నాయనా! రెండుసార్లు అందింది. మొదటిసారి నీ దగ్గరనుంచి..రెండో సారి బ్యాంకు నుంచి.."
తిరుగు టపాలో జవాబు వచ్చిందతనికి.

❀❀

**శ్రీమన్నారాయణ పదేళ్ళనుంచి రైల్వేలో** టెంపరరీ ఉద్యోగం చేస్తున్నాడు. ఓ రోజు అకస్మాత్తుగా అతని ఉద్యోగం పర్మినెంట్ అయినట్లు ఆర్డర్సు వచ్చాయి. వెంటనే ఆనందంగా ఇంటికి పెరుగెత్తికెళ్ళి భార్యతో ఆ విషయం చెప్పాడతను.
"అయితే మరి జీతం ఏమయినా పెరుగుతుందా?" ఉత్సాహంగా అడిగిందామె.
"అబ్బే ఒక్క పైసా కూడా పెరగదు..." నీళ్ళు కారిపోతూ అన్నాడు శ్రీమన్నారాయణ.
"మరింకా ఉపయోగమేమిటి? ఓ పక్క ఇప్పటికే పరమదరిద్రం అనుభవిస్తున్నాం కదా..."
"అవును ఇంతవరకూ దరిద్రం తాత్కాలికంగా అనుభవించాం. ఇవాళ్టినుంచి మరి దాన్ని శాశ్వతం చేశారు రైల్వేవాళ్ళు.."

❀❀

**ఓ కంపెనీలో 'గ్రూప్ ఇన్సూరెన్స్' స్కీమ్ ప్రారంభించాలని** అందరూ నిర్ణయించుకున్నారు. అందరూ సంతకం చేశారు కానీ ఒక్క కార్మికుడు మాత్రం సంతకం చెయ్యలేదు. అందరూ సంతకం చెయ్యకపోతే ఆ స్కీమ్ ప్రారంభించడానికి వీల్లేదు. అతనిని సంతకం చెయ్యమని ఎంతో బ్రతిమాలాడు ఫోర్‌మేన్. అయినా ఒప్పుకోలేదు. అతని తోటి కార్మికులు అతనికెంతగానో నచ్చజెప్పారు. అయినా ఫలితం లేకపోయింది. చివరకి కంపెనీ యజమాని అతన్ని పిలిపించాడు.
" ఇదుగో ..చూడు నీకు అయిదు నిమిషాలు టైమిస్తున్నాను. ఈలోగా సంతకం చెయ్యకపోతే నీ ఉద్యోగం పీకి పారేస్తాను.." అన్నాడు కోపంగా.
వెంటనే ఠకీమని సంతకం చేశాడతను.
" మరి ఇదే పని ఇంతకు ముందు చెయ్యొచ్చన్నావ్?" అడిగాడు యజమాని.
" ఆ స్కీమ్ గురించి మీరు చెప్పినంత వివరంగా ఎవరూ చెప్పలేదు కదండీ మరి!"

❀❀

**రైల్వే ఆఫీసు పక్కనే** లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసు ఉంది ఓ వూళ్ళో. కిటికీలోంచి ఇన్సూరెన్స్ ఆఫీస్ కిటికీలోకి తదేకంగా చూస్తూన్న సుబ్బారావ్‌ని రమణమూర్తి పలకరించాడు.

"ఏమిటి అలా చూస్తున్నావ్?"

"వాళ్ళ పని తీరుతెన్నులు! నేను గంటసేపటి నుంచి కనిపెడుతున్నాను. ఆ ఇన్సూరెన్స్ ఆఫీసువాళ్ళు కబుర్లు చెప్పుకోవడం తప్పితే ఒక ఫైలు కూడా ముట్టుకోలేదు ఈ గంట సేపట్లో.." ఆశ్చర్యంగా అన్నాడు సుబ్బారావ్.

❀❀

**ఒక కంపెనీ సేల్స్‌మేన్ టూర్ కెళ్ళి** బందర్లో సైక్లోన్లో ఇరుక్కుపోయాడు. బందరు మిగతాదేశం నుంచి సైక్లోన్ వల్ల కట్ ఐపోయింది. వెంటనే తన కంపెనీ హెడ్‌క్వార్టర్స్‌కి టెలిగ్రామిచ్చాడతను.

"సైక్లోన్ వల్ల బందర్లో చిక్కుకుపోయాను. మరో పదిహేను రోజులగ్గాని రోడ్ ట్రాఫిక్ నడవదు. ఏం చేయమంటారో టెలిగ్రామ్ ద్వారా తెలియచేయండి.."

వెంటనే సమాధానం వచ్చిందతనికి..

"లోగడ ఇరవై రోజులు శెలవులు కావాలని అడిగావు కదా..ఇవాళ్టినుంచే ప్రారంభించు.."

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**బాస్:** ఏమయ్యా ఉదయం ఆఫీసుకి రాలేదు?

**ఉద్యోగి:** మా ఆవిడ మేకప్ ఎలా ఉందో చెబితే గానీ వెళ్ళనివ్వనని మొండికేసింది సర్..

**బాస్:** ఆ ముక్క చెప్పడానికి మూడు గంటలు పట్టిందా?

**ఉద్యోగి:** నేను ఆఫీసుకి బయలుదేరే ముందే ఆమె మేకప్ మొదలుపెట్టింది సర్..

❀❀

**"ఏంటీ..తలంతా బొప్పి కట్టి వాచిపోయింది?"** వెంగళ్రావుని అడిగాడు స్నేహితుడు.

'ఆс..ఏమీలేదు. గోడమీద వాలిన దోమల్ని రాళ్ళతో కొడదామని ట్రై చేస్తుంటే బ్రష ఉపయోగించమని సలహా యిచ్చింది మా ఆవిడ.."

**"పెళ్ళైన దగ్గర్నుంచి చూస్తున్నా..**ఎప్పుడూ నాకు, నాది అంటావు కానీ మనది, మనకు అనవేమిటీ?" భార్యపై చికాకు పడ్డాడు వెంగళ్రావు.

"సరే..అలాగే కానీండి..బజారుకు వెళ్ళి మనకు గాజులు, మల్లెపూలు తీసుకురండి.." వెంగళ్రావు భార్య సమాధానం.!

**బుడుగు:** ఇంకా నయం దేవుడు నన్ను ఫ్రాన్సులో పుట్టించాడు కాదు..ఎంత కష్టపడాల్సొచ్చేదో..?

**నాన్న:** ఏమిటా కష్టం?

**బుడుగు:** ఇప్పటికే ఇంగ్లీష్ నేర్చుకోలేక చస్తున్నా...అప్పుడు ఫ్రెంచ్ కూడా నేర్చుకోవాల్సి వచ్చేది. ఎంత కష్టమో కదా..

**"ఇది పగలు సోఫాలాగా** కూర్చోవడానికి, రాత్రి మంచంలా పడుకోవడానికి ఉపయోగపడుతుంది.." చెప్పాడు సేల్స్‌మేన్.

"నాకు ఇది సరిపోదయ్యా..పగలు మంచంలా, రాత్రి సోఫాలా పనికొచ్చేది ఉంటే చూపించు. నాది నైట్ డ్యూటీ.." చెప్పాడు వెంగళ్రావు.

**థియేటర్లో సినిమా చూస్తున్నాడు ప్రాణేశ్వర్.** ఆ వరుసలో అతడిదే మొదటి సీటూ. సినిమా మధ్యలో ఒకలావుపాటావిడ అతడి కాళ్ళను తొక్కుకుంటూ బయటికి వెళ్ళింది. 'అమ్మా' అనుకుని ఆవిడ్ని తిట్టుకుని మళ్ళీ సినిమాలో మునిగిపోయాడతను. కాస్సేపటికి చేతిలో ఏవో తినుబండారాలతో ఆవిడ ప్రాణేశ్వర్ వద్దకు వచ్చింది.

"ఇంతకు ముందు మీకాలిని ఎవరైనా తొక్కుకుంటూ వెళ్ళారా?" అనడిగింది.

ఆవిడ సారీ చెప్పడానికి అడిగిందేమో అనుకుని 'అవునండీ' అన్నాడు ప్రాణేశ్వర్.

"అయితే నా సీటు ఈ వరుసలోనే ఉంది.." అనుకుంటూ మళ్ళీ ప్రాణేశ్వర్ కాలు తొక్కుకుంటూ వెళ్ళిపోయిందావిడ.

**"దుప్పట్లు శుభ్రంగానే ఉన్నాయి కదా?"** హోటల్ గదిలో పడుకోడానికి సిద్ధమవుతూ అడిగేడు కస్టమర్.

"నేనే వాటిని ఈ రోజే స్వయంగా ఉతికేను సార్..మీకు నమ్మకం లేకపోతే పడుకుని చూడండి..ఇంకా తడిగానే ఉంటాయి.."

**ఇనప్పెట్టె తెరుస్తుండగా** కేకవెయ్యబోతున్న పెద్దమనిషితో " నీకు డబ్బు కావాలా లేక నీ జీవితం కావాలా?" అని కత్తి చూపిస్తూ బెదిరించి అడిగేడు దొంగ.

"జీవితం కావాలంటే నువ్వే తీసుకోవయ్యా బాబూ..ముసలి తనంలో అవసరం వస్తుందని డబ్బు దాచుకున్నాను. అది మాత్రం నాకే కావాలి.." చెప్పాడా పెద్దమనిషి




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# పోలీసు పోలిక

**ఆ పేటలో దొంగతనాలు** ఎక్కువగా జరుగుతున్నాయి. ఆ దొంగ గురించి విచారణ జరుపుతూ, ఆ సందులో ప్రతి ఇంటికీ వెళుతున్నాడు మఫ్టీలో ఉన్న ఓ పోలీస్ ఉద్యోగి.. ఓ ఇంటి తలుపు తట్టాడు..

ఓ ముసలావిడ తలుపు సగం తెరిచి అతనివంక అనుమానంగా చూస్తూ అడిగింది.

"ఎవరు కావాలి?"

తనే ఆ దొంగ అని ఆమె అనుమాన పడుతోందని గ్రహించి, అందుకు చిన్నగా నవ్వి తన ఐడెంటిటీ కార్డుని చూపించాడు.

ఆవిడ ఆ కార్డులోని ఫోటోవంక చూసి తిరిగి ఇచ్చేస్తూ చెప్పింది

"యస్! ఇతన్ని ఇదివరకోసారి చూశాను. కాని ఎక్కడ చూసానో గుర్తులేదు.."

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**ఒక పిసినారి** ధనవంతుడి దగ్గరకు చందాకోసం వచ్చాడో పెద్దమనిషి.

"మీరే ఊళ్ళోకెల్లా గొప్ప ధనవంతులు. మీరు ఘనంగా దానం చేయకపోతే ఇంకెవరిస్తారు?" అన్నాడా పెద్దమనిషి.

"నాకు డబ్బుందన్న విషయం మీరు తెలుసుకున్నారు. మీకు తెలీని విషయాలు కూడా చెబుతాను వినండి. నా ముసలితల్లి, అయిదేళ్ళ నుంచి ఆసుపత్రిలో ఉంది. విధవరాలైన నా చెల్లెలు పదిమంది పిల్లలతో వేరే ఆధారం లేకుండా ఉంది. ఇద్దరు తమ్ముళ్ళు వ్యాపారంలో నష్టపోయి అప్పులపాలయ్యారు. ఇప్పుడు చెప్పండి..ఇంకా చందాలేం ఇవ్వగలను?"

పెద్దమనిషి నొచ్చుకున్నాడు.

"క్షమించండి! మీకింత ఖర్చుందని నాకు తెలీదు.."

"దమ్మిడీ ఖర్చులేదు. నేన్చెప్పేదేమిటంటే నా వాళ్ళు ఇంతమంది ఇన్ని ఇబ్బందుల్లో ఉన్నా, నేను వాళ్ళకి ఒక్క పైసాకూడా ఇవ్వలేదు. ఇంకమీకు చందా ఎలా ఇస్తాననుకున్నారు.?" అని పక్కకు చూసే సరికి ఆ పెద్దమనిషి కనిపించలేదు.

**"ఇంత ధనవంతుడివైపోయావు కదా**. నువ్వు బీదాడిగా వున్నప్పటి స్నేహితులు ఎవరైనా కనబడితే సహాయం చేస్తావా?"

"అప్పుడు నా కసలు స్నేహితులుంటే కదా!"

**ఒక బిజీ వ్యాపారస్తుడు** పనంతా ముగిశాక సాయంకాలం చీకటి పడుతోండగా ఒక భీమా ఏజంటుకి మాట్లాడే అవకాశం యిచ్చాడు. ఏజంటు లోపలికొచ్చి నమస్కరించి కూర్చున్నాడు.

"చూడవోయ్ నేను చాలా బిజీ మనిషిని! నీలాంటివాడిని అసలు లోపలకు రానివ్వడమే అదృష్టంగా భావించాలి. ఉదయంనుంచి కనీసం పాతికమంది ఏజంట్లను టైము లేదని గెంటేశాను తెలుసా?"

"తెలుసండి!" వినయంగా అన్నాడా ఏజంటు " ఆ పాతికమందిని నేనే!"

**ఓ భిక్షాధికారి** ఓ లక్షాధికారిని చూడ్డానికెళ్ళాడు.

"మీరింత తొందరగా ఎలా లక్షాధికారి అయ్యారో చెబితే నేనూ కాపీ కొడదామనుకుంటున్నానండి.." అన్నాడు భిక్షాధికారి.

"ఒక్క నిమిషం.." అని లెక్క పూర్తిచేశాడు లక్షాధికారి. "అమ్మో..ఇన్ని జామపళ్ళు ప్రతిరోజూ వృధా అవుతున్నాయా? " అని గుండెలు బాదుకుని జారినూతిలో పడిపోయాడు.

"అరరె.. " అంటూ నూతిలోకి తొంగిచూశాడు భిక్షాధికారి.

లక్షాధికారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జారిపోతున్న నూతి ఒరలను గట్టిగా పట్టుకున్నాడు. ఏ క్షణంలో అయినా మునిగిపోయేందుకు సిద్ధంగా ఉన్నాడు.

"దూరంగా మీ తోటలో పనిచేస్తున్న పనివాళ్ళను పిలుచుకు రమ్మంటారా?" అడిగాడు భిక్షాధికారి గాభరాగా!

"టైమెంతయిందిప్పుడు?" అడిగాడు లక్షాధికారి దీనంగా.

"నాలుగయింది.." అన్నాడు భిక్షాధికారి.

అలాగయితే అప్పుడే పిలవకు. నేనిచ్చే డబ్బుకు వాళ్ళు అయిదింటివరకూ పనిచేయాలి. లేకపోతే నాకు చాలా నష్టం. అంతవరకీ ఇలాగే వేలాడుతూ ఉంటాను.." అన్నాడు లక్షాధికారి.

భిక్షాధికారి ఆనందంగా ఇంటికెళ్ళి డైరీలో రాసుకున్నాడు. "లక్షాధికారి కావాలంటే నూతిలో పడిపోయినా సరే పనివాళ్ళని పిలవకూడదు.."

**ఓ పిసినారి** లక్షాధికారి కారు కొనడానికి కెళ్ళాడు.

"ఈ కారు కొనండి సార్! చాలా అద్భుతమైన కారు. చెంచాడు పెట్రోలు పోస్తే చాలు నూట ఎనభై రెండు కిలోమీటర్లు పరుగెడుతుంది.." అన్నాడు సేల్స్‌మాన్.

"పెద్ద చెంచానా, చిన్న చెంచానా?" అనుమానంగా అడిగాడు లక్షాధికారి.!

**"అయ్యయ్యో..**మీరు మరోరెండు రోజులు ముందు పుట్టి ఉంటే ఎంత బాగుండేదండీ.." అంది భార్యామణి నక్షత్ర ఫలాలు చూస్తూ..

"ఎందుకే?"

"ఎందుకేమిటీ చక్కని తెలివితేటలు, చక్కగా మాట్లాడే నేర్పు, అదృష్టం..ఉదారగుణం.. ఇవన్నీ అలవడి ఉండేవి.."

❀❀

**సుబ్రహ్మణ్యం** బాల్కనీలో కూర్చుని భార్యను హడావిడిగా పిలిచాడు.

"అదుగో.. ఆ బ్లూ చీర కట్టుకుని వెడుతోన్న అమ్మాయిని చూశావా? ఆ అమ్మాయితోనే చంద్రంగాడు ప్రణయ కలాపాలు జరుపుతోంది..!'

ఆమె పరుగుతో చేస్తున్నపని వదిలేసి బాల్కనీలోకొచ్చి ఆత్రుతగా రోడ్డుమీదకు చూసింది.

"మీ తెలివి మండినట్లే ఉంది. ఆమె చంద్రం భార్యే!" అంది నిరాశగా!

"ఇప్పుడు కాదని ఎవరన్నారు?"

తాపీగా అన్నాడతను.

❀❀

**లోకజ్ఞానం** బొత్తిగా లేని టి.కె.బాబూరావ్ పేపర్ చూస్తూ భార్యని పిలిచాడు

"ఏమేవ్! హిప్నాటిజం అంటే ఏమిటి?" అడిగాడు ఆమె వచ్చాక.

"ఆ మాత్రం తెలీదా? అవతలి మనిషిని లోబరుచుకుని వాడితో మనం చెప్పినట్లల్లా చేయించడం"

"అదేమిటి? దాన్ని పెళ్ళి అని కదూ అంటారు?" ఆశ్చర్యపోతూ అడిగాడు బాబూరావ్!

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**వెంగళ్రావుకి** ఒకమ్మాయి నచ్చింది. నాలుగైదురోజులు ఆమెని వెంబడించి, ఓరోజు ధైర్యం చేసి ముద్దు పెట్టుకున్నాడు.

"రాస్కెల్..ఏమిట్రా నువ్వు చేస్తున్నపని?" అని అరిచిందామె!

"నేనా? బట్టలకొట్టులో గుమాస్తాగా చేస్తున్నా" వెంటనే అన్నాడు వెంగళ్రావు.

❀❀

**వెంగళ్రావు,** వాళ్ళ బావా ఓ సారి ఆఫ్రికా అడవుల్లోకి షికారుకు వెళ్ళారు. అకస్మాత్తుగా ఒక సింహం ఎదురైంది. వాళ్ళ బావ ఓ పెద్దరాయి తీసుకుని సింహం మీదికి విసిరేశాడు. దాంతో రెచ్చిపోయిన సింహం వాళ్ళ మీదకు లంఘించసాగింది. బావ పరిగెడుతూ వెంగళ్రావుని కూడ పరుగెత్తమని హెచ్చరించాడు..

"నేనెందుకు పరుగెత్తాలి ..బావా..రాయి వేసింది నువ్వుకదా.." అని అక్కడ నుంచి కదల్లేదు వెంగళ్రావు.

❀❀

**"చాలా రోజుల్నుంచి** చూస్తున్నా..ఎందుకురా, రోజూ కోడికి వేడినీళ్ళు తాగిస్తున్నావ్?" కొడుకుని అడిగాడు తండ్రి.

"అమ్మ గుడ్డు ఉడికించి ఇచ్చేప్పటికి ఆలస్యమైపోతోంది నాన్నా.. అందుకే డైరెక్టుగా ఉడికిన గుడ్డును పెడుతుందని.." చెప్పాడు కొడుకు!

❀❀

**ఒకడ్ని** బాగా తన్నడానికి ఓ రౌడీని మాట్లాడుకున్నాడో మోతుబరి.

"అతడు గాంధేయవాది. ఒక చెంపమీద కొడితే రెండో చెంప చూపిస్తాడు. అప్పుడు నువ్వు బిత్తరపోకుండా ముందే చెబుతున్నాను ఎందుకైనా మంచిదని.."

"మీరు నా గురించి తక్కువ అంచనా వేస్తున్నారు. నేనొక దెబ్బకొడితే రెండో చెంపని చూపించడానికి అతను స్పృహలో ఉండడు.."

❀❀

**"నువ్వూ మీ ఆయనా** తమిళం నేర్చుకుంటున్నారట..ఏంటి విషయం?"

"ఏం లేదూ.. ఈ మధ్య చెన్నైకి వెళ్ళినప్పుడు అక్కడ ఓ పిల్లాడిని దత్తత చేసుకున్నాం కదా. వాడికి మాటలు వచ్చి మాట్లాడేలోపు మాకు తమిళం రాకపోతే ఎలా..వాడి మాటలు మాకు అర్థం కావాలి కదా!"

❀❀

**"రోజు రోజుకీ** మా వాడి పిచ్చి ముదిరిపోతోందిరా"

"ఏం చేశాడేమిటి?"

"నుదుటి మీదగాయం చేసుకొచ్చాడు..ఏం జరిగిందిరా అని అడిగాను..నన్ను నేను కొరుక్కున్నాను..అన్నాడు "

"అసలు ఈ భూమ్మీద ఎవరికైనా తన నుదురు తను కొరుక్కోవడం సాధ్యమేనా?"

"అదే ప్రశ్న నేనూ అడిగాను.."

"ఏమన్నాడు..?"

"భూమ్మీద సాధ్యం కాదు కాబట్టే కుర్చీ మీద నిలుచుని నా నుదురు నేను కొరుకున్నాను..అన్నాడు"

❀❀

**కానిస్టేబుల్ కాంతారావు** సైకిల్ మీద డబుల్స్ వెళ్తున్నారని శాస్త్రి, శర్మలకు ఫైన్ వేశాడు. డబుల్స్ వెళ్ళడం తప్పుకాదని వీళ్ళు, తప్పేనని కాంతారావూ చాలా సేపు వాదించుకున్నారు. విసిగిపోయిన శాస్త్రి, శర్మ "సరేనండి..కేసు బుక్ చేయండి..ఏం జరుగుతుందో చూద్దాం దేవుడు మాతో ఉన్నాడు.." అన్నారు.

కాంతారావు ఉలిక్కి పడ్డాడు.."అయితే త్రిబుల్స్ వెళ్తున్నారన్నమాట! మీకింకా ఎక్కువ ఫైన్ వేయాలయితే!.."

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# ఋజువు చెయ్యండి..!

**లా కాలేజీలో** రుజువులు, సాక్ష్యాలూ బోధించే ప్రొఫెసర్ తన విద్యార్థులకి క్లాసులో ఒక టెస్ట్ పెట్టాడు. బోర్డుమీద క్రింద ప్రశ్న రాసి దానికి సమాధానం వ్రాయమని కోరాడు.

"మీరు ఈ తొమ్మిది నెలలు నేర్చుకున్నదంతా ఉపయోగించి ఈ గదిలో కుర్చీ లేదని రుజువు చేసే సమాధానం వ్రాయండి.."

వెంటనే పెన్నులు కదిలాయి.

కాగితాల మీద కాగితాలు నిండాయి. ఒక గంటలో కొందరు 30 తెల్లకాగితాలదాకా నింపారు. కాని ఒక విద్యార్థి మాత్రం ఒకే కాగితంలో ఒకే వాక్యం రాసి పెన్ను మూసేయడం గమనించిన ఆ ప్రొఫెసర్, అంతా ఆన్సర్ షీట్ని ఇచ్చాక అతను కాగితంలో ఏం రాసాడో పరిశీలించాడు. ఇలా రాసి ఉందతని ఆన్సర్ షీట్లో..

"అసలిక్కడ కుర్చీ లేనిదే ఏ కుర్చీ గురించి ఈ ప్రశ్న?"

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**ఏ ఆడపిల్ల కనబడినా** కళ్ళప్పగించి చూసే భర్తారావుతో సినిమాకు బయలుదేరింది భార్యామణి.

"తీరా తెరమీద జయసుధని చూసి 'నాకు జయసుధే కావాలి. నువ్వు వద్దు ఫో' అని అనరు కదా!?" సినిమా మొదలయ్యేముందు అనుమానంగా అడిగింది భర్తని.

"ఛ..ఛ! నిన్ను పొమ్మని ఎందుకంటానే. నువ్వు స్పేర్‌లో ఉందువు గాని.."

జాలిగా అన్నాడు భర్తారావు.

❀❀

**ఒక వీరవనిత** ఒక ద్రాక్షపళ్ళ దుకాణం దగ్గరకు హడావిడిగా వచ్చింది.

" ఆ చిన్న ద్రాక్షపళ్ళు ఒక కిలో ఇవ్వు. మా ఆయనకు చాలా ఇష్టం అవంటే.." అంది.

షాపతను ద్రాక్షపళ్ళు తూస్తుండగా ఆవిడ " వీటిమీద విషపూరితమైన మందులు జల్లుతారు కదా?" అనుమానంగా అడిగింది.

"ఊహుఁ..అవి మీరు మందుల షాపులో కొనుక్కోవాల్సిందే." విశదంగా చెప్పాడు షాపతను.

❀❀

**హఠాత్తుగా** ఓ కృష్ణమూర్తి భార్య సత్యభామకి జబ్బు చేసింది,

"ఒక వేళ నేను చచ్చిపోతే మీరు ఇంకెవ్వరినీ పెళ్ళాడనని మాట ఇవ్వండి.." అందామె.

కృష్ణమూర్తి మాటిచ్చేశాడు.

"ఒకవేళ పెళ్ళాడినా నా బట్టలేమీ రెండో పెళ్ళాం కట్టుకోదని మాట ఇవ్వండి.."

"సరే! కట్టుకోనీను. అదీ గాకుండా ఆ అమ్మాయి కొంచెం లావుగా ఉంటుందే నీ బట్టలు పట్టవు కూడా.." నోరు జారేశాడు కృష్ణమూర్తి.!

❀❀

**"అవునూ.!** నీ భార్యకు నువ్వంటే చాలా అయిష్టంగా వుందని ఎందుకనుకుంటున్నావు?"

"నేను చాలా కాలం తర్వాత వేటకెళ్తానని చెబితే నాకు జింకచర్మంతో చేసిన కోటు కొనుక్కొచ్చి ఇచ్చింది..."

❀❀

**"ఇంక మనం వివాహం** చేసుకుంటే బావుంటుందనుకుంటానండి" అంది రాణి పాపాయిని ఎత్తుకుంటూ.

"నిజమే! కాని మననెవరు చేసుకుంటారింకా ఇంత వయసొచ్చాక..!?" దిగులుగా అన్నాడు రాజు.

**సినిమా మొదలవగానే** ఓ పెద్దమనిషి హాల్లోకొచ్చాడు. ఓ మూలగా ఒక స్త్రీ పక్కన ఒకే ఒక్క సీటు ఖాళీగా కనిపించిందతనికి.

ఆమె దగ్గరగా నడిచి "క్షమించండి! ఈ సీటు ఖాళీగా ఉంది గదా! నేను కూర్చోవచ్చా?" అడిగాడతను.

"ఓ..తప్పకుండా కూర్చోండి. నిజానికి మా ఆయన కోసమని ముందే రిజర్వ్ చేశానది. కాని తీరా సినిమాకి బయల్దేరేముందు ఆయనకు గుండెనొప్పి వచ్చేసరికి హాస్పిటల్‌కు తీసుకుపోయారు.." అందావిడ విచారంగా కన్నీళ్ళు తుడుచుకుంటూ.

**ప్రతినెలా ఒక చీర** కొనుక్కుంటున్న లలితను, రమాదేవి కలుసుకుని "ప్రతినెలా మీ వారు డబ్బెలా ఇస్తున్నారు?" అనడిగింది ఆశ్చర్యంగా.

"మరేమీ లేదు. నెలకోసారి పుట్టింటికెళ్ళిపోతానని బెదిరిస్తుంటాను. వెంటనే ఆయన నాకు రానూ పోనూ రైలు ఛార్జీలు ఇస్తారు. అవి తీసుకుని, ఇంటికి వెళ్ళకుండా చీర కొనేసుకుంటాను." అంది లలిత గొప్పగా.

**"ఇదిగో ఇది చూశారా?** మొన్న నాకు చీర కొనిచ్చారు గుర్తుంది కదా! ఇవ్వాళ పక్కింటావిడ కూడా అలాంటిదే కట్టుకుంది. " అంది పార్వతమ్మ భర్తతో.

"అయితే ఏం చేద్దామంటావ్? ఇంకొక రకం చీర కొందామా?" అన్నాడు భర్త దిగులుగా.

"ఇల్లు మారడంకంటే అదే నయం కదా!" అంది పార్వతమ్మ జాలిగా!

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**పొలంలో కట్టుగొయ్యకు** కట్టేసి ఉంది గేదె. దాన్ని చూసిన సుబ్బారాయుడు కాస్త దూరంలో పనిచేస్తున్న కూలీని పిలిచి 'గేదె చాలా బాగుంది. పాలు బాగా ఇస్తుందనుకుంటా..ఇంతకీ ఎవరిదిది?" అని అడిగాడు.

'గేదె ఎవరిదో తెలీదు కానీండి, పక్కనున్న దూడమాత్రం తెలుసండీ..' అన్నాడు కూలీ.'

'ఎవరిది?'

'ఇంకెవరిదీ..ఆ గేదెదేనండి..'

"**చూడు..కాంతం..**నువ్వూ నేనూ పిల్లలూ అందరం కేరళ టూరుకి వెళితే చాలా ఖర్చవుతుంది. నేనొక్కణ్ణే వెళ్ళి అక్కడి వింతలూ, విశేషాలూ మీరు కళ్ళతో చూస్తున్నట్టుగా వర్ణించి చెబుతా.." అన్నాడు జంబులింగం.

"అలాగేనండి.నేను కూడా ఇక నుంచి నాకూ, పిల్లలకూ వంట చేసుకుని భోంచేసి ఆ రుచులన్నీ మీరు స్వయంగా తిన్నట్లే చెబుతాను ..సరేనా!?" అంది మిసెస్ జంబులింగం!

"**బుడుగూ..**నువ్వెప్పుడైనా ఏడుపు వచ్చేలా నవ్వావా?"

"నవ్వాను.."

"ఎప్పుడు?"

"ఓ సారి మా పక్కింటి ఆంటీ కాలుజారి పడిపోయింది. అది చూసి నేను బాగా నవ్వాను. నేను నవ్వడం ఆమె చూసింది. అంతే..తర్వాత నేను ఏడవాల్సి వచ్చింది.!"

"**నాకు టెన్నిస్ గురించి** అంతా తెలుసు.." గొప్పగా చెప్పాడు జంబులింగం తన ఫ్రెండ్ తో.

"ఓహో..అయితే టెన్నిస్ బ్యాట్ నెట్‌లో ఎన్ని చిల్లులుంటాయో చెప్పు..." అన్నాడా స్నేహితుడు..

**జార్జి వాషింగ్టన్** అమెరికా మాజీ అధ్యక్షుడు. చిన్నప్పుడు ఓసారి ఆయన తన ఇంట్లో ఉన్న చెర్రీ చెట్టుని గొడ్డలితో నరికేశాడు. తప్పు తెలుసుకుని వెంటనే తండ్రి ముందు ఒప్పుకున్నాడు ఆయన కూడా క్షమించారు. ఇంతకీ వాషింగ్టన్ తండ్రి ఆయన్ను ఎందుకు క్షమించాడో చెప్పగలరా? - టీచర్ అడిగింది.

అప్పటికింకా వాషింగ్టన్ చేతుల్లో గొడ్డలి ఉండి ఉంటుంది.! - బుడుగు సమాధానం!

**"అమ్మా** అసాధ్యాన్ని సాధ్యం చేయడం ఎలాగో కనిపెట్టేశా" అన్నాడు బుడుగు.

"ఎలా?" అడిగింది వాళ్ళమ్మ.

" ఆ మాటలోంచి ముందున్న 'అ' తీసేస్తే సరి!" బుడుగు సమాధానం.!

**"మీకు తెలుసునా** చాలా ప్రమాదాలు వంటింట్లోనే జరుగుతాయట.." అంది సుమతి భర్తకి వడ్డిస్తూ.

"తెలుసు..వాటిలో కొన్నింటిని మేము తినవలసి ఉంటుంది కూడా.." అన్నాడు భర్త.!

**"గదిలో పెద్ద అద్దం** పెట్టించాలి.." భార్యతో అన్నాడు భర్త.

"ఏం? ఇప్పుడున్న అద్దం బాగానే ఉంది కదా!? చూసుకోడానికి అది సరిపోదా ఏం?" ఎదురు ప్రశ్న వేసింది భార్య.

"సరిపోదు కాక సరిపోదు. ఎందుకంటే ఈ వారంలో యిప్పటికే మూడుసార్లు నేను ప్యాంటు వేసుకోకుండా బయటికి వెళ్ళాను" సిగ్గుపడుతూ చెప్పాడు భర్త.

**"మా ఆవిడా** నేను ఎప్పుడూ వాదించుకోము. ఆవిడ అనుకున్న దార్లో ఆవిడ పోతుంది. నేనూ ఆవిడ దార్లోనే నడుస్తాను.." జంబులింగం గర్వంగా చెప్పుకుంటుంటాడు.




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# పెద్ద అద్దిల్లు

తాము అద్దెకి ఉంటున్న ఇంటినుంచి వేరే ఇంటికి మారమని పోరసాగిందో భార్య.

"మన అద్దె రెండువేలే. మా అక్క మూడు వేలు అద్దె చెల్లిస్తోంది. మనమూ ఎక్కువ అద్దె ఇచ్చి మంచి ఇంటికి మారదామండి!"

అయితే భర్తకి సౌకర్యంగా ఉన్న ఆ ఇల్లు మారడం ఇష్టం లేదు. ఓ రోజు ఆఫీసునుంచి ఇంటికి రాగానే ఆనందంగా చెప్పాడా భర్త,
"నీకోరిక ప్రకారమే ఈ నెలనుంచి మనం ఎక్కువ అద్దె చెల్లించే ఇంట్లోనే ఉండబోతున్నాం.."

"నిజంగా!? ఎక్కడ చూశారు ఇల్లు? రింగ్ రోడ్డా? లబ్బీపేటా?"

"అదేం కాదు..మన ఇంటాయన ఈ నెల నుంచి ఇంటద్దె పెంచాడు.." నింపాదిగా చెప్పాడా భర్త!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**భార్యకి** రాన్రాను భర్త నిర్లక్ష్యం మీద విసుగొచ్చేసింది.

"నేను ఎంతో అందగత్తెనని, మెత్తని దానినని, అమాయకురాలినని మన పెళ్ళికి ముందు మీరనేవారు కదూ.." అడిగిందావిడ కోపంగా.

"నిజమే! అనే వాడిని. కానీ అప్పుడు అన్నీ అబద్ధాలు చెప్పడం అలవాటు. అందుకు ప్రతిఫలం ఇప్పుడనుభవిస్తున్నాను.." అన్నాడు భర్త దిగులుగా..

❀❀

**"మా ఆవిడ నన్ను** మన హిందీ సినిమా హీరో షారూక్ ఖాన్‌తో పోల్చింది.."

"అరె! అదెలా సాధ్యం? నీకూ షారూక్ ఖాన్‌కి అస్సలు పోలికలు లేవు కదా!?"

"అదే అంది మా ఆవిడ కూడా.."

❀❀

**సైంటిస్ట్ చిదానందం** ఓ మరమెదడు తయారుచేశాడు. తన స్నేహితుడు సదానందాన్ని పిలిచి ఆ మెదడు ఏ ప్రశ్నకైనా సమాధానం చెప్తుందనీ, కావాలంటే అడిగి చూడమనీ చెప్పాడు.

సదానందం కుతూహలంగా ఆ మెదడు దగ్గరకెళ్ళి " మా ఆవిడ ఇప్పుడెక్కడుందో చెప్పు చూద్దాం." అన్నాడు.

"ఇంట్లో బట్టలుతుకుతోంది.." అది మరమెదడు.

"అబద్ధం. ప్రమీల అనే మా ఆవిడ పార్కులో నా కోసం ఎదురు చూస్తోంది.." అన్నాడు సదానందం.

"ప్రమీల అనే ఆవిడ పార్కులో మీ కోసం ఎదురుచూస్తోంది. మీ ఆవిడ మీ ఇంట్లో బట్టలు ఉతుకుతోంది.." అంది మెదడు సవినయంగా!

❀❀

**"మా ఆయనకు నేనంటే ఎంతో ప్రేమ!"** అంది పక్కింటి జానకితో సుజాత.

"అలాగా! ? ఎలా తెలిసిందా విషయం?" అడిగింది జానకి.

"వాళ్ళాఫీసులో సెక్రటరీ ఉద్యోగానికని ఓ అందమయిన అమ్మాయి వచ్చింది. ఆయనేమో ఆ అమ్మాయికి టైప్ చెయ్యడం రాదన్ ఉద్యోగం ఇవ్వకుండా వెనక్కి పంపించేశారు!"

❀❀

**"చిన్నసహాయం చేస్తారా?"** ఈ సుందరాంగి దారినపోయే వెంకటేశ్వరరావు నడిగింది.

"తప్పకుండ చేస్తాను. ఏమిటో చెప్పండి.."

" ఈ కూరగాయల సంచులు బరువుగా ఉన్నాయి. కొంచెం బస్టాపు వరకూ మోసుకొస్తారా?"

"తెస్తాను కానీ, రెండు నిమిషాలపాటు మనం భార్యా భర్తలమని అనుకోడానికి మీరు ఒప్పుకోవాలి.."

"అనుకోడానికేముంది? నాకేం అభ్యంతరం లేదు.." అంది సుందరాంగి.

"వెరీగుడ్! ఒసేయ్...నోర్మూసుకుని ఆ రెండు సంచులూ బస్టాపు వరకూ మోసుకుపద..నేను వెనక వస్తాను.." అన్నాడు వెంకటేశ్వరరావు.!

❀❀

**"మీ అవిడను** నీకెవరు పరిచయం చేశారు?"

" మేమే కలుసుకున్నాం. ఇందుకు నేనెవ్వరినీ నిందించను.."

❀❀

**"సబ్ఇన్స్పెక్టర్ గారూ..** నిన్న నేను ఊళ్ళో లేనప్పుడు మా ఇంట్లో పడ్డ దొంగని ఈ సారి చూడనిస్తారా?" అడిగాడు ఓ భర్త.

"ఎందుకు?"

"వాడితో రెండు ముక్కలు మాట్లాడాలండీ.."

"దేన్ని గురించి..?"

"అదేనండి..అసలు మా ఆవిడని అంత సులువుగా స్తంభానికి కట్టేసి,, నోట్లో గుడ్డలు కుక్కెయ్యడం - ఎలా సాధ్యమైందో తెలుసుకుందామని!" నసిగాడు భర్త!

❀❀

**"చూశారా!** ఆ రమణికెంత పొగరో! నేను ఇందాక మార్కెట్ కెళ్తోన్నప్పుడు కనబడి పలకరించకుండా వెళ్ళిపోయింది.." మండిపడుతూ భర్తతో చెప్పింది కళ్యాణి.

"ఎలాగూ..ఆవిడతో ఇకనుంచి మాట్లాడనని నువ్వే అన్నావుగా!"

"అక్కడే నాకు ఒళ్ళుమండేది.నేను మాట్లాడ్డం మానేసేలోపలే తను మాట్లాడ్డాం మానేస్తే నాకెంత చిన్నతనంగా ఉంటుంది?"

❀❀

**ఓ పడగ్గదిలోంచి మాటలు వినబడుతున్నాయి.**

"మీకు గుర్తుందా? కొన్నేళ్ళక్రిందట మనం ప్రేమలో పడిన కొత్తలో మీరు నా చెయ్యి పట్టుకుని మృదువుగా నొక్కేవాళ్ళు.." అంది స్త్రీ గొంతు.

అతను లేచి ఆమె చెయ్యి పట్టుకుని మృదువుగా నొక్కాడు.

"ఆ తరువాత మీరు నన్ను ముద్దు పెట్టుకునే వాళ్ళు.."

అతను లేచి ఆమెను మృదువుగా ముద్దుపెట్టుకుని మళ్ళీ నిద్రలోకి జారుకోబోయాడు.

"ఆ తరువాత నా మెడమీద సున్నితంగా కొరికేవాళ్ళు.."

అతను లేచి నిలబడ్డాడు.

"ఎక్కడికి వెళుతున్నారు?" కంగారుగా అడిగిందామె.

"నా పళ్ళు తెచ్చుకోడానికి.." అతను గొణిగాడు.

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**జంబులింగం** తనకెంతో ఇష్టమైన పాటను కాలర్ ట్యూన్‌గా పెట్టుకున్నాడు. కానీ ఎప్పుడు ఫోన్ చేసినా నంబర్ బిజీ అని వస్తోంది. ఈ విషయం కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి చెప్పాడు. వాళ్ళు ఏ నంబర్‌కు ఫోన్ చేశావని అడిగితే "నా కాలర్ ట్యూన్ కోసం ఎవరికో ఎందుకు ఫోన్ చేస్తాను..నా సెల్‌కే చేశాను.." గడుసుగా సమాధానమిచ్చాడు జంబులింగం.

❀❀

**"ఏంటి చెవిలో ఏదో పెట్టుకున్నావు?"** అప్పుడే విమానం దిగివస్తున్న జంబులింగాన్ని అడిగాడు ఫ్రెండు.

"ఓ ఇదా.. విమానం కిందికి దిగేప్పుడు చెవులమీద ఒత్తిడిని తగ్గించేందుకు బబుల్ గమ్ తీసుకోమన్నారు. దాన్నేచెవులో పెట్టుకున్నాను, ఒత్తిడి తగ్గడానికి!"

❀❀

"ప్రియురాలిని సంతోషపెట్టాలంటే ఏం చేయాలి?" స్నేహితుడిని అడిగాడు జంబులింగం.
"ఏముంది ..ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఆమెను ఇంటికి పిలువు.." చెప్పాడతను.
మరుసటి రోజు జంబులింగం " మా ఇంట్లో ఎవరూ లేదు..రండి" అని ప్రియురాలికి ఫోన్ చేశాడు.
ఆమె వెళ్ళింది. నిజంగానే ఇంట్లో ఎవరూ లేరు..ఆఖరికి జంబులింగం కూడా!!

❀❀

**మొట్టమొదటిసారిగా** లాంచీ మీద గోదావరి నదిలో ప్రయాణం చేస్తున్నాడు జంబులింగం.
"బాబూ..బాబూ..నాకు చాలా భయం వేస్తోంది. లాంచీలో నాకు ప్రయాణం చేయడం ఇదే మొదటిసారి.నాకు తెలీక అడుగుతాను.. ఇంత పెద్దలాంచీలు కూడా తరచు మునిగిపోతూ ఉంటాయా?"
"ఎప్పుడు మునగవు సార్! ఏమీ తెలియని వాళ్ళు ఎక్కినప్పుడే మునిగిపోతూ ఉంటాయి.."

❀❀

**రోడ్డుకి అడ్డదిడ్డంగా** అన్నిటినీ గుద్దుకుంటూ వెళుతున్న కారుని ఫాలో అయి పట్టుకున్నాడు ట్రాఫిక్ పోలీస్.
"నీ కసలు కారు డ్రైవింగ్ వచ్చా" డ్రైవర్ సీటులో కూర్చున్న జంబులింగం మీద అరిచాడు.
"లేదు ఇప్పుడే నేర్చుకుంటున్నా.." అన్నాడు జంబులింగం.
"మరి నేర్పించేవాడేడీ..?" కోపంగా అడిగాడు పోలీస్.
"ఇది..ఇది..కరస్పాండెన్స్ కోర్సు.." భయపడుతూ చెప్పాడు జంబులింగం!

❀❀

**సిటీబస్‌లో** జనాలు తోసుకుంటూ ఎక్కుతున్నారు. లోపల విపరీతమైన రద్దీగా ఉంది. "నా గుండెల మీంచి మీ మోచెయ్యి కొంచెం తీస్తారా?" జంబులింగాన్ని అడిగేడు మరో ప్రయాణీకుడు.
"తప్పకుండా...నా నోట్లో ఉన్న మీ సిగిరెట్ తీసేసుకోండి మరి.." అన్నాడు జంబులింగం!

---




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# నంబర్ నోట్ చేసుకున్నాలే!

**వెంగళ్రావు** ఓ చీరలషాపులో సేల్స్‌మేన్‌గా చేరాడు. ఆ షాపు యజమాని తను కొత్తగా కొన్న ఫోర్డ్ కారులో వచ్చాడు. కారు బయట పార్క్ చేసి ఆయన పూజచేయడానికి దేవుడి పూజా మందిరం వైపు వెళ్ళాడు. కొద్ది నిమిషాల తరువాత వెంగళ్రావు ఆయన దగ్గరకి పరిగెత్తుకుంటూ వచ్చి చెప్పాడు

"సార్! సార్! మీ కొత్తకారుని దొంగలు ఎత్తుకెళ్ళారు.."

"అరే! మరి నువ్వు వాళ్ళని ఆపలేదే!?"
ప్రశ్నించాడాయన గంభీరంగా!

"నేనింకో మంచి పనిచేశాను సార్! ఆ కారు లైసెన్సు నంబరు రాసి పెట్టుకున్నా ముందు జాగ్రత్తగా!" చెప్పాడు వెంగళ్రావు!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

"**నా కళ్ళజోడు** పోవడం వల్ల రెండు లాభాలు వచ్చాయి" పరంధామయ్య అన్నాడు ఆనందంగా!
"ఏమిటవి?"
"నా మీద అధికారం చెలాయించే వాళ్ళిద్దరూ ఇంక నాక్కనిపించరుగా! - మా ఆఫీసరు, నా భార్య!!"

❀❀

"**అనగనగా ఓ రాజు..**" అంటూ అరేళ్ళ చక్రిగాడికి కథ చెప్పడం ప్రారంభించింది సుభద్ర.
"మమ్మీ! కథలన్నీ అనగనగాతోనే మొదలౌతాయా?"
"అన్నీ కాదు నాయనా..మీ నాన్నగారు నాకు చెప్పే కథలు 'సారీ సుభద్రా! ఆఫీసునుంచీ వస్తోంటే..' అంటూ కూడా మొదలౌతాయి.."

❀❀

**ఫోటోగ్రాఫరు:** చూడండి సార్! మీరు మీ భార్యగారి భుజం మీద చేయివేసి నిలబడితే ఎంతో సహజంగా ఉంటుంది..
**భర్త:** ఆమె నా జేబులో చేయివేసి నిలబడితే ఇంకా సహజంగా ఉంటుందోయ్!

❀❀

**భార్యాభర్త లిద్దరూ** న్యూస్ పేపర్ చదువుతున్నారు.
"స్టాక్ మార్కెట్ పెరిగిందనీ, తరిగిందనీ అంటారు- ఎందుకలా జరుగుతుంది?" అడిగింది భార్య.
"ద్రవ్యోల్బణం, నిలకడగా లేని డబ్బు విలువ, ప్రపంచ దేశాల్లో మారిపోతూండే హెచ్చు తగ్గులు, రాజకీయ పరిణామాలు.." ఇంకా చెప్పబోయాడు భర్త.
"చాల్లేండి బడాయి..తెలీపోతే తెలీదని చెప్పరాదూ!" మూతి ముడుచుకుందామె! "

❀❀

"**అబ్బ! మీ ఇల్లెంత నీట్‌గా ఉందోయ్!** నిజంగా నీ భార్యను అభినందించాల్సిందే!"

"ఏడ్చినట్లుంది! ఇల్లంతా సర్దేది నేనే!"
"అదే, అందుకే నీ భార్యను అభినందించాలి!"

❀❀

**పెళ్ళయి 30 ఏళ్ళు పూర్తయిన** సందర్భంలో డిన్నర్ ఇచ్చారు రామస్వామిగారు. డిన్నర్ అయాక ఆయన భార్య పార్వతమ్మతో ఆమె స్నేహితురాండ్రు పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు.
"ఓ సంగతి అడగాలనుంది పార్వతమ్మ గారూ..మీకూ ఆయనకు మధ్య రహస్యాలేమయినా ఉన్నాయా? అంటే ఒకరికొకరు తెలీకుండా దాచిన విషయాలు..?"
"అయ్యో ఎందుకులేవు! నేను బేంకులో నా ఎకౌంట్‌లో ఎనిమిది వేల రూపాయలు దాచుకున్న విషయం ఆయనకు తెలీనే తెలీదు. అలాగే ఆయన తన ఎకౌంట్‌లో పదివేల రూపాయలు దాచుకున్న విషయం నాకు తెలీనే తెలీదు!" అందామె.

❀❀

**ఓ చిన్న స్టేషన్‌లో** టిక్కెట్టు తీసుకుని రైలుకోసం ఎదురు చూడసాగాడో పెద్దమనిషి. ఎంత సేపటికీ రైలు జాడ లేకపోయే సరికి కోపంగా స్టేషన్ మేష్టర్ ఆఫీసువేపు నడిచాడు.
"ఇంకెంత సేపు పడుతుంది...ఆ వెధవ రైలు రావడానికి?" అనడిగాడు చిరాగ్గా.
"ఏ క్షణంలోనైనా రావచ్చు!" అన్నాడు స్టేషన్ మేష్టర్.
"మీ కెలా తెలుసు?" అనడిగాడు ఆ పెద్దమనిషి అనుమానంగా.
"అదిగో..ఆ రైలు నడిపే డ్రైవరు కుక్క స్టేషన్‌కి వచ్చేస్తోంది కదా!" అన్నాడు స్టేషన్ మేష్టర్ దూరంగా వస్తున్న కుక్కని చూపిస్తూ!

❀❀

**రైల్లో టి.టి.యి** ఫస్టుక్లాసు పాసింజర్ని అడిగాడు.
"మీరు దిగాల్సిన స్టేషన్ తెల్లవారు ఝామున అయిదింటికొస్తుంది. నాలుగున్నరకి మిమ్మల్ని లేపాలా?"
"అవసరం లేదు! రోజూ నాలుగున్నరకి లేవడం నా కలవాటే!"
"రక్షించారు.. అయితే దయచేసి నన్ను నాలుగున్నరకి లేపుతారా?"

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ఏదో ఆపరేషన్** చేయించుకోడానికి తక్కువఖర్చులో ఐపోతుందని ఓ చిన్న నర్సింగ్ హోమ్‌కి వెళ్ళాడు జంబులింగం.

"మా ఆసుపత్రిలో ఆపరేషన్ అయ్యాక స్పెషల్ ట్రీట్‌మెంట్ ఉంటుంది.."

"అంటే?"

"ఆపరేషన్ అయ్యాక మా డాక్టర్‌గారు కుట్లు వెయ్యరు.."

"మరి?"

"మా డాక్టర్‌గారి ఫేమిలీ టైలర్ వేస్తాడు.."

❀❀

**"ఏమోయ్** ఎక్కడా కనిపించడం లేదే?"

"ఏమిటండీ..?" వంటింట్లో పోపు డబ్బాలన్నీ వెదికేస్తున్న భర్త జంబులింగాన్ని అడిగింది భార్య.

"అదే..నా జేబులో డబ్బులు కనిపించలేదు..అక్కడ పోతే మరి ఇక్కడే కదా దొరకాలి..!"

❀❀

**"ఇదో..ఈ జబ్బు తగ్గుతుందో లేదో**..కానీ నేను చనిపోయాక ఆ కామేష్‌నే పెళ్ళి చేసుకో..చాలా మంచివాడు.."

"ఎప్పుడూ మీ ఫ్రెండ్స్ గురించే చెబుతారు కానీ..నాకెవరూ బోయ్ ఫ్రెండ్స్ లేరనుకుంటున్నారా?" ఇంతెత్తున లేచింది భార్య కాంతమ్మ!

❀❀

**"కొత్తబట్టలు** ఎందుకు దొంగిలించావు?" న్యాయమూర్తి ప్రశ్నించాడు.

"మీ దగ్గరకి మరీ పాతబట్టలతో వస్తే బావుండదని.." నసుగుతూ చెప్పాడు ముద్దాయి.

❀❀

**"మా ఆవిడది** చాలా జాలి గుండె.తెలుసా?" జంబులింగం చాలా గర్వంగా చెప్పాడు.

"ఆహాం..అలాగా? ఎలా చెప్పగలవు?" మిత్రుడు అడిగాడు.

"మరేం..నేను అంట్లు తోముతుంటే చూడలేక కన్నీళ్ళు పెట్టుకుంటూ వేరే గదిలోకి వెళ్ళిపోతుంది.."

**"శరత్..ఇంక** రేపటి నుంచీ నువ్వు నన్ను మరిచిపోవాలి.." లీలారాణి తన ప్రేమికుడితో చెప్పింది.

"అదేం..లీలా?"

"నాకు ఇంట్లో వేరే సంబంధం చూసేశారు.."

"పోనీలే లీలా.."

అదేమిటి..మీకు బాధగా లేదా?"

"నువ్వేం దిగులుపడకు.. నాకు మా అక్క కూతురు సిద్ధంగా ఉందిలే.."

**"సార్..డబ్బులు లేకుండా** మీ హోటల్లో ఇడ్లీ తినేశాను..ఏమైనా శిక్ష విధించండి.."

"ఇంకా వేరే శిక్ష ఎందుకు? ఇడ్లీ తిన్నావు కదా..అదే శిక్ష.."

**"అవునూ..**మీ పార్టీలీడర్ జైలునుంచీ తిరిగొచ్చాక ఏదో పుస్తకం వ్రాసున్నారట?"

"అవును..30 రోజుల్లో జైలునుంచీ బయటికి రావడం ఎలా? అని ఒక పుస్తకం వ్రాసున్నారులే.."

**జంబులింగం, శంభులింగం మాట్లాడుకుంటున్నారు.**

"జంబూ..ఒక సారి నీ పెన్ ఇస్తావా?"

"అలాగే..ఇదిగో."

" ఓ తెల్లకాగితం కూడా ఇస్తావా?"

"తప్పకుండా..ఇదిగో.."

"పోస్టల్ స్టాంపులేవైనా ఉన్నాయా?"

"లేకేం..ఇంద తీసుకో.."

"అలా నువ్వు బయటికి వెళ్ళినపుడు ఈ లెటర్ పోస్ట్‌బాక్స్‌లో వేసి పెడతావా?"

"అదేమంత మహా భాగ్యమా? అలాగే.."

"చాలా థాంక్స్ జంబూ.. మరి ఒక్కసారి నీ గర్ల్ ఫ్రెండ్ అడ్రసు ఇవ్వగలవా?"

❀❀

**"మొన్న రాత్రి** నా కల్లోకొచ్చి వందరూపాయలు ఇచ్చారండీ.." వినయంగా చెప్పాడు నౌకరు.

"ఫర్వాలేదులే.. ఈ నెల జీతంలో వందా తగ్గించిస్తాలే.." జంబులింగం సంతోషంగా చెప్పాడు.."

"కానీ.."

"ఊఁ..చెప్పు..సందేహిస్తావెందుకు?" రెట్టించాడు జంబులింగం.

" నిన్నరాత్రి కల్లో నేనే మీకు మూడొందలు ఇచ్చానయ్య గారూ.."




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# మేడ్ ఇన్ చైనా..!!

**వెంగళ్రావుకి** ఐదో సంతానం కలిగిన సందర్భంలో ఆ పిల్లవాడి బర్త్ సర్టిఫికేట్‌కి వివరాలు నింపారు.

తల్లి: ఇండియన్

తండ్రి: ఇండియన్

కొడుకు:చైనీస్

"అదేమిటి? తల్లీ తండ్రీ ఇండియన్స్ అయినపుడు వారి కొడుకు చైనీస్ ఎలా అయ్యాడు?" ప్రశ్నించాడు బర్త్ సర్టిఫికెట్ జారీ చేసే అధికారి.

" అయ్యా మీరు న్యూస్ పేపర్లు చదవరా? ఈ భుమ్మీద ప్రతి ఐదో బిడ్డా చైనీస్ అని ఇవాళ పేపర్లో రాశారు.." చెప్పాడు వెంగళ్రావు.

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**బందరు** నుంచి బెజవాడ వెళ్ళే రైలు గంటల కొద్దీ ఆలశ్యంగా నడవడానికి చాలా ప్రసిద్ధి. అలాంటి రోజుల్లో జరిగిన ఒక సంఘటన.

ఓ ఆచార్యులుగారు బస్సు ప్రయాణం పడక ఆ రైల్లోనే ప్రయాణం కట్టి హాఫ్ టిక్కెట్టు కొన్నారు. గుడివాడలో టికెట్ కలెక్టర్ వచ్చి టికెట్ అడిగి హాఫ్ టికెట్ చూసి ఆశ్చర్యపోయాడు.

"ఇది పిల్లల టికెట్ తెలుసా?" అన్నాడు టి.టి.యి ఫైన్ పుస్తకం తీస్తూ.

"అవును! కాదని ఎవరన్నారు?కానీ నేను బందర్లో రైలు ఎక్కినప్పుడు చిన్నపిల్లాడినే కదా!" అన్నారు ఆచార్యులుగారు బోసినవ్వులు ఒలకబోస్తూ.

**"నేను** మోహన్‌ని పెళ్ళి చేసుకోనమ్మా.."

"ఎందుకని?"

"లేకపోతే ఏమిటీ? అతనికి `నరకం` అంటే ఏమిటో కూడా తెలీదట.."

"దానిదేముంది..నిన్ను పెళ్ళి చేసుకున్నాక వెంటనే తెలిసొస్తుంది కదా.." అంది తల్లి నింపాదిగా.

**"ఈ మధ్య** వెంబడేసుకుని తిరుగుతున్నావు చూడు..ఆ అమ్మాయి నీ చెల్లెలా? భార్యా?"

"ఆమె ఇంకా ఏమీ నిర్ణయించుకోలేదు.."

**"ఆడా మగా** కొంచెం తెలివిగా ఆలోచిస్తే ఎన్నో విడాకులు తప్పిపోతాయి.."

"పెళ్ళిళ్ళు కూడా అంతే..!"

**"అందరూ** మొదటి చూపులో ప్రేమించానంటారు కదా! మరి నువ్వు రెండో చూపులో ప్రేమించానంటావేమిటి?" రాకేష్ నడిగాడు రాజేష్.

"మొదటి చూపు సమయంలో ఆమెకు అంత డబ్బుందని తెలీలేదు మరి!" అన్నాడు రాకేష్

"**నిన్న నా** బాయ్ ఫ్రెండ్ వాళ్ళ ఫ్రెండ్‌తో ఏం చెప్పాడో తెలుసా?"

"ఏం చెప్పాడు?"

"తను ఓ అందమైన అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నట్లు చెప్పాడు.."

"కాని మరి నిన్ను చేసుకుంటాడని అదివరకు అన్నావుగా నువ్వు!?"

**కృష్ణమూర్తి:** సత్యభామా! నువ్వు ఒక్కమాట మాట్లాడితే చాలు! ప్రపంచంలో అందరికంటే నేనే అదృష్టవంతుడివనుకుంటాను. చెప్పు నన్ను పెళ్ళిచేసుకుంటావా?

**సత్యభామ:** చేసుకోను

**కృష్ణమూర్తి:** థాంక్స్..అదే నేను కోరుకునేది..

**ఓ యువకుడు** తన ప్రియురాలిని తీసుకుని రహస్యంగా రైల్వే స్టేషన్‌కు పారిపోయి వచ్చాడు. తీరా టాక్సీ దిగి డ్రైవర్ కి డబ్బివ్వబోతుంటే..

"అక్కర్లేదు సార్.." అన్నాడు డ్రైవర్..

"అదేమిటీ?" అడిగాడా యువకుడు.

" అమ్మాయిగారి తండ్రి నాకు ముందే డబ్బిచ్చేశారు.."

**ఓ ముద్దుకృష్ణ** తన ప్రియురాలు కామేశ్వరితో షికారు వెళ్తోంటే అక్కడ ఓ ఆవు తన దూడ మూతి నాకుతూ కనిపించింది.

" ఆ ఆవు ఏం చేస్తోందో చూశావా? నాకూ అలా ముద్దు పెట్టుకోవాలనిపిస్తోంది.." అన్నాడతను ఆమె వంక ఆశగా చూస్తూ.

"వెళ్ళి ముద్దు పెట్టుకురా.ఆవు మాదేలే.. ఎవ్వరూ ఏమీ అనరు.." అంది కామేశ్వరి.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**ఇంట్లో ఫంక్షన్** జరుగుతోంది. ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీస్తున్నాడు. కెమేరాలోనే ఫోటోలు చూసింది వనజ.

"ఫోటోలు చాలా బాగున్నాయి. మీ కెమేరా కొత్త మోడల్ అనుకుంటా.." ఫోటోగ్రాఫర్ తో అంది వనజ.

వనజ ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేశాడు ఫోటోగ్రాఫర్.

" మీ ఇంట్లో వంటలన్నీ చాలా బాగున్నాయి. సామాన్లన్నీ కొత్తవనుకుంటా.." చెప్పేసి వెళ్ళిపోయాడు ఫోటోగ్రాఫర్.

❀❀

**"ఏమోయ్ వెంగళ్రావ్**..చెంప అలా వాచిందేమిటి?"

"అదా..రాత్రి మా ఆవిడ గులాబీ పువ్వు విసిరేసిందిలే.."

"గులాబి పువ్వు తగిలితేనే చెంప అంతగా వాచిందా?"

"అబ్బ.. పువ్వుతో బాటుగా కుండీ కూడా తగిలింది లేవోయ్.."

❀❀

**" నాకస్సలు** బుద్ధి లేదు. మా అమ్మ చెప్పినమాట వినుంటే నీతో పెళ్ళికి సరే అనేదాన్నే కాదు." సుమిత్ర అంది.

" మీ అమ్మ నన్ను పెళ్ళి చేసుకోవద్దని చెప్పిందా?" అడిగాడు సూర్యం.

"అవును"

"అయ్యో..అయ్యో.. అంత మంచావిడను ఎంత అపార్థం చేసుకున్నాను...ఇన్నాళ్ళూ?"

❀❀

**"మన వంటవాడికి** ఒక నెలరోజులు శెలవిచ్చి మీకు నేనే స్వయంగా వండిపెడితే నాకేమిస్తారండీ?" గోముగా అడిగింది భార్య.

"నేనేమీ ఇవ్వనవసరం లేదు. నా జీవితభీమా డబ్బు నీకు ఆటోమేటిగ్గా వచ్చేస్తుంది."

❀❀

**గోగుపుల్ల గుర్నాధం** జబ్బుచేసి ఆసుపత్రిలో చేరాడు. కాస్త తేరుకోగానే రోజూ సాయంత్రం బయటకెళ్ళి ఆడవాళ్ళను చూడ్డం మొదలెట్టాడు. నాలుగైదు రోజులు అతని వాలకాన్ని గమనించిన డాక్టర్ అడిగాడు.."
'ఏమోయ్ గుర్నాధం రోజూ సాయంత్రం బయట నించుని ఆడవాళ్ళ వంక చూస్తున్నావెందుకు?"
"అదేమిటి సార్..మీరే కదా 'మహిళలను చూసే సమయం సాయంత్రం 4-6 గంటల మధ్య' అని బోర్డు మీద రాయించారు,,?" అమాయకంగా అడిగాడు గోగుపుల్ల గుర్నాధం.

❀❀

"**ఏవండీ..** నేను కాళికా దేవి వేషం వేస్తే సెకండ్ ప్రైజ్ వచ్చిందండీ..మేకప్ బావుందని అందరూ తెగపొగిడారనుకోండి.."
" మేకప్ లేకుండా వెళ్తే నీకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది కదా!"

❀❀

"**నాన్నగారూ.** ఈ రోజు మా పరీక్షా ఫలితాలు వచ్చాయి..నన్ను దీవించండి.." బుడుగు అడిగాడు వినయంగా.
"హమ్మయ్య నాలుగోసారయినా పాసయ్యావన్న మాట.."
"అదికాదు నాన్నా.. కనీసం వచ్చే ఏడాదన్నా పాసవ్వాలని దీవించండి.."

❀❀

"**హరితా..** నీ కళ్ళల్లోకి చూస్తుంటే నా కష్టాలన్నీ మర్చిపోతున్నా.."
"ఇంకా మనకి పెళ్ళే కాలేదుగా..అప్పుడే కష్టాలేమిటి?"

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# ఓన్లీ విమల్!!

**వెంగళ్రావు,** విమల్ క్లాస్ మేట్స్. ఓ రోజు వాళ్ళిద్దరూ కాలేజీకి వెళ్ళడానికి బస్టాపులో నిలబడ్డారు. వాళ్ళ బస్సు వస్తే విమల్ ఎక్కాడు కాని వెంగళ్రావు ఆ బస్సు ఖాళీగా వున్నా ఎక్కలేదు.

తర్వాత బస్సులో వచ్చిన వెంగళ్రావుని అడిగాడు విమల్ తనెక్కిన బస్సులో రాలేదేమని.
"అది నీకోసమే అని ఆ బస్సుమీద రాసి ఉండలా నేనెలా ఎక్కేది?" ప్రశ్నించాడు వెంగళ్రావు.

తనకోసం ప్రత్యేకంగా ఓ బస్సు ఏమిటి - అని ఆశ్చర్యపోయాడు విమల్.

సాయంత్రం విమల్‌కి వెంగళ్రావు ఆ బస్సు చూపించాడు.

దానిమీద "ఓన్లీ విమల్‘ అన్న ప్రకటన రాసి ఉంది!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**"ఈ హోటల్** వాళ్ళు చాలా మర్యాదస్తులురా..!
"ఎందుకని?"
"ఓ సారి బిల్లివ్వడానికి నా దగ్గర డబ్బు లేకపోయే సరికి నన్ను దొడ్డి గుమ్మంలోంచి విసిరి బయటపడేశారు. నేను నా గురించి, నా వంశం గురించి చెప్పాక పశ్చాత్తాప పడి తిరిగి నన్ను లోపలకు తీసుకెళ్ళి తలవాకిట్లోంచి రోడ్డుమీదకు విసిరేశారు.."

**"అరె!** నా పర్స్ ఇంట్లో మర్చిపోయానే." అన్నాడో పెద్దమనిషి హోటల్లో భోజనం చేసిన తరువాత.
"ఫరవాలేదులెండి..మీ పేరు గోడమీద రాసి వెళ్ళండి. ఈ సారి వచ్చినప్పుడు డబ్బులు ఇద్దురుగాని." అన్నాడు హోటల్ యజమాని.
"అలా నాపేరు గోడమీద అందరికీ కనపడితే అసహ్యంగా ఉండదూ..?" అన్నాడా పెద్దమనిషి మొఖమాటంగా.
"ఎవ్వరూ చూడరులెండి.. ఎందుకంటే ఆ పేరు కనపడకుండా పైన మీ ఫాంటూ, షర్టూ తగిలిస్తాం కదా!" తేలిగ్గా అన్నాడా హోటల్ యజమాని బోయ్‌ని పిలుస్తూ!

**"ఏమిటి** దీన్ని పెసరట్టు అంటారా? ఈ రాళ్ళేమిటి? ఈ ఉడకని పిండి ఏమిటి? మేనేజర్ని పిలుచుకురా!"
సర్వరు: లాభం లేదండీ..ఆయన కూడా తినరు!

**హైదరాబాదులో** ఓ బార్ యజమానిని ఓ క్యాబరే డాన్సర్ల ఏజంటు కలుసుకున్నాడు.
"కొత్త అమ్మాయి వచ్చింది సార్. బ్రహ్మాండమైన కొలతలు 92-46-92 " అన్నాడు ఏజంటు.
"ఓరి! చాలా వింతగా ఉందే వెంటనే తీసుకొచ్చేసెయ్ మా బార్‌కి. ఎంత డబ్బయినా ఇస్తాను.. " ఆతృతగా అనేశాడు బార్ ఓనర్.
"అలాగే! సాయంత్రం తీసుకొస్తాను. ఎడ్వాన్సిప్పించండి.." అన్నాడు ఏజంట్.
ఓ క్షణం ఆలోచించి "ఇంతకూ ఏమేం డాన్సులు చేస్తుందా అమ్మాయి..?" అడిగాడు యజమాని.
"నిజం చెప్పాలంటే డాన్స్ లేమీ చెయ్యదండీ. అతి కష్టం మీద పాకుతూ స్టేజి మీద కొచ్చి నిలబడ్డానికి ప్రయత్నిస్తోంది.."

**ఒక అమెరికన్** టూరిస్ట్ భారతదేశమంతా తిరుగుతూ ఓ రోజు చిన్న పల్లెటూరిలోని హోటల్లో ఆమ్లెట్ తిన్నాడు.

"బిల్లెంత?" అడిగాడు సర్వర్‌ని.

"రెండొందలు.."అన్నాడు సర్వర్.

"అదేమిటి? ఒక్క ఆమ్లెట్ వందరూపాయలా?"

"అవును!" అన్నాడా సర్వర్.

"ఎందుకని, కోడిగుడ్లు దొరకవా ఈ ప్రాంతంలో!? అడిగాడు టూరిస్ట్.

"కోడిగుడ్లు ఎన్ని కావాలంటే అన్ని దొరుకుతాయి సార్. కానీ ఫారిన్ టూరిస్టులే దొరకరు సాధారణంగా.." వినయంగా సమాధానమిచ్చాడు సర్వర్.

❀❀

**ఓ పెద్దమనిషి** ఓ ఎడారిలో చిక్కుపడిపోయి, దాహంతో నోరార్చుకు పోతుంటే దిక్కులు చూస్తూ నడుస్తున్నాడు. హఠాత్తుగా నెక్ టైలమ్మే సేల్స్‌మేన్ అతనికి ఎదురుపడ్డాడు.

"అద్భుతమైన టై సార్! కలర్ పోదు లేటెస్ట్ ఫేషన్..చాలా చౌక ఎన్ని ఇమ్మంటారు? " అడిగాడతను.

పెద్దమనిషికి ఒళ్ళు మండిపోయింది. "నీకేం పిచ్చెక్కలేదు కదా! దాహంతో నేను ఛస్తోంటే నెక్ టై కొనమంటావేమిటి? వెళ్ళెళ్ళు .. " అంటూ విసుక్కున్నాడు.

చాలాసేపు నడిచాక ఆ పెద్దమనిషికి ఓ మాంఛి బార్ కనిపించింది ఎడారిలో.

అందులోకి పరుగెత్తి "త్వరగా తాగడానికి ఏమయినా ఇవ్వండి.." అన్నాడు తలుపు దగ్గరే పడిపోతూ..

"సారీ.గురూజీ.. 'టై' లేని వాళ్ళని లోపలకు రానీము..ఏమీ ఇవ్వము.." అన్నాడు కాపలావాడు.

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**తను పంపించమని** అడిగిన కారు సరైన సమయానికి రాలేదని ఫిర్యాదు చేయడానికి ట్రావెల్ ఏజన్సీకి ఫోన్ చేస్తున్నాడు గోపాలం.

"నేను ముందే చెప్పాను కదా..ఐదు గంటలకల్లా నేను రైల్వే స్టేషన్‌లో ఉండాలని, లేకపోతే చాలా ప్రోబ్లెమ్స్.." కోపంగా అన్నాడు గోపాలం.

"వెంటనే కారు పంపిస్తున్నాం సార్! ఐనా ఏం గాభరా పడకండి. నేను పుట్టి బుద్ధెరిగిన దగ్గర్నుంచి చూస్తున్నాను. ఆ ఎక్స్‌ప్రెస్ ఇప్పటి దాకా ఒక్కరోజు కూడా సరైన సమయానికి బయలుదేరి చావలేదు. అరగంట లేటయినా ఫర్వాలేదు సార్.." అంటూ చెప్పబోయాడు ట్రావెల్ ఏజన్సీ అతను.

"చాలు..చాలు..ఇక ఆపవయ్యా..నేనే ఆ రైలు డ్రైవర్ని.." అన్నాడు డ్రైవర్ గోపాలం చాలా కోపంగా!

❀❀

**"మీరు** జూలియస్ సీజర్ గురించి విన్నారా? " టీచర్ అడిగాడు.

"విన్నాం సార్.."

"ఆయనే కనుక బతికుంటే ఇప్పుడు ఏం చేస్తుండేవాడో ఆలోచించి చెప్పగలరా?"

"ఇందులో పెద్దగా ఆలోచించాల్సిందేం లేదు టీచర్! జూలియస్ సీజర్ ఇప్పటికీ బతికుంటే పెన్షన్ తీసుకుంటూ ఉండేవాడు..." గడుగ్గాయి సమాధానం!

❀❀

**"ఏంటయ్యా బేరర్!** ఈ టేబుల్ ఇలా ఊగి పోతోంది?" తాగుబోతు ఫిర్యాదు చేశాడు.

"ఇందాక ఎవరో కస్టమర్ ఇక్కడ కూర్చుని మందుకొడుతుంటే కొంచెం ఒలికినట్లుంది సార్..!

❀❀

**ఒక నిర్మానుష్యమైన** దీవిలో చిక్కుకుపోయారు ముగ్గురు మనుషులు. వాళ్ళ దగ్గర తినడానికి ఏమీలేదు. కేవలం 'కొట్టడానికి' ఓ 'మందు' సీసా మాత్రం ఉంది. దాన్నే సరి సమానంగా ముగ్గురూ మూడు భాగాలుగా చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. అలా అనుకుని నిద్రకుపక్రమించారు. తెల్లవారి లేచి చూసే సరికి ఆ మందు సీసా ఖాళీగా పడి ఉంది.

"ఆ సీసాలో మందు ఏమైంది?" కోపంగా అడిగేరు మొదటి ఇద్దరూ మూడో వాడిని.

"నా భాగం నాకు తాగాలనిపించింది. అందరికన్నా చిన్నవాడిని కనుక నా భాగం అట్టడుగున ఉంటుంది కాబట్టి అది తాగే ప్రయత్నంలో విధిలేక మీ ఇద్దరి భాగాలూ తాగాల్సి వచ్చింది.." అన్నాడు మూడోవాడు.

❀❀

**"నిన్న** రాత్రి పీడకల వచ్చిందండీ.." చెప్పింది రాజీ.

"ఏంటది?" అడిగాడు రాజు.

"నన్ను పెళ్ళి చేసుకోడానికి మీరు, నా క్లాస్ మేట్ కార్తీక్ దెబ్బలడుకుంటున్నారట"

"అది పీడకలా?

"అందులో మీరు గెలిచారు మరి!

❀❀

**"అమ్మా.** నాయనమ్మ వీధి చివర ఆడవాళ్ళతో గొడవ పెట్టుకుంటున్నట్టుంది. ఎవరో నాయనమ్మను కొడుతున్నారమ్మా" పరుగెత్తుకుంటూ వచ్చి చెప్పాడు బంటి.

వెంటనే రమ్య వీధి చివరకు వెళ్ళింది.

"నాయనమ్మను ఇంకా కొడుతున్నారమ్మా. నువ్వు సాయం చెయ్యొచ్చుగా.." చూస్తూ ఉన్న వాళ్ళమ్మని అడిగాడు బంటి.

"వాళ్ళు ముగ్గురూ చాలురా.." అంది రమ్య.

❀❀

**వెంగళప్ప:** సార్, ఫోన్‌లో రోజూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి

**పోలీస్:** ఏమని?

**వెంగళప్ప:** రీఛార్జ్ చేసుకోకపోతే కనెక్షన్ కట్ చేస్తామని

❀❀

**బన్నూ** పుట్టినరోజుకు వాళ్ళ నాన్న స్నేహితుడు శ్రీకాంత్ డ్రమ్స్ బహుమతిగా ఇచ్చాడు.

నెలరోజుల తర్వాత బంటీ వాళ్ళింటికి వచ్చాడు శ్రీకాంత్.

"ఏరా బంటీ డ్రమ్స్ నచ్చాయా? నేర్చుకుంటున్నావా?" అడిగాడు శ్రీకాంత్.

"ఆ రోజు నాకొచ్చిన బహుమతులన్నింటిలోకీ నాకు బాగా నచ్చింది అదే అంకుల్!" హుషారుగా చెప్పాడు బన్నూ.

"ఎందుకని?

"పొద్దున్నే దాన్ని వాయించకుండా ఉండడానికి నాకు ఐదు రూపాయలిస్తున్నారు నాన్న. సాయంత్రం స్కూలునుంచి ఇంటికొచ్చాక దాన్ని వాయించకుండా ఉండడానికి అమ్మ మరో రెండు రూపాయలిస్తోంది.." చెప్పాడు బంటీ.

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# డూప్లికేట్ ఉపన్యాసం!!

**ఒక ఎమ్.ఎల్.ఎ పబ్లిక్ మీటింగ్‌లో** మాట్లాడ్డానికని వెళుతూ తన సెక్రటరీతో పదినిమిషాలకి సరిపడా స్పీచ్ రాసివ్వమని అడిగాడు.

సెక్రటరీ అలానే ఇచ్చాడు.

మీటింగ్‌కి వెళ్ళి స్పీచ్ ఇచ్చి వచ్చిన ఎమ్.ఎల్.ఎ సెక్రటరీ మీద మండిపడ్డాడు.

"పదినిమిషాలకి సరిపడా రాసివ్వమంటే అరగంట స్పీచ్ రాశావెందుకు?

సెక్రటరీ శాంతంగా సమాధానమిచ్చాడు , ఆయన చదివిన కాగితాలు చూసి

"మీకు నేను రాసిచ్చింది పదినిమిషాల స్పీచే. మీరు కోరినట్లుగా రెండు ఎక్స్‌ట్రా కాపీలు కూడా దానికి జతచేశాను సార్!

# సరదా సరదాగా...

యర్రంశెట్టి శాయి

**ఓ పెద్ద హోటల్లో ఓ వ్యక్తి అర్థరాత్రి రూమ్‌లోనుంచి రిసెప్షన్ దగ్గరకు పరుగుతో వచ్చాడు.**

"నాకా వెధవ రూమ్ వద్దయ్యా. ఇంకో రూమ్ ఉంటే ఇవ్వండి.." అన్నాడు చిరాగ్గా.

"ఎందుకని?" అడిగాడు క్లర్కు ఆశ్చర్యంగా.

"నా కొద్దయ్యా బాబూ! వెధవ ప్రశ్నలు వేసి టైమ్ వేస్ట్ చెయ్యకు. లేకపోతే ఇంకో హోటల్‌కి వెళ్ళిపోతాను.

ఇంకలాభం లేదని ఆ రూమ్ పక్కనే ఉన్న మరోరూమ్ ఇచ్చాడు. క్లర్క్ బాయ్‌ని పిలిచి ఆ రూమ్ సామాను మార్చమని చెప్పి

"ఇప్పుడయినా చెప్తారా సార్! ఆ రూమ్ ఎందుకు నచ్చలేదో?" అనడిగాడు క్లర్క్.

"ఎందుకేమిటయ్యా! వెధవ రూమ్..నిప్పంటుకుంది.. "

**ఓ హోటల్లో సర్వర్‌కి సడన్‌గా జబ్బు చేయడం వల్ల హాస్పిటల్లో చేర్చారు.**

ఆపరేషన్ టేబుల్ మీద పడుకుని ఆ పక్కనే నిలబడ్డ ఓ డాక్టర్‌ని గుర్తుపట్టాడతను.

ఆ డాక్టరు రోజూ హోటల్ కొచ్చేవాడు.

"సార్! నాకు ఆపరేషనంటున్నారు..మీరు చేస్తారా?" ఆశగా అడిగాడతను.

"సారీ! ఇది నా టేబుల్ కాదు.." అన్నాడు డాక్టర్.

**"నాకు కొద్ది రోజులు విశ్రాంతి కావాలండీ!"** అంది ఓ ఖరీదయిన హోటల్లో సర్వింగ్ చేసే అమ్మాయి.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు మేనేజర్.

"నా అందం తగ్గిపోతున్నట్లు అనుమానంగా ఉంది!"

"ఎందుకొచ్చిందా అనుమానం?

"సర్వింగ్ అయ్యాక బిల్లు తీసుకుని నేను ఇచ్చిన చిల్లర లెక్కబెడుతున్నారు, కస్టమర్స్ ఈ మధ్యన.. "

**ఓ పరాకేశ్వరరావు, చిరాకేశ్వరరావు టాక్సీలో లక్డీకా పూల్లోని ఓ హోటల్‌కి చేరుకున్నారు.**
తనకిచ్చిన గది చూసి చిరాకుపడ్డాడు చిరాకేశ్వరావ్.
"ఇది పందుల గదిలాగుంది..దీనికి అద్దె ఎంత?"
"ఒక పందికైతే ముప్ఫయ్! రెండింటికీ యాభై!"

❀❀

**సర్వర్:** చూడమ్మా! పావలా టిప్ వేసి మీరు నన్ను అవమాన పరుస్తున్నారు.
**ఆమె;** ఓహో..ఎంత వేయాలేమిటి మరి?
**సర్వర్:** ఇంకో పావలా అయినా ఇవ్వండి కనీసం!
**ఆమె:** అంటే రెండుసార్లు అవమాన పర్చమంటావా నిన్ను! నా వల్ల కాదయ్యా!

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఎప్పుడూ ఎరుపు రంగు లిప్‌స్టిక్కే వాడతారేంటి మేడమ్? చాలా షేడ్స్ వస్తున్నాయి. అవి వాడితే మీరు ఇంకా అందంగా కనిపిస్తారు" చెప్పింది సేల్స్‌గర్ల్**
"మా వారు ప్రతిరోజూ తెల్లవారుఝాము వరకూ నన్ను పడుకోనివ్వరు. నాకేమో నిద్ర ఎక్కువ. చెప్తే ఆయన వినరు. అందుకని నాకు బాగా నిద్రవచ్చినప్పుడు ఆయనకు ఎర్రటి పెదాలు చూపిస్తాను. అంతే.. ఎంత మూడ్ లో ఉన్నా ఇట్టే ఆగిపోతారు.." చెప్పింది రంభ.
"ఇంతకీ మీ వారు ఏం చేస్తుంటారు?"
"రైల్వే గార్డ్.."
"!!!"

❀❀

**డాక్టర్:** నిద్రపట్టలేదా? హాయిగా నిద్రపోవాలంటే నీ బాధలనూ టెన్షన్లనూ బెడ్ రూమ్ బయటే వదిలేసి మంచమెక్కాలి
**జంబులింగం:** ఆ విషయం నాకూ తెలుసు డాక్టర్. కానీ ఏం చెయ్యను? మా ఆవిడ ఒంటరిగా వేరే గదిలో పడుకోనంటోంది..

❀❀

**భార్య:** మళ్ళీ పర్సు పారేసుకొచ్చారా.. అయినా దొంగవెధవ జేబులో చెయ్యిపెడుతుంటే ఏం చేస్తున్నారండీ?

**జంబులింగం:** చూశానే కాంతం..కానీ అది నా చెయ్యేననుకున్నా..

❀❀

**తండ్రి:** వెధవా..తీరిగ్గా కూర్చుని తమ్ముడికి బూతు మాటలు నేర్పుతున్నావా? తప్పు కదూ..

**టింకూ:** నేర్పడం లేదు నాన్నా..ఈ మాటలన్నీ మనం అనకూడదు.. అంటే నాన్న కోప్పడతాడు అని చెబుతున్నానంతే!

❀❀

**బుడుగు వాళ్ళింటికి ముగ్గురు చుట్టాలొచ్చారు.** వాళ్ళనాన్న ముందుగదిలో కూర్చుని బంధువులతో మాట్లాడుతున్నాడు. అతిథులకోసం వాళ్ళమ్మ పిండివంటలు చేసింది. వాటిని నాలుగు ప్లేట్లలో సర్ది బుడుగుకు ఇచ్చిందామె. మొదటి ప్లేటును నాన్నకిచ్చాడు బుడుగు. ఆయన మర్యాదకోసం పక్కనున్నాయనకు ఇచ్చాడు. రెండో ప్లేటును మళ్ళీ తండ్రికిచ్చాడు బుడుగు. ఆయన దాన్ని మరో అతిథికి ఇచ్చాడు. మూడో ప్లేటు కూడా అలాగే ఇచ్చాడు. దాంతో బుడుగుకు విసుగొచ్చింది.

"నాలుగు ప్లేట్లలోనూ అమ్మ సమంగానే పెట్టింది నాన్నా.. " చెప్పాడు బుడుగు..!

❀❀

**"నువ్వు క్లాసులో ఎప్పుడూ చివరి బెంచీలో కూర్చుంటున్నావు..**అదే నాకు దిగులుగా ఉంటోంది.." అన్నాడు తండ్రి.

"మీరేం బెంగపెట్టుకోకండి నాన్నా..ఎక్కడున్నా అందరికీ ఒకేలా చెబుతారు.." బదులిచ్చాడు బుడుగు..

❀❀

**"వంటింట్లోంచి ఈగల్ని ఎలా తోలగలిగారు?"**

"ఏముంది..చెత్తంతా తీసుకెళ్ళి ముందు గదిలో పోశాను.."

❀❀

**"ఏరా..తెలుగులో సున్నా మార్కులే వచ్చాయేం? " అడిగాడు తండ్రి కోపంగా**

"అంతకంటే తక్కువ మార్కులు లేవట నాన్నా.." అంటూ బదులిచ్చాడు కొడుకు అమాయకంగా!




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

# కొత్తకారు !!

**"మా బాబాయ్ ఓ కొత్తకారు తయారు చేశాడు తెలుసా?"**

"కొత్త కారా? అంటే?"

"ఒక టయోటా కారు నుంచి ఇంజన్ తీసుకున్నాడు. ఇంకో మారుతి కారు నుంచి తలుపులు తీసుకున్నాడు. ఓ హోండా నుంచి టైర్లు, ఓ ఇన్నోవా నుంచి కూలింగ్ సిస్టమ్.. తీసుకుని సరికొత్తకారు తయారు చేశాడు.."

"అలాగా!? మరి బాగా నడుస్తోందా?"

"ఏమో..మరి..అందుకు మా బాబాయ్ జైల్లో ఉన్నాడు మరి..!"

❀❀

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**అందాన్ని ఆరాధించే ఓ ఆరాధ్యనావుకి** అతని స్నేహితుడి పెళ్ళిలో ఓ అందమయిన అమ్మాయితో కొద్ది నిమిషాలు మాట్లాడే అవకాశం కలిగింది.

"మీరు చాలా..ఎంతో..అందంగా ఉన్నారు!" అన్నాడు ఆరాధ్యనావు.

ఆ అమ్మాయి ఇసింటా నవ్వి ఊరుకుంది.

"బహుశా చాలా మంది మగాళ్ళు మిమ్మల్ని పెళ్ళాడమని అడిగుండొచ్చు.."

"అవును.. ఐతే అలాంటివాళ్ళని తప్పించుకోడానికి నా దగ్గరో చిట్కా ఉంది.." అందా అమ్మాయ్.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగాడు ఆరాధ్యనావు.

"మీ ఇల్లెక్కడ అని వాళ్ళడిగినప్పుడు కనుక్కోవడం చాలా కష్టంలెండి అని చెబుతుంటాను."

"మంచి ఉపాయమే!" నవ్వేస్తూ అన్నాడు ఆరాధ్యనావు. " ఇంతకూ మీ ఇల్లెక్కడ?"

ఆ అమ్మాయి అతని వంక చూసి నవ్వుతూ..

"కనుక్కోవడం చాలా కష్టం లెండి!" అనేసి అక్కడనుంచి వెళ్ళిపోయింది!

❀❀

**"నేను ఒకవేళ నీ ప్రేమని** తిరస్కరిస్తే ఆత్మహత్య చేసుకుంటావా మోహన్?" జాలిగా అడిగింది రాధ.

"అవును రాధా ! సాధారణంగా అలాగే చేస్తుంటాను." దిగులుగా అన్నాడు మోహన్.

❀❀

**"రాధా నన్ను కాదంటే** - నేను చచ్చిపోతాను!" అన్నాడు వేణు.

రాధ వెంటనే కాదు అనేసింది.

వేణు చచ్చిపోయాడు మరో అరవయ్యేళ్ళ తరువాత!

❀❀

**ఒక ప్రేమేశ్వరరావు** తన ప్రేమేశ్వరి దగ్గరకు ఓ చేయి గుప్పిట మూసుకుని వచ్చాడు.

"ప్రేమేశ్వరీ! నా గుప్పెట్లో ఏముందో కరెక్టుగా చెబితే నిన్ను సినిమాకి తీసుకెళతా నివాళ!" అన్నాడు ప్రేమగా!

"ఏనుగు!" అంది ప్రేమేశ్వరి ఏడిపించడానికి.

"వెరీగుడ్! ఎలా కనిపెట్టావ్? సాయంత్రం సినిమాకి వెళ్దామా మరి?" అన్నాడు ప్రేమేశ్వర రావు ఆశగా!

"**ప్రేమించినందుకు** నువ్వెప్పుడైనా దుఃఖించావా మరి?"

"రెండు సార్లు!"

"ఎప్పుడు?"

"మొదటి ప్రేమికురాలు నా ప్రేమను తిరస్కరించినప్పుడు, రెండో ప్రేమికురాలు నన్ను వివాహం చేసుకున్నప్పుడు"

"**నేనే నీకు మొదటి అమ్మాయినా?** నిజం చెప్పు" తనని కౌగలించుకున్న అందమయిన అబ్బాయిని అడిగింది.

"బహుశా అంతే అనుకుంటాను. రెండేళ్ళ క్రితం కూడా నువ్వీ వూళ్ళోనే ఉన్నావు కదూ!?" అడిగాడతను.

**ఏకాంతంగా ప్రేమించుకోడానికి** అవకాశం దొరక్క పరితపించిపోతున్న రాజేష్ ఓ రోజు హడావుడిగా రీటా దగ్గరకొచ్చడు.

"బ్రహ్మాండమయిన ఐడియా! అడ్వాన్స్ బుకింగ్ ఫస్ట్ షోకి సినిమా టిక్కెట్లు తెచ్చేశాను" అన్నాడు ఆమె చేతికి సినిమా టిక్కెట్లు ఇస్తూ.

"మరి మూడు టిక్కెట్లు తెచ్చావేమిటి?" ఆశ్చర్యంగా అడిగిందామె.

"మరి మీ నాన్నకు, మీ అమ్మకు, మీ చెల్లెలికీ.." అన్నాడు రాజేష్ ఆనందంగా!

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"మీ వారు బస్సు ప్రమాదంనుంచీ** క్షేమంగా బయటపడ్డారట గదా! మరి ఇంకా బ్యాండేజీలేమిటి?" ఆసక్తిగా అడిగింది ఆండాళమ్మ, అనసూయని.

"రోజూ తను యాక్సిడెంట్ నుంచి ఎలా తప్పించుకున్నదీ చెప్పి బోర్ కొట్టిస్తుంటే భరించలేక రెండు పుచ్చుకున్నానులే పిన్నీ.." అనసూయ తాపీగా సమాధానం చెప్పింది.

❀❀

**"నిన్న షూటింగ్ అవ్వగానే** కారులో ఇంటికి బయలుదేరాను. దారిలో దొంగలు అటకాయించి నన్ను రేప్ చెయ్యబోయారు. కానీ నన్ను నేను రక్షించుకున్నాను! " ఓ హీరోయిన్ గర్వంగా చెప్పింది మరో హీరోయిన్‌తో..

"ఎలాగేమిటి?"

"ఏముంది..మేకప్ చెరిపేసుకున్నానంతే.."

❀❀

**"నేను , మా ఆవిడ** వేరు వేరు గదుల్లో పడుకుంటాం.."

"అదేమిటోయ్.."

"మేము చేసుకున్న ఏకైక వివాహం భగ్నం కాకూడదని.."

❀❀

**"నేను పిల్లల డాక్టరేనని** బోర్డు పెట్టడం తప్పయిపోయింది!" వాపోయాడు వెంగళప్ప మిత్రుడితో.

"ఎందుకనిరా..?"

"వచ్చే వాళ్ళంతా ఫీజుకి బదులుగా మిఠాయిలు, బిస్కెట్లు ఇచ్చిపోతున్నారు!"

❀❀

**"దున్నేవాడిదే భూమి,** ఉండేవాడిదే ఇల్లు అంటూ ఆ రాజకీయ నాయకుడు ఉపన్యాసం ఇస్తుంటే నువ్వెందుకోయ్ అంతగా భయపడుతున్నావ్?" అడిగాడు రాము.

"మాట్లాడేవాడిదే మైకు అని ఎక్కడంటాడోనని భయంగా ఉందిసార్.." అన్నాడు మైకులు సప్లయి చేసే వ్యక్తి.

❀❀

**"ఇంటికి దీపం ఇల్లాలే** అని ఎందుకన్నారో తెలుసా?"
"మరి ఆ దీపంతోనే కదా ఇంటికి నిప్పు అంటుకునేది..!!"

❀❀

**"ఎమర్జెన్సీ బెల్ ఒక్కసారి నొక్కితే** నర్సు, రెండుసార్లు నొక్కితే డాక్టర్ వస్తాడనీ చెబితే నువ్వు మూడుసార్లు ఎందుకు బెల్లు కొట్టావు?"
"డాక్టరమ్మ వస్తుందనీ.."

❀❀

**ఇన్స్పెక్టర్ వెంగళప్ప** అప్పుడే కునుకు తియ్యబోతున్నాడు డ్యూటీలో.. హడవిడిగా పరిగెత్తుకుంటూ వచ్చాడు సుభాష్.
"సర్..సర్..దయచేసి నన్ను త్వరగా అరెస్ట్ చెయ్యండి.."
"ఎందుకు ఏమైందో చెప్పి ఏడువ్"
"మా ఆవిడని మూడో అంతస్తునుంచి కిందికి తోసేశాను సార్."
"చనిపోయిందా?"
"లేదు..అందుకే నన్ను తొందరగా సెల్లో పెట్టమంటున్నాను.."

❀❀




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** — **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### సాయిబాబా కారు

**వర్షం పడుతోంది..**పదడుగుల దూరంలో ఉన్న వస్తువే కనబడనంతగా కుండపోత ! బస్టాండులో నిలబడ్డ జంబులింగం త్వరగా బస్సువస్తే బావుండుననీ, దాన్ని పంపమనీ తన ఆరాధ్యదైవం సాయిబాబాని ప్రార్థించసాగాడు.

అకస్మాత్తుగా ఓ కారు వచ్చి అతనిముందు ఆగింది. సాయిబాబా తన ప్రార్థన విని తనకి లిఫ్ట్ ఇవ్వడానికి ఎవరినో పంపాడనుకుని కారు వెనక తలుపు తెరిచి ఎక్కి కూర్చుని తలుపు మూశాడు జంబులింగం. మళ్ళీ కారు కదిలింది కాని డ్రైవర్ సీట్‌లో ఎవరూ లేకపోవడం గమనించి ఆశ్చర్యపోయాడు. 'ఇది సాయిబాబా కారు' అనుకుని ఆయనకి దణ్ణం పెట్టుకున్నాడు. అకస్మాత్తుగా ఎదురుగా రోడ్డు మలుపు తిరిగింది. కాని స్టీరింగ్ వీల్ ముందు కారుని మలుపు తిప్పడానికి ఎవరూ లేరు. జంబులింగానికి కారు ఏక్సిడెంట్ కి గురవుతుందన్న భయం కలిగి గుండె దడదడ కొట్టుకోసాగింది.

కారు సరిగ్గా ఆ మలుపుకి చేరుకోగానే ఓ చెయ్యి బయటినుంచి లోపలికి వచ్చి స్టీరింగ్ చక్రాన్ని తిప్పింది. ఆ తర్వాత ప్రతిసారి కారు మలుపుదగ్గరకి రాగానే ఓ చెయ్యి బయటనుంచి వచ్చి కారు చక్రాన్ని తిప్పడం గమనించిన జంబులింగం అది సాయిబాబా మహిమే అనుకుని చెయ్యి కనిపించగానే దణ్ణం పెట్టసాగాడు.

అతను దిగాల్సిన చోట కారు ఆగింది.

సాయిబాబాకి మరోసారి నమస్కరించి తలుపు తెరుచుకుని దిగగానే కారు మళ్ళీ ముందుకు వెళ్ళడం కనిపించింది.

అప్పుడు గమనించాడు జంబులింగం..

ఆ వర్షంలో తడుస్తూ ఆ కారుని ముగ్గురు శ్రమతో తోసుకుంటూ వెళుతున్నారు !!!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**తనకు తెలిసిన బట్టల షాపుకెళ్ళి** మంచి చీర కొని తీసుకెళ్ళి మళ్ళీ సాయంత్రానికల్లా వాపస్ చేసేశాడు ఉమేష్‌ఖన్నా.

"ఎందుకని ఇచ్చేస్తున్నావ్?"

"మా గాళ్ ఫ్రెండ్ కి నచ్చలేదట.." విచారంగా అన్నాడు ఉమేష్ ఖన్నా!

మరో రెండు రోజుల తర్వాత మళ్ళీ అదే చీర కొన్నాడతను.

"మీ గాళ్ ఫ్రెండ్  మనసు మార్చుకున్నట్లుందే!" అన్నాడు షాపతను నవ్వుతూ!

"కాదయ్యా బాబూ! గాళ్ ఫ్రెండ్ నే మార్చేశాను" అన్నాడు ఉమేష్‌ఖన్నా ఆనందంగా!

❀❀

**"ప్రియా!** నేను గాలిలో తేలిపోయేలాగా ముచ్చటగా మూడు మాటలు మాట్లాడవూ?"

"వెళ్ళి ఉరి వేసుకో!"

❀❀

**తనూ కృష్ణమూర్తీ పెళ్ళి చేసుకుందామని** నిర్ణయించుకున్న విషయం తండ్రితో చెప్పింది శారద.

"మరి అతని దగ్గర డబ్బుందా?" అడిగాడు తండ్రి అనుమానంగా.

శారదకు చిరాకేసుకొచ్చింది.

" ఈ మగాళ్ళందరూ ఒకటే! కృష్ణమూర్తి కూడా ఇదే ప్రశ్న అడిగాడు నిన్న.."

❀❀

**రాజ్, అనితా పార్క్‌లో కలుసుకున్నారు షెడ్యూల్ ప్రకారం.**

"నేను రాత్రంతా మన గురించే ఆలోచించి ఈ నిర్ణయానికొచ్చాను అనితా!" అన్నాడు రాజ్.

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది అనిత.

"మనిద్దరం కలిసి కొన్నిరోజులు ఎక్కడయినా గడుపుదాం ఒకవేళ అప్పుడు మనకు సరిపడదనీ, పొరబాటు చేశామనీ అనుకుంటే..ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోవచ్చు.. అన్నాడు రాజ్ ఆవేశంగా.

"అయిడియా బాగానే ఉంది కానీ, ఆ తరువాత ఆ పొరబాటు నెవరు పెంచుకుంటారు?"

అనుమానంగా అడిగింది అనిత.

❀❀

**"ఇంతకుముందు ఇంకెవరినైనా** ప్రేమించావా చంద్రకళా?"

అడిగాడు సూర్యారావ్.

ఆమె మౌనంగా ఉండిపోయింది.

"మాట్లాడవేం చంద్రా! చెప్పడం ఇష్టం లేదా?"

"కాదు..లెక్కబెట్టుకుంటున్నాను.."

❀❀

**"ప్రియా! నేను రాకేష్ లాగా అందగాడిని కాదు.** రాకేష్‌లాగా ఆఫీసర్ని కాదు. రాకేష్‌లాగా బోలెడు జీతం రాదు. రాకేష్‌లాగా నాకు కారు లేదు. రాకేష్‌లాగా సొంత ఇల్లులేదు. రాకేష్‌లాగా లక్షాధికారి తండ్రి లేడు. కానీ నిన్ను ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నాను. నిన్నే వివాహం చేసుకోవాలనుకుంటున్నాను. మాట్లాడవేం ప్రియా! ఏమంటావ్?"

"రాకేష్ అడ్రస్ ఏమిటి?"

❀❀

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**యుద్ధాల వలన జరిగే కష్టనష్టాలను,** శాంతి వలన కలిగే ప్రయోజనాలను అన్నిటినీ విడమర్చి చెప్పిన తర్వాత -

"ఇప్పుడు చెప్పండి మీలో యుద్ధం అంటే ఎంతమంది వ్యతిరేకిస్తారు?" అని అడిగాడు హిస్టరీ టీచర్.

క్లాసులోని వారందరూ చెయ్యెత్తారు.

"వండ్రఫుల్ ..ఇప్పుడు చెప్పండి. ఎందుకు యుద్ధం అంటే మీ కిష్టం లేదు?"

"యుద్ధాలు చరిత్రను సృష్టిస్తాయి. తర్వాత ఆ చరిత్రను చదవలేక మేం చావాల్సి వస్తుంది." అన్నారు అందరూ ముక్తకంఠంతో.

"**పిల్లలూ మీరంతా నిశ్శబ్ధంగా ఉండాలి.** సూది కింద పడితే నాకు వినిపించాలి..తెల్సిందా?"

కాస్సేపయ్యాక ఓ కుర్రాడు అడిగాడు.

"వినిపించిందా సర్.. ఇందాకో సూది కింద పడేశాను"

"**ఆ మూలనున్న పుస్తకం భగవద్గీత కదూ!?**"

"అరె..మీకెలా తెలుసు!?"

"దాని మీదున్న దుమ్మును బట్టి చెప్పాన్లెండి."

"**మీరచ్చు నా నాలుగో హజ్బెండ్ లాగే ఉన్నారు!?**"

"వామ్మో..! మీరు నాలుగు సార్లు పెళ్ళి చేసుకున్నారా?"

"లేదండీ..మూడుసార్లే.."

"**మీ అంత తెలివి తక్కువ వాడెవ్వడూ ఉండడు.** మీ మెదడులో గడ్డి తప్ప ఏమీ లేదు" విసుక్కుంది కాంతం.

"ఓహో..నువ్వెప్పుడూ నా మెదడు అందుకే అంత యిష్టంగా తింటావనుకుంటా.. " అన్నాడు భర్త కొత్త విషయం తెలుసుకున్నంత ఆనందంగా.

**సినిమా మంచి సస్పెన్స్‌గా సాగుతోంది.** హీరో తల్లిదండ్రులకూ హీరోయిన్‌కూ మధ్య గొడవ జరుగుతోంది. ప్రేక్షకులంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. గుండుసూది కిందపడేస్తే వినిపించేంత నిశ్శబ్దంగా ఉంది థియేటర్.

ఇంతలో హీరో హీరోయిన్‌ని కోపంగా ఏదో కోపంగా ఏదో అన్నాడు.

ఆమె ఏడుస్తూ పక్కకెళ్ళిపోయింది.

ఇంతలో ప్రేక్షకుల్లో ఒకపిల్లాడు వాళ్ళమ్మ వైపు తిరిగి గట్టిగా అడిగాడు "నువ్వు డాడీని కొట్టినట్టు ఆ ఆంటీ అంకుల్‌ని ఎందుకు కొట్టకొట్టలేదు మమ్మీ..

❀❀

**"రవీ..వద్దూ.. ప్లీజ్.. వద్దంటే!** ఈ పార్క్‌లో నువ్వు నన్ను ముద్దు పెట్టుకుంటే గట్టిగా అరుస్తా! జాగ్రత్త"

"నువ్వు అరిచినా ప్రయోజనం లేదు రమ్యా..ఈ చుట్టుపక్కల ఎవ్వరూ లేరు"

" ఆ సంగతి నాకూ తెలుసు. కానీ ఫార్మాలిటీగా అలా అనాలి కదా!"

❀❀

**టీచర్:** రేపు సూర్యుడి మీద పాఠం. అందరూ తప్పకుండా రావాలి.

**రాజు:** సారీ సార్. మా అమ్మ అంత దూరం పంపించదు.

❀❀




# నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## కట్టుడుపళ్ళు - అతివాగుడు

**ఓ కాలేజీ లెక్చరర్** తన పళ్ళన్నంటినీ పీకించుకుని కట్టుడు పళ్ళు పెట్టించుకున్నాడు.

ఆ తర్వాత మెదటిరోజు పదినిమిషాల సేపు మాత్రమే క్లాసులో లెక్చరిచ్చాడు.

ఆ తర్వాతి రోజు ఇరవై నిముషాల సేపే లెక్చరిచ్చాడు. తన కట్టుడుపళ్ళు వల్ల మాట్లాడ్డం ఇబ్బందిగా వుందని , మరో పదిరోజులదాకా ఎక్కువసేపు మాట్లాడలేనని తన విద్యార్థులకు చెప్పాడు.

కానీ ఆశ్చర్యంగా మర్నాడు క్లాసులో వరసగా గంటా ఇరవైనిముషాల సేపు లెక్చరిచ్చాడు ఆయన.

"ఎక్కువసేపు మాట్లాడలేనని నిన్ననే చెప్పారు కదా? ఇవాళ ఎలా మాట్లాడగలిగారు?" ప్రశ్నించాడో విద్యార్థి.

"ఇవాళ పొరపాటున మా ఆవిడ కట్టుడు పళ్ళు పెట్టుకుని వచ్చాను. ఇక మాట్లాడ్డం ఆపడం నా వల్ల కాలేదు" జవాబిచ్చాడాయన!

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**ఒక ఆధునిక చిత్రకారుడు** తను గీసిన చిత్రాన్ని అమ్మబోయాడు.

"రెండ్రూపాయలిస్తాను!" అన్నాడు షాపు యజమాని.

"రెండ్రూపాయలా? ఉట్టి కాన్వాసే రెండ్రూపాయలకంటే ఎక్కువఖరీదౌతుంది..తెలుసా?" అన్నాడు చిత్రకారుడు.

"తెలుసులేవయ్యా..మరిప్పుడు దాన్ని పాడుచేశావు కదా నువ్వు!?" అన్నాడు షాపువాడు.

**సిగ్గుపడుతున్న మోడల్‌ని** కూర్చోబెట్టి బొమ్మ గీస్తున్నాడు రామ్‌కాంత్.

"నిజం చెప్పాలంటే నేనింతవరకూ ఏ మోడల్ నీ ముద్దు కూడా పెట్టుకోలేదండీ.." అన్నాడతను సిన్సియర్‌గా.

"అలాగా!" అందామె సంతృప్తిగా"ఇంతకు ముందు ఎంతమంది మోడల్స్ తో పనిచేశారు?"

"ఆరు! ఒక చెట్టు, ఒక యాపిల్, ఒక కుక్క, మూడు పూలమొక్కలు!.."

**"నువ్వు గీసిన చిత్రాలు** చూసి నేను విపరీతంగా ఆశ్చర్యపోతుంటాను.."

"ఎందుకు? ఎలా గీశానా అనేనా?"

"అబ్బే! ఎందుగ్గీస్తున్నావా అని!"

**"ఈ చిత్రం** పది సంవత్సరాల కృషి ఫలితం!" అన్నాడు చిత్రకారుడు తన స్నేహితునితో.

"పది సంవత్సరాలపాటు గీశావా?"

"అబ్బే! వారం రోజుల్లో అయిపోయింది కానీ, మిగతా కాలమంతా కొనేవాడిని వెదకటంలో గడిచిపోయింది.."

**ఓ ఆర్ట్ ఎక్జిబిషన్‌లోని** విజిటర్స్ బుక్‌లో ఇలా వ్రాసి ఉంది.
పేరు: శివరావు.
చిత్రాల గురించి అభిప్రాయం: అయోమయం
చిత్రప్రదర్శనకు రావడానికి కారణం: బయట భోరున వర్షం!

**చిత్రకారుడు ఉయ్‌లార్డ్** పొరబాటున కొంత పెయింట్ని గిరాడౌక్స్ పాంటుమీద ఒలకబోశాడు.
"సారీ! కొంచెం స్పిరిట్ తీసుకొచ్చి తుడిచేస్తాను" అన్నాడు ఊయ్‌లార్డ్ నొచ్చుకుంటూ.
"అబ్బే! పెయింట్ అలాగే ఉండనీండి! కాకపోతే ఈ పాంటు మీద మీ సంతకం పెట్టండి..చాలు!" గిరాడౌక్స్ అన్నాడు.

**ట్రంక్ రోడ్ మీద** జరిగిన కారుప్రమాదం గురించి రేడియో
"...జరిగిన కారు ప్రమాదంలో ఒక వ్యక్తికి కనీసం రెండు కాళ్ళయినా విరిగి ఉంటాయని అంటున్నారు..!"

**హఠాత్తుగా** రేడియోలో ప్రోగ్రామ్సఅన్నీ ఆపి వార్తాప్రసారం చేశారు.
ఆకాశవాణి అతి ముఖ్యమైన వార్త వినండి..
"చంద్రమండలం హఠాత్తుగా తన కక్ష్య వదిలి భూమివేపు అతివేగంగా ప్రయాణిస్తోంది. షుమారు రెండు గంటల కాలంలో అది భూమిని ఢీ కొంటుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఆ తాకిడికి భూమి పూర్తిగా తునాతునకలై విడిపోతుంది. మిగతావార్తలు వినేముందు ఈ వ్యాపార ప్రకటన వినండి..
"ట్రింగ్..ట్రింగ్.. నేడేకొనండి! రాజ్ విమల్ వారి అప్పడాలు. కరకరలాడుతూ కరిగిపోయే రాజ్ విమల్ వారి అప్పడాలు ఇప్పుడు అన్ని సైజుల్లోనూ లభిస్తున్నాయి. నేడే కొనండి..రాజ్ విమల్ వారి అప్పడాలు..ట్రింగ్...ట్రింగ్..!"

# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**"ఏమోయ్..ప్రమీలా...**నువ్వసలే పుస్తకాల పురుగువి కదా. పెళ్ళయ్యాక కూడా అలాగే చదువుతున్నావా?
కొత్తపుస్తకాల్లో ఏది బాగా నచ్చింది?
"మా వారి చెక్ బుక్..!"

❀❀

**"పొరుగు వారిని ప్రేమించండి.."** అన్న టీచర్ మాటలకి బుడుగు సమాధానం,
"నేను ప్రేమిస్తున్నాను మేడమ్. కానీ వాళ్ళ నాన్నే అడ్డుపడుతున్నాడు. ఏం చేయాలి?"

❀❀

**ప్రతిదానికీ పోట్లాటకి దిగుతున్న** భార్యతో జంబులింగం " చిన్నపిల్లల్లా మనకు పోట్లాటలేమిటి కానీ కాస్త ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయించుకుందాం." అన్నాడు.
భార్య సమాధానం " నో..నేను ఛస్తే ఒప్పుకోను. ఆలోచించిన ప్రతిసారీ మీ మాటే నెగ్గుతోంది.!"

❀❀

**మళ్ళీ జంబులింగమే భార్యతో** " ఏమిటి వంకాయ కూర ఇట్లా తగలేశావు? మొన్న అంతబాగా వండావుగా!?"
భార్య " మీ వరస చూస్తున్నా కదా. ఏదో ఒకటి అనాలని తప్పితే మాట్లాడేదాన్లో కాస్తయినా న్యాయముంటేగా. నేను కూర మళ్ళీ ఎక్కడ వండాను? మొన్న వండిందే ఇది. అప్పుడు బాగున్నది, ఇప్పుడెట్లా బాగా లేకుండా పోయిందీ?"

❀❀

**జంబులింగం డాక్టర్ దగ్గరకెళ్ళాడు.** అతన్ని చూడగానే డాక్టరు " మలేరియా అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాత్రిళ్ళు చలి ఎక్కువైనప్పుడు పళ్ళు కటకటలాడుతున్నాయా?
జంబులింగం: ఏమోనండీ..పడుకునే ముందు వాటిని తీసు బీరువాలో పెడుతున్నాను. ఇవాళ లేచి చూస్తాన్లెండి.

❀❀

**ఒక స్వామీజీ** చెరువు వొడ్డున ఉండగా డోసు ఎక్కువైన దేవదాసు ఆ దారిని వెడుతూ కనిపించాడు.

"ఎందుకు నాయనా ఈ మత్తులో పడతావు? దేవుణ్ని పూజిస్తే పుణ్యమైనా వస్తుంది కదా" చెప్పాడు స్వామీజీ.

"దేవుడా? ఎక్కడున్నాడో చూపించండి స్వామీ.." తూలుతూ అడిగాడు దేవదాసు.

"నాతో వస్తావా..చూపిస్తా.."

"వస్తా..పదండి"

దేవదాసును చెరువులోకి తీసుకెళ్ళి తలని ఒక్క ఉదుటున లోపలికి ముంచి కాసేపాగి బయటికి లాగాడు.

"దేవుడు కనిపించాడా?" అడిగాడు స్వామీజీ.

"కనబడలేదే!" అన్నాడు దేవదాసు.

మళ్ళీ ముంచి బయటికి తీశాడు స్వామీజీ.

దేవదాసుకు కాస్త మత్తు వదిలి, విషయం అర్థమైంది.

"దేవుడు కనిపించాడు స్వామీ..మీరూ ఒకసారి చూడండి.."అని స్వామీజీ తలను ఒక్క ఉదుటున నీళ్ళలోకి ముంచాడు దేవదాసు.

**రోడ్డు మీద వెళుతున్న** జంబులింగాన్ని లారీ గుద్ది కాలు విరిగిపోయింది. కోర్టులో అయిదు లక్షల నష్టపరిహారానికి దావా వేశాడు జంబులింగం.

ఇది తెలుసుకున్న లారీ యజమాని తరఫు న్యాయవాదికి కోపం వచ్చింది

"వేళా కోళానికక్కూడా ఒక హద్దుండాలి. అయిదు లక్షలివ్వడానికి మా క్లయింటేం కోటీశ్వరుడు కాదు" గట్టిగా అరిచాడు..

"ఒక కాలు పోతే పోయిందిలే మిగతా ఐదు కాళ్ళతో నడుస్తాడులే అనుకోడానికి నా క్లయింటేమీ సాలెపురుగు కాదు" అంతే గట్టిగా బల్లగుద్ది మరీ చెప్పాడు జంబులింగం లాయరు.

**ఇద్దరు సినిమా పిచ్చోళ్ళు మాట్లాడుకుంటున్నారు.**

"ఆ సినిమా ఎలా ఉందిరా?"

"టాక్ బాగానే ఉంది"

"మరి ఫ్లాప్ అన్నారే?"

"బాగా లేదన్న టాకే బాగా వచ్చింది మరి"




## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

### ఆకాశవాణి

**ఒకతను** రద్దీగా ఉన్న వీధిలో నడుస్తుంటే ఎక్కడినుంచో ఆకాశవాణి పలికింది

"ఆగు! రోడ్డు అప్పుడే దాటకు"

అతనాగగానే ఎదురుగుండా ఓ కారు ఎవరినో కొట్టేసి వెళ్ళిపోయింది.

"అమ్మయ్య! ఆకాశవాణి నన్ను కాపాడింది" అనుకున్నాడు.

"ఇప్పుడు రోడ్డు దాటు.." మళ్ళీ వినిపించింది ఆకాశవాణి గొంతు.

అతను రోడ్డుదాటి కొద్ది దూరం వెళ్ళాక మళ్ళీ ఆకాశవాణి ఇలా అంది

"ఆగు! వెంటనే ఆగు!"

అతనాగిపోయాడు. పక్కనే ఓ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. పైనుంచి అతని ముందే ఓ ఇటుకరాయి వచ్చి పడింది. అమ్మయ్య ఇంకో అపాయం తప్పించింది ఆకాశవాణి అనుకున్నాడు. ఇక వెళ్ళ వచ్చని చెప్పింది ఆకాశవాణి.

అతను తలపైకెత్తి చూసి చెప్పాడు.

"ఆకాశవాణీ.. నన్ను రెండు సార్లు రక్షించినందుకు ధన్యవాదాలు! కానీ నా పెళ్ళిరోజు ఏమయ్యావ్. ఆ నాడు నన్ను హెచ్చరించలేదే?"

# సరదా సరదాగా... యర్రంశెట్టి శాయి

**శంకర్రావు** చిలకలమ్మే షాపుకి వెళ్ళి అక్కడ కనిపించిన ఓ అందమైన చిలకని చూసి కొనాలని ముచ్చటపడ్డాడు.

''చాలా మంచి చిలక సార్! దీనికి 'హలో' అనడం వచ్చును. కావాలంటే చూడండి. ఏయ్! చిలకా ..హలో!'' అంటూ చిలక వైపు తిరిగి అన్నాడు షాపువాడు.

''హలో!'' బదులిచ్చింది చిలక. వెంటనే షాపువాడు అడిగిన డబ్బంతా ఇచ్చి చిలకను ఇంటికి తీసుకువచ్చాడు శంకర్రావు.

తీరా ఇంట్లో వాళ్ళందరి ముందీ ఎంత ప్రయత్నించినా అది 'హలో' అననే లేదు.

''అరె! దీనికేం రోగమొచ్చింది? షాపులో మాత్రం అడగ్గానే ఠక్కున 'హలో' అనేసింది. ఇక్కడేమో నోరి పెగిలి చావడం లేదు..'' కోపంగా అన్నాడు శంకర్రావు.

''నెంబర్ ఎంగేజ్‌లో ఉందోయ్ వెర్రి మొహమా?'' తనూ కోపంగా అంది చిలక.!!

**రోగి:** డాక్టర్ గారూ! ఈ పాడు జబ్బు నన్నెంత బాధ పెడుతోందంటే, నన్ను నేనే చంపేసుకోవాలనిపిస్తూంది.

**డాక్టర్:** ఆ విషయం నా కొదిలేయండి..!

**''మీరిక** నుంచి స్వీట్లు తినకూడదు. కారం కూడా తగ్గించాలి. రోజుకి రెండు సిగరెట్లు మాత్రమే తాగాలి తెల్సిందా?'' అడిగాడు డాక్టర్.

''అలాగే సార్!'' అన్నాడు పేషెంట్.

పదిహేను రోజుల తర్వాత వచ్చాడతను

''నేను చెప్పినట్లు చేస్తున్నారా?'' అడిగాడు డాక్టర్.

''చేస్తున్నా సార్! స్వీట్లు మానేశాను. కారం తగ్గించేశాను. కానీ ప్రతిరోజూ రెండు సిగరెట్లు తాగాలంటేనే ప్రాణం మీదకొస్తోంది. ఇంతకు ముందెప్పుడూ తాగిన అలవాటు లేదుకదా!''

**"డాక్టర్ గారూ..** మా ఆవిడ రాత్రిళ్ళు రెండూ.. మూడు గంటలవరకూ నిద్రపోదండీ.. ఏదయినా మందు రాసిస్తారా?"
"అంతవరకూ ఏం చేస్తుంటుందామె?"
"నా కోసం ఎదురు చూస్తుంటుందండీ బాబూ.."

❀❀

**పిచ్చి** తగ్గిపోయిందని నిర్ణయించుకుని ఓ పిచ్చాసుపత్రి పేషెంట్‌ని డిశ్చార్జ్ చేస్తున్నారా రోజు.
"నీకు పూర్తిగా నయమయిపోయింది కదా! మరి బయటి కెళ్ళాక ఏం చేద్దామనుకుంటున్నావు?" డాక్టర్ అడిగాడు పేషెంట్‌ని ఆప్యాయంగా.
పేషెంట్ ఓ క్షణం ఆలోచించాడు.
"నేను ఒకప్పుడు లాయర్‌ని కదండీ అంచేత 'లా' ప్రాక్టీస్ మొదలు పెడతాను. లేదా టైపిస్టుగానో స్టెనోగ్రాఫర్ గానో కొంతకాలం పనిచేస్తాను. అదీ గాక పోతే టీచర్‌గా వర్క్ చేస్తాను. లేదా విమానం పైలట్‌గా కూడా వర్క్ చేయగలను.." ఇందాకా చెప్పి ఓ క్షణం ఆగి మళ్ళీ ఏదో గుర్తుకొచ్చినట్లు హఠాత్తుగా చెప్పాడతను
"ఆఁ! అవును..నేను కుక్కపిల్లగా నయినా కొంతకాలం గడపొచ్చు! నాకు మొరగడం వచ్చు కదా!"

❀❀

**కాళేశ్వరరావు:** డాక్టర్ గారూ.. నా ఎడమకాలు తెగనొప్పిగా ఉందండీ!
**డాక్టర్:** వయసు వచ్చేసింది కదా! అందుకే అలా ఉంటుంది. ఏం కంగారు పడకండి..
**కాళేశ్వరరావు:** కానీ నా కుడికాలికి కూడా అదే వయసు కదండీ! మరి అదేం నొప్పి లేదుగా!?

❀❀

**ఓ మిషినరీ ఫాదర్‌ని** మనుషులను తినే ఆఫ్రికన్ తెగవాళ్ళు పట్టుకున్నారు. ఆయనను తిందామని ప్లాన్ వేసుకోడం చూసి ఫాదర్ ఆ తెగనాయకుడిని బతిమాలసాగాడు.
"నా శరీరం ఏమీ రుచిగా ఉండదండీ బాబూ కావాలంటే ఓ ముక్క కోసిస్తాను. తిని చూడండి!" అంటూ జేబులో నుంచి కత్తితీసి కాసేపు తంటాలు పడి కాలినుంచి ఓ ముక్క కోసి ఆ నాయకుడి కిచ్చాడు.
ఆ నాయకుడు కొంచెం కొరికి చూసి "థూ.." అంటూ ఉమ్మి వేసేశాడు.
ఆ ఫాదర్ ఆ తరువాత హాయిగా అక్కడే 50 ఏళ్ళు ఉన్నాడు. ఇంతకీ అతనిది చెక్కకాలు!!

❀❀

"**ఏం బాస్!** కారు కొన్నావ్ కదా ఆ మధ్య! ఎలా ఉందది?"
"అందులో ఏమాత్రం మోత చెయ్యని భాగం ఒకే ఒక్కటుంది!"
"ఏమిటది?"
"హారన్!"

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

**జంబులింగం** ప్లాట్ ఫారమ్ టిక్కెట్ తో విజయవాడ ప్రయాణిస్తున్నాడు.
ఇంకా టికెట్  ఇన్స్పెక్టర్ రాలేదు.
పక్కనున్న ప్రయాణీకుడు అడిగాడు..
"ఇదేమిటండీ..ప్లాట్ ఫారమ్ టికెట్‌తో ప్రయాణిస్తున్నారా? ఎవరైనా పట్టుకోరూ?"
"ఎందుకండీ.. ఇక్కడ ప్లాట్ ఫారమ్ నుంచీ ఎక్కాను, అక్కడా ప్లాట్‌ఫారమ్ మీదనే దిగుతాను కదా!"

**పదే పదే** కోర్టుకి వస్తున్న నేరస్థుడితో జడ్జి అన్నాడు.
"ఏమయ్యా సిగ్గులేదూ.. పదేళ్ళ నుంచీ మళ్ళీ మళ్ళీ వస్తున్నావు?"
"మీకు ప్రమోషన్ రాకపోతే నేనెందుకు సిగ్గుపడాలి సార్!"

"**డాక్టర్...డాక్టర్..**ఆపరేషన్ థియేటర్ లోని పేషెంట్ కిటికీలోంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.."
"అరరె..అనవసరంగా తొందరపడ్డాడే..!"

"**జంబులింగం..**మీ అబ్బాయిని బాగా చదివించి మంచి లాయర్‌ని చేశావు కదా! ఎ; వుంది ప్రాక్టీస్?"
"బ్రహ్మాండంగా ఉంది..స్థిలో సగం వాటా కావాలని మొదటి కేసు నా మీదనే వేశాడు..!"

**"జంబులింగం..ఇన్నాళ్ళకి** నా శ్రమ ఫలించిందోయ్.. మూడేళ్ళ కష్టపడి ఒక డిగ్రీ సంపాదించగలిగాను..."
"ఓస్..అంతేనా? పొద్దునే డాక్టర్ దగ్గరకెళ్తే నాకు నూట రెండు డిగ్రీలని చెప్పాడు.!"

❀❀

**"జంబులింగం గారూ..**మీ ఆవిడకి సంగీతంలో వెండి పతకం, బంగారు పతకం రెండూ వచ్చాయట కదా!?"
"అవునండీ.. ఆవిడ పాడుతుండగా వెండి పతకం ఇచ్చారు, పాడ్డం ఆపగానే బంగారు పతకం ఇచ్చారు.."

❀❀

"జంబులింగం.. ఇంతకు ముందు నీకు నాలుగు ఆపరేషన్లు అయ్యాయా?" ఎక్స్-రే చూస్తూ అడిగాడు డాక్టర్.
" అవును డాక్టర్ గారూ.. అంత ఖచ్చితంగా ఎలా కనిపెట్టగలిగారు?"
"ఏం లేదులే ఈ ఎక్స్-రే లో నాలుగు కత్తెరలు కనిపిస్తుంటేనూ.." సాలోచనగా అన్నాడు డాక్టర్.

❀❀

**"భర్త చనిపోయాడని** పాపం..సుభద్ర ఎంతలా ఏడుస్తోందో..చూడవోయ్.." భార్యతో అన్నాడు జంబులింగం..
"చాల్లెండి..నేనేం తక్కువ తిన్నాననుకుంటున్నారా? మీరు పోతే అంతకంటే ఎక్కువ ఏడుస్తాను తెలుసా?"

❀